
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
5-11-71
40 పైసలు



"తల్లీకూతుళ్లు"లో కాంచన


కడివెడు పాలల్లో ఒక్క విషపు బొట్టు చాలు!
ఆ కోత నవ్వుల జల్లుల్లో ఒక మలిన హృదయం
చాలు! నిండు సంసారం రెండౌతుంది!
కరుణా మయమైన కన్నీటి గాథ!
రామవిజేతా ఫిలింస్
రామాలయం
స్క్రీన్‌ప్లే - దర్శకత్వం
వి. బాబూరావు
నిర్మాత
కె ఏ ప్రభాకర్
ఆంధ్ర: జోతీ, సీడెడ్: నవభారత్, నైజాం: ఉషా, మైసూరు విజయా

దీపావళి కథల పోటీలో రు. 500 బహుమతి పొందిన రచయిత శ్రీ అవసరాల రామకృష్ణారావు గారి ఉత్తరాన్ని, ఫోటోని యిక్కడ వేస్తున్నాము.

సకాలానికి అందని కారణంగా ఈ వారం రాజధాని కబుర్లు వెయ్యలేక పోతున్నాము. —సం॥

శ్రీ అవసరాల రామకృష్ణారావు

'21.12.1931న మద్రాసులో జన్మించాను. బియ్యస్సీ బియ్యీడీ వరకు తుని, కాకినాడ, విజయనగరం రాజమండ్రిలలో చదివేను. కాశీ విశ్వవిద్యాలయానికి ప్రయివేటుగాకట్టి, ఇంగ్లీషు ఎమ్మేడిగ్రీ పొందేను. తుని రాజాస్ హైస్కూల్‌లో ఒక దశాబ్దం సైన్సు టీచరుగా పనిచేశాను. 1963 నుంచి ఒరిస్సాలో ఇంగ్లీషు లెక్చరరుగా పని చేస్తున్నాను. ఇదివరకు జగత్‌సింగపూరు హింజిల్‌కట్, బరంపురం కాలేజీలలో పని చేశాను. ప్రస్తుతం కలహండి జిల్లాలోని భవానీపట్నాలో గవర్నమెంటుకాలేజీలో ఉద్యోగం.



శ్రీ అవసరాల రామకృష్ణారావు

ఇంతవరకూ 1. సంపెంగలూ, సన్నజాజులూ, 2. అది ప్రశ్న—ఇది జవాబు. 3. సహజీవన సౌభాగ్యం, 4. కేటూడూప్లికేటూ, అనేనవలలూ, 5. రామకృష్ణ కథలు 6. అర్థమున్నకథలూ 7. అయిదురకాల ఆత్మహత్యలు 8. నాకునువ్వూ—నీకునేనూ అనే కథం సంపుటులూ పుస్తకరూపంలో వచ్చిన నారచనలు.

సుభద్ర, సుమిత్ర, విధి అనే నా కథలకు ఆంధ్ర సచిత్రవారపత్రిక దీపావళి కథలపోటీలో ఇదివరకు బహుమతులు లభించాయి. దేవుడు పల్లకీ అనే కథ అన్ని భారతీయ భాషలలోకి అనువదింపబడింది. అర్థమున్న కథలు సంపుటికి 1969 ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి లభించింది.

అయిదుగురు సహనిర్ణేతలకూ నా హృదయపూర్వక అభినందనలు.'

ఉత్తరాలు

కథలు

శ్రీ టి. కె. రాజగోపాల్‌గారి 'ఇంటర్వ్యూ' నాకు బాగా నచ్చింది. ఈ కథను చదివాక కొందరు సినీతారలైనా భుజాలు తడుముకోక మానరు! 'అమృతకలశం' ఇప్పుడిప్పుడే వేగాన్ని పుంజుకుంటోంది. మీ 'చక్కిలిగింతలు' మాకు చక్కిలిగింతలు పెట్టాయి! డి. వేణు, (హైదరాబాదు.

* * *

చాలా కాలానికి ఒకగేయ రూపకాన్ని ప్రచురించినందుకు కృతజ్ఞతలు. ప్రచురించిన మూడు కథల్లోనూ శ్రీ రాజగోపాల్ వ్రాసిన ఇంటర్వ్యూ కథానిక నాకుచాలా నచ్చింది. ఈ కథలో ఆంగ్ల పదాలు రాకుండావుంటే బాగుండేది. యువకిశోరం, నాడైరీలో ఒకరోజు కథల్లోని కథావస్తువు ఒకటే కావడం విచిత్రంగా వుంది.

టి. సత్యప్రకాశ్. (హైదరాబాదు)

సీరియల్

సీరియల్ 'అమృతకలశం' బాగా ఉంది. ఇంతకు ముందు వెలువడిన 'పాప నవ్వింది' సీరియల్ వ్రాసిన ఆ 'అరుణ' కాకపోయినా ఆవిడ మాదిరిగానే ఈ 'అరుణ'కూడ కథను బాగా వ్రాశారు. ఇకముందు ఏమి జరుగుతుందోనని తహతహలాడాను.

సి. బాబిరెడ్డి, (హైదరాబాద్)

* * *

అరుణ, గారి అమృతకలశం మాకు అమృతమును అందించు చున్నది.

నన్ను క్షమించవూ కథ చాలాబాగా ఉన్నది. కాని రచయిత ఆపిల్ ముక్కలకన్నా పకోడీలు ఆరోగ్యకరం అనడం మాకునచ్చలేదు.

కె. శశిరేఖ (హైదరాబాద్)

వ్యాసాలు

పాపాలు చేసేవాళ్ళు పోవాల్సింది నరకానికా? లేక పాకిస్తాన్‌కా?

—ఎ. బి. ఆర్. ప్రసాద్ రెడ్డి (నల్లూరు)

ముఖచిత్రం

ఈ వారం 15—10—71. సంచిక ముఖచిత్రం మనోహరంగావుంది. చాన్నాళ్ళ తరువాత ఆకర్షణీయమైన ముఖచిత్రాన్ని పత్రికపై నేను చూడగలిగినందుకు ఆనందంగా వుంది. ముఖచిత్ర సుందరి వెంటనే నా వూహకు స్ఫురించలేదు. పేజీ తిప్పితే గానీ రాజీకి రాలేకపోయాను. కొబ్బరిగెల పక్కన నుంచున్న కొమ్మ(కాంచన)కోమలంగ వుంది. మరోమాట! ఆ ముఖచిత్రంలో చక్కటి ఒకభావాన్ని చూపించగలిగిన మీ వూహ అభినందనీయము.

జె. రాజగోపాలరావు. (హైదరాబాదు)

రాజధాని కబుర్లు

సమైక్యత అనే పూలకుండీలో విభజన అనే మొక్కకు పెద్దల ఆశీర్వాదంతో అంకురార్పణం జరిగింది. సమైక్యతలో వేరువేరు చట్టాలు, కమిటీలు సర్వీసులిస్టులు, ప్రాంతాలను బట్టి మంత్రివర్గ సభ్యులూ ముల్కీ నిబంధనల అమలు జరుగుతున్నప్పుడు ప్రజానీకములో భావ సమైక్యత సాధ్యమా ?

ఏదో ఒక మైకంలో పడి పెద్దలుచేస్తున్న చర్యలు చిన్నవారయిన ప్రజలు గమనించక పోలేదు. తెలంగాణా ప్రజాసమితి మాత్రమే పూర్వం తెలంగాణా గురించి పోరాడేదిగాని యిప్పుడు ప్రభుత్వమే దాని గురించి పోరాడే బాధ్యత తీసుకున్నది. శుభం! ఆశుభఘడియలు 72 ఉగాదికా లేక 74 గాంధి జయంతికా అన్నదే సామాన్యుడి సందేహం!

—స. స. శాస్త్రి. (బొబ్బిలి)

రాజధాని కబుర్లు పేరుతో 8—10—71 ఆంధ్రపత్రిక సంచికలో ప్రచురించబడిన ముద్దం సీతారామరావు లేఖ నన్నెంతో ఆశ్చర్యపరచింది. 10—9—71 సంచికలో వెంకటరమణ గారు వ్రాసిన దానిని సమర్థిస్తున్నానంటూ ప్రారంభించి అనవసర నిందారోపణకు దిగారు శ్రీరావు. ఆంధ్ర ప్రాంతాల ప్రజల కృషివల్లే తెలంగాణా ఈ మాత్రంగానైనా అభివృద్ధిచెందడానికి కారణం, అని వారన్న దానిని నేను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాను. ఇక ఆంధ్రప్రాంత ప్రజలు మా ప్రాంతాభివృద్ధికి చేసిన కృషిని వివరిస్తాను. గమనించండి.

1. అసలె నీటివసతులు తక్కువగ వున్న తెలంగాణాలో గ్యారంటీ నీటిపారుదల భూముల్ని సర్కారుజిల్లాలవారే కొనేసి అనుభవిస్తున్నారు.

2. ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో వున్న ఆంధ్ర అధికారుల సహాయ సహకారాలతో లైసెన్సులు కంట్రాక్టులు వగైరాలుపొంది శీఘ్ర లాభాలకు వీలయ్యే వ్యాపారాల్ని ఆంధ్రులే పొందుతున్నారు.

3. హైదరాబాదు నగరంచుట్టు వేలం వెర్రిగా భూములుకొని ధనాశతో తోటలు వేశారు. ఇళ్ళు కట్టారు. ఇలా ఆంధ్రులు ద్రాక్షతోటలు పరిశ్రమలు, కంట్రాక్టులు వగైరాలలో ఇల్లాగా అనుభవించడం తెలంగాణా వారికి జరిగిన అభివృద్ధనంటారా?

ప్రేమకు, త్యాగానికి మధ్య నలిగిపోతూ
విధికి తలవంచిన అందాల యువతి గాథ


సకుటుంబంగా చూచి
ఆనందించండి!

డి వి యస్ ప్రొడక్షన్స్

చిన్ననాటి స్నేహితులు

నిర్మాత
డి వి యస్ రాజు

దర్శకత్వం
కె విశ్వనాథ్ B.Sc.



ఆంధ్ర విజయ సీడెడ్ జయలక్ష్మి నైజాం ఉషా మైసూర్ బాలాజీ నార్త్ఇండియా విఘ్నేశ్వర

ఉత్తరాలు

4. హైదరాబాదు చుట్టూ స్థలాలు విపరీతమైన ధరలకు కొని ఇళ్లుకట్టి భరించరాని అద్దెలకివ్వడం తెలంగాణా అభివృద్ధికి జరిగిన కృషి అంటారా?

అర్హత, అధికృతగల స్థానిక అధికారులకంటె ఆంధ్రప్రాంతీయులు పై పదవులకు ఎగబ్రాకటం కృషి అంటారా? లాభార్జనకు ఎక్కడ వీలుంటే అక్కడ ఆయా అవకాశాలు దోచుకుంటూ తిరగడం ఆయా ప్రాంతాల అభివృద్ధికి జరిగే కృషిగా ఆంధ్రులు భావిస్తారా?

నేటి బడ్జెటు, అదనపు కార్యదర్శి ప్రస్తుత తెలంగాణా ముఖ్యమంత్రి, ఆంధ్రుల ఆడంబరాన్ని అణగద్రొక్కి, కొందరు ప్రస్తుతం తెలంగాణా మంత్రులు పెట్టినిటిని సహించలేని ఆంధ్రుని ఆలాపనగా మేము భావిస్తున్నాము. హైదరాబాదు నగర అభివృద్ధి స్తంభించిందనటం పింత్తైన ఆరోపణ ఆధారములేనిదీను. ఎక్కడ రాజమండ్రి లోనో రాజోలులోనో కూర్చొని అభివృద్ధి ఆగిపోయిందంటే నమ్మే ఆంధ్రులుంటారేమోగాని తెలంగాణావారు ఎవరు నమ్మరు. ఇంకా వారు ఎంతగానో ఎదురుచూసే 'ఇరు ప్రాంతాలవారు విడిపోయే శుభదినము వస్తే నిజంగా మోక్షం కలిగినంత ఆనందపడే వాళ్లము మేము. చివరిగా మాసంచికలో ముద్రపడినట్లు 'ఆంధ్రప్రాంత ప్రజం కృషి నగ్నసత్యం, అప్పమాటలు సత్యం, ఆ ఆరోపణలన్నీ శ్రీరావుగారిని ఏదో పరిస్థితిలో చేసిన నగ్నసత్యమేగాని మరేమీకాదు. జాబును మీరు ఉత్తరాలు శీర్షికలో ప్రచురించకపోతే మీకు పక్షపాతం ఉందని నమ్మవలసి వుంటుంది.

గుండుకొల్లు ప్రభాకరరావు (కొత్తగూడెం)

ఒకవారం విపరీతం

24—9—71 వార పత్రికలో 'ఒక వారం విపరీతం' శీర్షికలో మీరు ప్రచురించిన 'పార్లమెంటు సభ్యుని ఆగ్రహం' చదువరులకు చాలా విస్మయం కలిగిస్తుంది. దేశమంతటికి శాసనములు చేసే పార్లమెంటు సభ్యుడు దొడ్డి వడవడిక మిక్కిలి శోచనీయమైనది. ప్రజాస్వామ్య ప్రభుత్వాలుగల పాశ్చాత్య దేశమందైనా దేశ నాయకులుగాని చట్టసభ సభ్యులుగాని ఈ విధముగా అమానుషముగా ప్రవర్తించినపుడు ఆ దేశపు పత్రికలు పతాక శీర్షికలో ఆటివివి గూర్చి ప్రచురించి నాయకుల నిజ స్వరూపం వెల్లడి చేయడం పాశ్చాత్య దేశపు పత్రికలు చదివే ప్రతి పాఠకునికి విదితమే. ఆ దేశపు పత్రికలు వింత దుయర్ష బద్ధాయంటే ఆ నాయకుడు తన జీవితాంతము, తను చేసిన తప్పు మరువలేడు. దీనికి ఒకటేవిలి ఉదాహరణలు ఇంగ్లాండు మంత్రి జాన్ ప్రొఫ్యూమో, సెనేటరు కెనెడీ.

హద్దు మీరిన ఈ పార్లమెంటు సభ్యుని ప్రవర్తనకంటె ఇటువంటి వారిని గూర్చి దిన పత్రికలు ప్రతివారూ చూచే ముందు పేజీలలో ఇటువంటి సంఘటనలు వేయకుండుట ఇంకా ఆశ్చర్యం కలిగిస్తుంది. నాయకులను ముఖ్యముగా ఇటువంటివారిని విమర్శించమంటే పత్రికలు వెనుకంజ వేస్తాయనే భావము కలుగుతుంది. అధికారంలో ఉండే నాయకులనే వారిని గూర్చి నిష్పక్షపాతంగా ఏవాడైతే పత్రికలు ప్రచురించవో ఆనాటినుండి ప్రజా ప్రభుత్వపు పునాదులు కదలుట ప్రారంభించి రాక్షస ప్రవృత్తి గల నిరంకుశులు ప్రభుత్వ యంత్రాంగాన్ని స్వాధీన పరచుకుంటారని ఇటీవలి ప్రపంచ చరిత్ర నిస్సందేహముగా తెల్పుతుంది.

హోగోటి చక్రపాణి (మదరాసు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 5—11—'71
శ్రీ విరోధికృన్నామసం॥ కార్తీకమాసం బ॥ తదియ
సంపుటము : 65 సంచిక : 11

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు - 1
విడి ప్రతి వెల 40 పైసలు

స్వదేశ:

సంవత్సర చందా	26·00
6 మాసముల చందా	13·00
3 మాసముల చందా	6·50

విషయానుక్రమణిక

ముఖచిత్రం : నటి జమున


సాహసించాలా? వద్దా?
షేక్
యుద్ధం
కాచుకున్న మృత్యువు
బంగ్లాదేశ శరణార్థులని కొత్తపన్నుల భారం
భారత ప్రజ
గంగూలీగారు తప్పుకున్నారు
హనుమంతయ్యగారు రైళ్లను
సకాలానికి నడపాలి...
ప్రపంచ వైఖరి
నీరో వాద్యం!
COMMEN

శ్రీపాద గోపాలకృష్ణమూర్తి


విశ్వనాథ సత్యనారాయణగారి రచనలు-1

ఇటీవల భారతీయ జ్ఞానపీఠ్ వారు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారికి లక్ష రూపాయల బహుమానం ఇచ్చినప్పుడు శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారిని శ్రీ సత్యనారాయణగారిని గురించి వ్యాసాలు రాసి పంపమని కోరాము. వారు పంపిన ఈ క్రింది వ్యాసాలు వెయ్యటానికి కొంత ఆలస్యం అయింది! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారిని ఆస్థానకవిగా నియమించిన ఈ సందర్భంలో వాటిని ప్రచురించటం ఉచితంగా ఉంటుందని అనుకుంటున్నాము. —సం:

ఈనాటికి తెలుగు కవికి భారతీయ జ్ఞానపీఠమున కనకాభిషేకము జరిగినది. వాస్తవానికి ఠాగూరు తరువాత, దేశభాషలన్నిటిలోను తెలుగే శ్రేష్ఠ కవిత్వములో. రాజకీయ రంగములోవలెనే కవిత్వ రంగములోనూ తెలుగు వ్యక్తి వైపు చూడడానికి భారతదేశీయులకు ఆలస్యమే అయినది. రవీంద్రుని ధన్యమా అని రాఘవాచార్యుల నటనా కౌశలము, అనుకోకుండానే సభలు జరగని సన్మానమూ, కిరీటము పెట్టని కీర్తి అనుభవించేసింది. ఈనాడు తెలుగు కవిని గుర్తింప చెయ్యడానికి గౌరవనీయులైన గోపాలరెడ్డిగారికి — రవీంద్రుని గుర్తింప చెయ్యడానికి యీట్స్‌కి అవసరమైనదానికంటె — ఎక్కువ శ్రమే కలిగి వుంటుంది. అయితే కానివ్వండి. రాజకీయంగా తెలుగునాటికి గోపాలరెడ్డిగారు చేసిన సేవ దేవాలయమే కావచ్చు. ఇది దానిపైని సువర్ణ కలశము.

అయితే విశ్వనాథ సత్యనారాయణగారు కవి మాత్రులు కారు, జయంతు రచయిత. వారు రచించినది కొండంత అని మాత్రమే కాదు నేననడము. వారి ప్రతిభావ్యుత్పత్తులు మెరిపించినా మెరిపిస్తున్నా రచనా కల్లోలినీ దీప్తులు నిరంతరములు అని కూడాను.

దేశస్వాతంత్ర్యోద్యమంతో కొత్తగొంతు విప్పిన కవులతోపాటు సత్యనారాయణగారు 'గిరికుమారు'లై 'తాడిగేటి చివరాకు తొగరు సంజలలో' ప్రేమ గీతాలు ఆలపించారు, అయితే వారి గుండెకన్న వేదన్ను బరువు. కనుక గిరజాలు పెంచి వలెవాటుగా ఉత్తరీయాలు ధరించి కిల్లీకొట్టు వలాక్షి మీదన్, నల్లని స్నేహితుని భార్య మీదనో పద్యాలూ గేయాలూ రాసుకుంటూ సంతోషించుకోలేక పోయారు. ఆంధ్రప్రశస్తి, ఆంధ్ర పౌరుషమూ పట్టుకుని తాను ఊగిపోతూ తన స్టెయిన్‌లెస్ స్టీలు గొంతును సెలయేటి పరవళ్ళు తొక్కిస్తూ వినేవారిని ఉత్తేజితులను చేస్తూ సంచారము చేశారు. తెలుగువారు వారిని గుర్తించినది అప్పుడేననుకుంటాను. వారి సహధర్ములెవరూ దేశభక్తి పద్యాలు రాయలేదు. సత్యనారాయణగారే అంత ప్రస్ఫుట ప్రబోధంగాని ఇటు ప్రేమ కవిత్వముగానీ కాకుండా సద్యః పర నిర్వృతి కలిగించే ఖండ కావ్య రచనకు యత్నించారు. వారి ఆంధ్ర ప్రశస్తి బైరను కవి 'చైల్డ్ హెరాల్డ్స్ పిల్‌గ్రిమేజ్'ని జ్ఞప్తికి తెస్తుంది. అయితే ఆయన కావ్యానికి ఆధార వస్తువు—చరిత్ర—చాలా వుండినది. ఈరానకు, ఆంధ్ర విష్ణువు, నిశుంభుడు, శాతవాహనుడు, గౌతమీపుత్ర శాతకర్ణి, మాధవ వర్మ అంటూ పేర్లు, ఒక్కొక్కరిని



శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

గురించి ఒక్కొక్క వాక్యమూ మట్టుకే అందినవి. వాటికి తన కల్పనను చేర్చి ఖండ కావ్యము లల్లినారీయన. వాటిని సభలలో రాగమూ స్థాయీ అతిశయోదాత్తానుదాత్తములూ నాటకాభినయమూ చేర్చి ప్రదర్శనాలుగా పాడేవారాయన. వాటిలో ఆంధ్ర విష్ణువూ, వేగి క్షేత్రమూ, మాధవ వర్మా. అంతవరకూ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రులుగారి పద్య గాన పద్ధతే బహుప్రచారములో ఉండినది. సత్యనారాయణగారి కావ్య పఠనాలతో యువకవులు వీరి వైపు తిరిగేరు. పెద్దిపాటివారూ, కొడాలి చంద్రమౌళీశ్వరరావుగారూ ప్రసిద్ధులు. దేశరాజు కృష్ణశర్మగారు సరేసరి. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రాక రాక చివరికి ఒక సందర్భంలో వచ్చి ఋష్యశృంగుని అయోధ్యా నగరాగమనాన్ని వర్ణించే ఘట్టము వినిపిస్తే, అధ్యక్షులు సిస్ట్లా అప్పారావు పంతులుగారు 'ఋష్యశృంగుని రాకలో అయోధ్యలోనే కాదు— ఆ నిశికిత్ ఇక్కడా కుంభవృష్టి కురిసింది' అన్నారు. తర్వాత కురిసింది పిడుగుల వర్షం.

ఆ దశలో రాజకీయ నిర్బంధితులు జైళ్ళలో మగ్గితే, సత్యనారాయణగారు బయట మగ్గేరు అవసరాలు అందక. అప్పుడే కాబోలు 'మా తాతల్ గడియించి ... యేమాత్రంబు ... అంద్రి పెత్తనత్వమ్మున కాకలేదు', 'స్వామి ... బ్రదుకెండి ... కరుణ వరాగమ జీమూతమాలా మాధుర్యము లేదు... బీటవడి యుంటా నేత్రతలై యున్నది', '... భార్యయు బిడ్డలన్ బ్రదుకు త్రోవేదని జూపించుమంతే', 'యెండల్ మండెను ఏదో వచ్చినకాడికమ్మెదను సుమ్మీ నిన్ను విశ్వేశ్వరా' అంటూ విశ్వేశ్వర శతకము— వారి ... సౌధాగ్ర ... కను రచించారు. అది తెలుగులో గొప్ప వరదైన కాళహస్తీశ్వర, ఆంధ్రనాయక, దాశరథి, రామలింగేశ్వర, శతకాల శ్రేణిలోనిది. 'ఆక్రోశించెద బాహువులెత్తి ప్రభువా' అన్నారు, 'నా సౌభాగ్యం ఇది ... ట్టిదో

శతకమెన్నన్ బహార్తి కాదే' అన్నారు. 'అంత వ్యర్థము వటియాశ, పెను మాయా శల్యి, ఓప్పంబు.. నిదమూర్తి యొకడే మాతండ్రి నిక్కంబు' అన్నారు. ఈ శతకము రాయుటకు వారికి అర్హత కలిగి ఉండె నవ్వేయేమో!

[illegible] వారు బయంతి ప్రతికను నడిపినారు. [illegible] అన్నది పాపం వింటేనే కాని పొమ్మ తెచ్చేది కాదు. శరీరమును, శృంగారపీఠ బంధముల [illegible] కాలపు రచనలే. శరీరము, తన ప్రక్కనే శయనించిన రమణి [illegible] తీర్చమని తండ్రి [illegible] కోరము, '(నా) ప్రియ రాణి మానసమునన్ బలియించే' చంద్రుడు 'తడంక వేల [illegible] కని 'వరేంద్రుడే [illegible] [illegible] కోవవల గంటము [illegible] కొంగనన్నేయా' అని కోరుచున్నాను. [illegible] ప్రబంధ నాయకలు. [illegible] [illegible] [illegible] బంధువులలో సత్యనారాయణగారు తము చూచిన ప్రక్రియ [illegible] —చిన్న చిన్నవైనా సరే— వర్ణించారు. శరీరాలు, తెలుగు బంధువులు [illegible] వేష సందేశము, బంధ సంహారము [illegible] అనుకరించలేదు. స్వంతాలే. 'శృంగార పీఠిలో రాధికా [illegible] [illegible] నృత్య వర్ణన [illegible] వర్ణించారు. నృత్యము కంటె రంగము [illegible].

సత్యనారాయణగారి లలిత పాట [illegible] [illegible] [illegible] [illegible] 'యెంకి పాటల' రచించి ప్రత్యేక [illegible] పాడేవారు ఆ పాటల [illegible] ప్రచారములోకి వచ్చాయి. సత్యనారాయణ గారు [illegible] [illegible] ప్రణయ [illegible] విరహాన్ని వర్ణించే [illegible] [illegible] పాటలు రచించి పాడేరు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] లోనైంది. సత్యనారాయణగారు [illegible] చిక్కులు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

గోదావరిలో కలిసేముందు ఒక పెద్దరాయి [illegible] ప్రవహిస్తుంది. దీనిని చూచి [illegible] [illegible] [illegible] కోడంటే [illegible], [illegible] [illegible] [illegible] [illegible], వారి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రవాహ గమనమును, జలదేవత [illegible] [illegible] నడకలు, నృత్యమూ సంగీతమూ గోదావరి సంగమము వర్ణించారు. నీరు ముందుకి పోవక్కో [illegible] తిరిగి [illegible] [illegible] ప్రవహించినట్లు, సత్యనారాయణగారి వర్ణన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తిరుగుతూ సాగింది. సత్యనారాయణగారి [illegible] [illegible] [illegible] [illegible] జలదేవతలు [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] చుట్టూ [illegible] [illegible] [illegible] [illegible] పాటల [illegible] [illegible] ఉండేవి.

అన్ని చిక్కులూ [illegible] [illegible] [illegible] [illegible] సత్యనారాయణగారికి [illegible] [illegible] [illegible] వారి (పెద్ద)

భార్య శ్రీమతి [illegible] గారు గతించారు. అయ్యో అనుకున్నది ఆంధ్రదేశము. ఆమెను తలచుకొంటూ వరలక్ష్మీ త్రిశతి రచించినారు సత్యనారాయణగారు. వీటిలో 'కూటికి లేక చిక్కులుపడ, నాళ్లలో [illegible] నిలిపిన దీమె కొలుకు, అన్ని [illegible] పెద్దరికం [illegible] మీద బలికిన దీమె కొలుకు' 'అంతె [illegible] కంటె భార్యాప్తి గావి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] రకరకములైన [illegible] సత్యనారాయణగారి వరాజిత [illegible] 'శబరీ విలాస [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వంటి సంకలనలో [illegible] విలువ [illegible] [illegible] వాఙ్మయము లోను ఉండదను [illegible].

(వైవారం మరొక [illegible])

ఆంధ్రభాష - గద్యపరిస్థితి

రోజురోజుకీ ఆంధ్ర సారస్వతంలో ఇంగ్లీషు పదాల వాడుక ఎక్కువవుతూంది. ఏ పత్రిక తెరచి ఏ శీర్షిక నాలుగు పంక్తులు చదివినా, మనకీ విషయం తెలుస్తుంది. అలాగే, ఇద్దరి తెలుగు వాళ్ళ మధ్య జరిగిన రెండు నిముషాల సంభాషణలో అధమం అయిదారు ఇంగ్లీషు మాటలన్నా దొర్లుతాయి.

ఇప్పుడు దైనందిన వ్యవహారాల్లో ఇంగ్లీషు ప్రభావం ఎంతగా పెరిగిపోయిందంటే, హోటలుకు పోయిన ప్రతివాడూ 'టేబిల్ క్లీన్' అంటాడు. మొదట 'టేబిలు తుడిపించవోయ్' అన్న వ్యక్తిని ఇంతవరకూ నేను చూడలేదు.

'ప్రేమనగర్' చిత్రంలో నాగేశ్వరరావుగారు సమర్థవంతంగా నటించా'రన్న వాక్యం వినే వాళ్ళకు ఎబ్బెట్టుగాను, కృతకంగాను తోస్తోంది. అదే, 'ప్రేమనగర్ పిక్చరులో నాగేశ్వరరావుగారు 'బాగా ఏక్ట్' చేశారని అంటే మామూలుగా, సామాన్యంగా భావిస్తున్నారు.

అలాగే, రిక్షావాడ్ని పిలిచి 'యూనివర్శిటీకి తీసుకు పోవోయ్' అని అంటే అతనికి అర్థమవుతూంది. 'విశ్వవిద్యాలయానికి తీసుకెళ్ళవోయ్' అని అంటే, మనం ఏదో వింత భాషలో మాట్లాడినట్లు, మనవైపు బిత్తరపోయి చూస్తాడు. తెలుగు భాష తన వారికే వింత భాష అయిపోతోంది.

రచనల్లో ఇంగ్లీషు మాటలు విస్తారంగా, నిస్సంకోచంగా వాడిన రచయితల్లో ప్రథములు శ్రీ గుడిపాటి వెంకటచలంగారు. వారు రచించిన ఒక పుస్తకానికి 'మ్యూజింగ్స్' అన్న ఇంగ్లీషు పేరు కూడా పెట్టారు. ఇప్పుడు ఇంగ్లీషు మాటలు వాడటం ఒక ఆనవాయితీగా మారిపోయింది. అంతేకాదు. ఇంగ్లీషు లేకపోతే, తెలుగులో రచన అసంభవమన్న దురభిప్రాయం కూడా ఏర్పడింది.

ఈ వ్యాసం ఆంగ్ల భాషాద్వేషంతో రాసిందనీ ఆంధ్రభాషను అరసున్నాలు, అరు, ఆకారాలతో సహా పునరుద్ధరించడమే యీ వ్యాసం ఆశయమనీ భావించవద్దని నా మనవి.

మన భావప్రకటనావసరాలకు కొన్ని ఇంగ్లీషు మాటలు తప్పనిసరిగా కావలసి వస్తే, ఆ మాటల్ని తెలుగులోకి గ్రహించాల్సిందే. అయితే సొంపైన తెలుగు పదాలుండీ, ఉద్దేశపూర్వకంగా మనవాళ్ళ సంభాషణల్లోను, రచనల్లోను ఇంగ్లీషు మాటల్ని గుప్పించే ధోరణిని విరమించడమే యీ వ్యాసం ఉద్దేశం.



నేటి కొత్త ముఖ్యమంత్రితో ముచ్చటిస్తున్న పాత ముఖ్యమంత్రి.

[illegible]

ప్రతి యింగ్లీషు పదానికి సమానమైన పదం తెలుగులో ఉండాలన్న నియమం, ఉండాల్సిన అవసరం లేదు. ఏ భాషకుండే ప్రత్యేకత ఆ భాషకు ఉంది. తెలుగులో మేము మనం అని రెండు పదాలకు ఇంగ్లీషులో 'ఉయ్' అన్న ఒక్క పదమే ఉంది. అలాగే 'పాతాళించడం' 'మనస్సుకెక్కడం' అన్న మాటలకు సరియైన ఇంగ్లీషు పదాలు లేవు. అయినా, ఇంగ్లీషులో భావప్రకటన దెబ్బ తినలేదు. అందుచేత, కొన్ని ఇంగ్లీషు మాటలకు సమానమైన తెలుగు మాటలు లేనప్పటికీ, తెలుగులో కూడా భావప్రకటన దెబ్బతినే అవకాశంలేదు. గుడిపాటి వెంకటచలం గారు తమ 'మ్యూజింగ్స్'లో అనుకుంటాను. 'ఫీల్' అన్న మాటకు సరియైన తెలుగు మాట లేదన్నారు. అందుచేతను తను యింగ్లీషు మాటను యథాతథంగా తెలుగులో వాడేశానన్నారు. కాని, నిశితంగా పరిశీలిస్తే, 'ఫీల్' అన్నమాట అవసరం తెలుగ భాషకు లేదు. భావించడం, అభిప్రాయపడడం, అనుకోవడం, బాధపడడం అన్న పదాలు ఆయా సందర్భాల్లో పనికొస్తాయి. అంతేకాదు. సందర్భాలకు సమంగా నప్పుతాయి.

కొన్ని సందర్భాల్లో సరియైన తెలుగు మాట ఉన్నప్పటికీ, వాటిని ఉపయోగించడంలో సంకోచిస్తున్నారు రచయితలు, 'ఇన్‌ఫ్లుయెన్స్' అన్న మాటకు 'ప్రభావం' పలుకుబడి అన్న తెలుగు మాటలున్నాయి. అయినప్పటికీ 'ఇన్‌ఫ్లుయెన్స్' అన్న మాటను విరివిగా మాటల్లోనూ, రచనల్లోనూ ఉపయోగిస్తున్నారు. ఈ ధోరణే యిలా కొనసాగితే తెలుగుభాష అంతరించిపోయే ప్రమాదం ఉంది.

అదేవిధంగా 'కాపిటలిజ్మ్', 'మానోపలిజ్మ్', 'సోషలిజమ్', 'రివల్యూషన్' అన్న పదాలకు సమానమైన తెలుగు పదాలు ఉన్నప్పటికీ, ఇంగ్లీషు మాటల్ని యింకా

వాడుతూనే ఉన్నారు రచయితలు. శ్రీశ్రీగారు యీ మధ్య 'రెక్కవిప్పిన రివల్యూషన్' అన్న పుస్తకం వ్రాసారు. రెక్కవిప్పిన విప్లవం అన్నప్పటికీ, శీర్షిక అందం చెడదు. స్వచ్ఛమైన తెలుగులో మహాప్రస్థానం రచించిన మహాకవి శ్రీశ్రీగారే. తెలుగు మాటల్ని వెనక్కి నెట్టేసి, ఇంగ్లీషు మాటలపై మొగ్గు చూపిస్తున్నారు. ఆంధ్ర భాషయొక్క గడ్డు పరిస్థితిలో ఉందనడానికి యింత కన్న వేరే నిదర్శనం అక్కరలేదు.

నిజ జీవితంలో మనుష్యులు యెలాంటి భాష ఉపయోగిస్తే, అదే ప్రజల భాష, దాంట్లోనే మా రచనలు చెయ్యడంలో దోషమేమిటని, రచయితలు ప్రశ్నించవచ్చు. రోజులో అధికభాగం ఆఫీసులో గడుపుతారు మగవాళ్ళందరూ. వారు ఆలోచించేది, మాట్లాడేది, రాసేది ఇంగ్లీషు. అందు వల్ల యింటికి వచ్చినా, అసంకల్పితంగా, తమ సంభాషణలో ఇంగ్లీషు మాటలు దొర్లించేస్తుంటారు.

అయితే, రచయిత, తన బాధ్యతను తప్పించుకోలేడు. తెలుగు భాష ప్రత్యేకతను, వ్యక్తిత్వాన్ని సంరక్షించే వాడతడే. ఆంధ్ర భాషార్ణవాన్ని గాలించి, తెలుగులో భావప్రకటనావసరాలకు సరిపోయే పదజాలాన్ని పరిచయం చేసి, వాటికి ప్రజాదరణ కల్పించేవాడు కూడా ఆయనే. 'వెస్టెడ్ ఇన్టరెస్ట్స్' అన్న పదాన్ని 'నిక్షిప్త ప్రయోజనాలు'గా శ్రీశ్రీగారు తెలుగులో అనువదించారు. అలాగే 'సర్వే' అన్న మాటకు 'సర్వేక్షణ' అన్న మాటను కను గొన్నారు యింకో రచయిత. ఇలాంటి కృషి రచయితలందరూ చెయ్యాలి. ఒకసారి, తెలుగులో అనువైన పదం దొరగ్గానే, ఇంగ్లీషు పద ప్రయోగం మానెయ్యాలి. అప్పుడుగాని, ప్రజలు కూడా, తమ మాటల్లో, స్వచ్ఛమైన తెలుగు పదాల్ని వాడే అలవాటు పెంపొందించుకోరు.

ఒకనాడు 'అచ్చ తెనుగు' ఉండేది. దాని స్వరూపం ఎలా ఉంటుందో భాషా శాస్త్రజ్ఞులకు తప్ప అన్యులకు తెలీదు. బలీయమైన సంస్కృత భాషా ప్రభావంలో పడి 'అచ్చతెనుగు' అంతరించిపోయింది. ఇప్పుడు తెలుగు భాషపై ఇంగ్లీషు జరుపుతున్న దురాక్రమణని, రచయితలు, కవులు, భాషా శాస్త్రజ్ఞులు పూనుకొని నిరోధించకపోతే అచ్చతెలుగుకు పట్టిన గతే యీనాటి తెలుగుకి కూడా పడుతుంది. ఇప్పటికే చాలా తెలుగు మాటలు వాడుకలోంచి జారిపోతున్నాయి. పుట స్థానంలో పేజీ ప్రతి స్థానంలో కాపీ అన్న మాటలు చోటు చేసుకొన్నాయి.

తెలుగు భాషకు రాబోయే ప్రమాదాన్ని తెలియజెప్పడమే యీ వ్యాసం ఆశయం. అంతేగాని రచయితలను నిందించడం ఎంతమాత్రమూ కాదన్నది వారు గుర్తిస్తే, నా శ్రమ ఫలించినట్లుగా భావిస్తాను.

—కంచర్ల వెంకటరమణ ●

గాలిలో
ఈదగలిగిన ఘనుడు
మిస్టర్ హోమ్



డానియల్ డగ్లస్ హోమ్

పందొమ్మిదవ శతాబ్దంలో పూనకం వచ్చే వ్యక్తులకు కొదువ లేదుగాని, ఈ స్కాట్స్ దేశీయుడికి మించిన వ్యక్తి లేడు అంటాడు, వ్యాసరచయిత జాన్ కోర్బ్. ఈ స్కాట్స్‌మాన్‌లో నిజాయితీ లేదని గాని ట్రిక్కులు చేస్తున్నాడనిగాని ఎవరూ కనుక్కోలేక పోయారు. మోసగాడుగా ఎవరూ నిరూపించలేక పోయారు.

అసమాన్యమైన వ్యక్తి

పందొమ్మిదవ శతాబ్దంలో అవతరించిన విచిత్ర వ్యక్తి డేనియల్ డన్‌గ్లాస్ హోమ్. స్కాట్ దేశీయుడు. హోమ్ వంశంలో అక్రమ సంతానంగా 1833లో జన్మించాడు. తొమ్మిదేళ్ళు వచ్చిరాగానే అమెరికా వెళ్ళాడు, అక్కడ విచిత్రమైన వస్తువుల్లా వినవస్తూ వుండేవి. సోఫాలు కుర్చీలు వంటి ఫర్నిచరు ఎవరి ప్రమేయం లేకుండా ఆకర్షించి ఇక్కడికి ఇక్కడి నుంచి అక్కడికి కదలిపోతూ వుండేవి. 22 ఏళ్ళ ప్రాయంలో లండన్ వెళ్ళాడు. అక్కడ అతనికి అమితమైన గుర్తింపు వచ్చింది. అసామాన్యమైన వ్యక్తిగా పేర్కొనబడ్డాడు.

ఎకార్డియన్ వచార్లు

అతను దర్జాగా నిలబడితే చాలు — బరువైన ఫర్నిచరు దొర్లి దొర్లి ఎగిరి ఎగిరి మరో చోటికి వెళ్ళి పోయేవి. అతను చేతులు గాలిలో ఊపి మాయమంత్రం వేసేవాడు. సభా సదులంతా మోహనిద్రలో మునిగిపోయేవారు. ఒకసారి అలా వుండగా ఆగదిలో వున్న ఎకార్డియన్ చీకటి గదిలో సంచార్లు చేసింది. దాని మువ్వమొచ్చి నట్టువాయింపు చేసి పెట్టింది.

నెత్తిమీద నిప్పు ముద్ద

మిస్టర్ హోమ్ శక్తి గురించి శ్రీమతి హోమ్ ఆమె ఒక ఉదంతాన్ని తెలియజేసింది. అదేమిటంటే ఎర్రగా మిణుకు మిణుకు లాడుతున్న నిప్పు ముద్దను ఆమె భర్త తలమీద వుంచాడట హోమ్. ఆమె ఎంతో భయపడిందట. కాని హోమ్ శక్తియుక్తులు గురించి ముందే విని వున్నది గనుక గాభరా పడలేదట!

మిస్టర్ హోమ్‌ని ఎవరో అడిగారట నెత్తిమీద నిప్పు ముద్ద కాలడం లేదా? అని. అబ్బే వేడిగానే లేదు. చల్లగా వుంది అని సమాధానమిచ్చాడట!

ఆ సమయంలో మిస్టర్ హోమ్ కొంచెం వెళ్ళాడట్కు వెంటనే తిరిగివచ్చాడట్కు వచ్చి మండుతున్న నిప్పు ముద్ద మీదికి హోమ్ తల్లి రోజాపువ్వు పెట్టాడట. అది పిరమిడ్‌గా తయారైంది. నిప్పు మీది హోమ్ రోజాలు తెల్లగా వెండి లాగా కాలిపోయాయట!

మంటల్లో తల

మిస్టర్ హోమ్ అలాంటి నిప్పు ముద్దల్ని వెయిస్ట్‌కోట్‌లో పెట్టుకు తిరగడం మేము చూశాము అని కొందరు, మంటల్లో అతని తల దూర్చడం చూశామని మరికొందరు చెప్తుండేవారు. ఇన్ని చేసినా—హోమ్ ఏమీ జరగనట్టే ఎప్పటి లాగే నవ్వుతూ మాట్లాడుతూ వుండేవారట!

గాలిలో తేలిన ఫర్నిచర్

1853 లో ఫ్లారెన్సులో ఒక సంఘటన జరిగింది. బరువైన బల్లలు, కుర్చీలు, సోఫా మొదలైనవి మరొకరిగా వున్న సామాను అంతా మిస్టర్ హోమ్ కళ్ళెదుట గాలిలో తేలి గుండ్రంగా తిరిగాయట! గదిలో ఒక నూనె దీపం, మాత్రం వుంది. టేబుల్ క్రిందా కుర్చీల క్రిందా ఏమన్నా వుందేమో, ఎవరన్నా వున్నారేమోనని కొందరు వెదికి చూశారట. అలాంటి ఆచూకీ ఏమీ కనిపించలేదు. టేబుల్ నాలుగడుగులు పైకి లేచిన తర్వాత కూడా క్రింద ఆధారం ఏమైనా వుందేమోనని వెదికి చూశారు. సుంతైనా హోమ్‌ని గురించి తెలుసుకునే వాళ్ళమే కాదు!

చచ్చి బ్రతికొచ్చినవాళ్ళు

1855—57 కాలంలో మూడవ నెపోలియన్ చక్రవర్తికి హోమ్ ప్రేమపాత్రుడిగా వుండేవాడు. భూతాలను ప్రేతాలను మాట్లాడించడం, చనిపోయినవాళ్ళను రప్పించడం వంటి విచిత్రమైన పనులు చేస్తుండేవాడు హోమ్. భూతాల చేతులు కనిపించేలా చేసేవాడు. వాటి గొంతు వినిపించేలా చేసేవాడు. చక్రవర్తిగారి కొలువులో ఇటువంటి అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తూ వుండేవాడు. మొదటి నెపోలియన్, మొదటి నెపోలియన్, రాణి హార్టెన్స్, ఫ్రాన్సు రాణి మహామహుల్ని కొలువు కూటమికి రప్పించేవాడట. రష్యా చక్రవర్తి, సోదరుడు ప్రకటించిన వారి వారి మన్ననలు పొందేవాడు హోమ్.

పొడవు పెరిగిన హోమ్

మిస్టర్ హోమ్ ఒక అడుగు పొడవు పెరగడం, మళ్ళీ కుదించుకుపోవడం, పైకప్పు వరకు తను నెమ్మదిగా లేవడం, మళ్ళీ క్రిందికి రావడం అనేకమంది చూశారు.

గాలిలో విహారం

1868 లో లండన్‌లో ఒక గొప్ప సంఘటన జరిగింది. అది వెస్ట్ మినిస్టర్‌లో వున్న ఆష్లే హౌస్ మూడో అంతస్తు. అక్కడ మిస్టర్ హోమ్ కిటికీలోనుంచి బయటికి గాలిలోకి వెళ్ళాడట. లోపలికి వచ్చాడట. అడ్డంగాను నిలువుగాను మళ్ళీ మళ్ళీ వెళ్ళి వచ్చాడట. తర్వాత అక్కడున్న మిత్రులతో ఇంతవరకు ఏమీ జరగనట్టు నవ్వుతూ సహజంగానే మాట్లాడాడట! గదిలో (గాలిలో) అతను సంచారం చేస్తున్నప్పుడు మోహనిద్రలో వున్నట్టు వుండేవాడని ఒక మిత్రుడన్నారు.

గొప్ప సంఘటన

లార్డ్ ఆడేర్ మిస్టర్ హోమ్ గురించి రాస్తూ ఇలా అన్నాడు: హోమ్ మోహనిద్రలోకి వెళ్ళాడు. పొడుగు పెరిగాడు. గాలిలోకి ఎగిరాడు. నెమ్మదిగా రహస్యం చెబుతున్నట్టుగా మాట్లాడాడు. ఏదో భయానకమైన ప్రయత్నం చేస్తున్నట్టుగా తర్వాత మాతో మాట్లాడాడు. ఎవరూ భయపడవద్దు వున్న చోటునుండి కదలకండి అన్నాడు. గాలి ద్వారా బయటికి వెళ్ళిపోయాడు. పక్క గదిలోకి వెళ్ళి వుంచాడు. మరోక్షణంలో కిటికీ ఇవతల ప్రత్యక్షమయ్యాడు. మేమంతా కంపించి పోయాము. నా దగ్గరికి చల్లగా వచ్చాడు. నవ్వి పలకరించాడు.

అదే విధంగా మళ్ళీ ఒకసారి చూపించమని కోరాం. మిస్టర్ హోమ్ విశాలమైన కిటికీ ప్రదేశంలో తిరిగి పోయాడు. అడ్డంగా తిరిగాడు. తర్వాత క్రిందికి దిగాడు. గాఢ నిద్రలో పడిపోయాడు. మేమంతా మరో గదిలోకి వెళ్ళిపోయాం.

ఆరోపణలు

హోమ్ తాడు ద్వారా పైకి వెళ్ళి తిరిగాడని, తెర వెనుక దాక్కుని ఉండేవాడని పొగ చేశాడని, లాగే కిటికీలో నుంచి వచ్చాడని కొందరు అపోహపడ్డారు.

సిద్ధహస్తుడు

1886 లో అతను మరణించాడు. అప్పటివరకూ అతని సామర్థ్యంమీద, శక్తి మీద రకరకాల పుకారు పుట్టుకొచ్చాయి. అతను పూర్తిగా మోసగాడా? లేకపోతే సామర్థ్యం గల మాంత్రికుడా? అనే వాటి మీద చాలమంది చాలా విధాలుగా పరీక్షించారు. యుక్తిగా గాని మోసంగా గాని ఎవరూ పసికట్టలేక పోయారు. అతను ఎంతో నేర్పుతో ప్రదర్శనలు ఇస్తూవుండేవాడు. మాయావాతావరణాన్ని సృష్టించి ప్రేక్షకులను ముగ్ధుల్ని చేస్తూ వుండేవాడు.

— గాన్ కోక్ (ఫో. వ. ఫి)●

ఒక వారం విపరీతం ఫాలాక్షుడు

మెరుపు దొంగ!

బెంగుళూరుకు చెందిన ఒక స్కూలు టీచరు కొడుకు రామచంద్రరావు అనే అతను అనేక దొంగతనాలు చేశాడన్న నేరం మీద పోలీసులు పట్టుకోడానికి శతకోటి ప్లానులువేసి, చివరికి పారిపోతున్న అతన్ని కాలుమీద కాల్చి పడిపోయాక పట్టుకుని, ఆసుపత్రిలో చేర్చారట. ఆసుపత్రిలో ఆపరేషను థియేటరుకు తీసుకు వెళ్తుండగా కాపలా పోలీసుల కళ్లల్లో దుమ్ముకొట్టి, అతను మెరుపులా మాయమై పోయాడట. ఆ తరువాత మళ్లీ అతనికోసం నిఘావేస్తే మే 27 వ తేదీన బెంగుళూరులో తానంత క్రితం దొంగిలించిన మోటారు సైకిలు ఎక్కి ఎక్కడికో వెళుతూ కనిపించాడట. దాంతో మళ్లీ పట్టుకుని కోర్టుకు తీసుకు వెళ్తుండగా పక్కనున్న పోలీసును లాగి తన్ని పారిపోయాడటా రామచంద్రరావు. పోలీసులు మళ్లీ అతనికోసం వేట నారంభించారట.

అధిక ధరలు—పిచ్చి!

పెరుగుతున్న జనాన్ని, ఎదుక్కపోతున్న జనాభాని దాంతోపాటు ఎదుగుతున్న ధరలను, తదితర భయంకర పరిస్థితులను చూసి, వున్న జనానికి మతి భ్రమింతం తప్పుతోందని, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసర్చికి చెందిన డైరెక్టరు జనరల్ డాక్టర్ సి. యస్. వాహి ఆగ్రాలో అన్నారట. ఈ దేశంలో వున్న 13 మిలియను మతిలేని వారికోసం, కేవలం 15000 మంచాలు కలిగిన ఆసుపత్రులు, 300 మంది మనశ్శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన డాక్టర్లూ మాత్రమే వున్నారని కూడా ఆయన అన్నారట— విన్నారా! దేశంలో ధరలు తల్చుకోకండి—నాట్ గుడ్ ఫర్ మెదడు



ఒక వారం విపరీతం ఫాలాక్షుడు

అమ్మాయిల ఆటలో అబ్బాయి!

జకార్తాకు చెందిన మెదాన్‌లో బ్యాడ్మింటన్ ఆటలో మొదటి బహుమతి పొందిన అమ్మాయి ఆటను చూసి, ఆమెను చూసి, ఆట్టేచూసి 'హత్ నువ్వు అమ్మాయివికాదు. అబ్బాయివే' అనో గావుకేక వేసి, ఆమొదటి బహుమతి యివ్వ నిరాకరించారట అక్కడి అధికారులు. మిస్టర్ సుదీరామన్ అనేవ్యక్తి తన చెల్లెలి బదులు తానే వెళ్ళి ఆడాట. అతనూ, అతనిచెల్లెలూ కవలపిల్లలట. ఆమెబదులు సుదీరామన్ ఆమె పేరుతో వెళ్ళి రంగంలోకి దిగాడట, అతని ఆట విధానం అవీ చూసి, ఆడపిల్లేవిటీ. యీలాగ ఆడ్డం ఏవిటి అని అనుమానించి, ఆనక ఆవ్యక్తి ఆడపిల్లకాదని పసిగట్టేశారట.

వ్యాపారిని మోసగించిన తల్లీ కూతుళ్ళు

బెంగుళూరులో ఏడుగురు పిల్లల తండ్రయిన ఓ వ్యాపారి భార్య 1969 డిశంబరులో చనిపోయిందట. ఆనక ఆయన మరో వివాహం చేసుకోవాలనుకున్నాడట. ఈ విషయం తెలిసి ఒకాయన మద్రాసునుంచి తన భార్యను, 22 ఏళ్ళ కూతుర్ని తీసుకువచ్చి ఆతనికి తన కూతుర్ని యిస్తానని ఒప్పుకున్నాడట. అయితే పెళ్ళి వెంటనే జరగడానికి ఏవో అడ్డంకులు వచ్చినందువల్ల ఆ వ్యాపారి అమ్మాయిని తనవద్ద అట్టే బెట్టమన్నాడట. పిల్లతండ్రి అందుకు ఒప్పుకుని, పిల్లను, తన భార్యనూ ఆవ్యాపారితో వదిలేసి, మూడువేలు బయానా తీసుకుని తారు వెళ్ళిపోయాడట. గత సెప్టెంబరు ఆఖరివారంలో ఓనాడు వ్యాపారిషాపు కట్టి యింటికి వచ్చి చూస్తే, ఆపిల్లగాని, పిల్లతల్లిగాని కనబడలేదట. మరి కాస్త పరికించి చూస్తే వారిద్దరేగాక, ఇంట్లోని ఖరీదైన వస్తువులూ, నగానట్రా మూడు వేల రూపాయల కిమ్మత్తయినవి కూడా లేవట—పాపం!

అత్త ఆడబడుచుల అఘాయిత్యం!

51 ఏళ్ళ లక్ష్మమ్మ అనేఆమె, ఆమెకూతుర, 21 ఏళ్ళ అన్నమ్మ అనే ఆమె చేరి 21 ఏళ్ళ వెరోనికా అనే ఆమెను చంపప్రయత్నించారట. వెరోనికా లక్ష్మమ్మ కోడలుట. తన కొడుక్కు యింట్లోలేని సమయంలో ఆమె ఆమెకూతురు కలిసి వెరోనికా పీకకు తాడు బిగించి పురితీయబోయారట. కాని వెరోనికా చేసిన ఆర్తనాదాలకు చుట్టుపక్కల జనం పోగయ్యారట. తమప్రయత్నం వ్యర్థమయ్యేసరికి ఆతల్లీ కూతుళ్ళు వెరోనికా మీద కిరసనాయిలు పోసి, నిప్పంటించారట. పోగైన జనం ఆమంటలనార్పి, వెరోనికాను రక్షించారట. ఇది తమిళనాడు వార్త.

కాటికాపరుల సమ్మె!

శాక్రిమెంటో కాలిఫోర్నియా) లో అక్కడి స్మశానంలో పనిచేసే వారంతా తమకు జీతాలు అధికంగా కావాలని గొడవచేసి, అంతతో ఆగక జూన్ 3 వ తేదీ నుండి సమ్మె ప్రారంభించారట. దాంతో అక్కడ శవాలకు అతీగతీ, మోక్షమూ లేకుండా సంఖ్య పెరిగి 1400 వరకూ అయ్యిందట. ఆ శవాలను క్రైస్తవ సాంప్రదాయానుసరించి గోతులు తీసి, పాతిపెట్టే వారెవరూ లేక నానా అవస్థా పడుతున్నారట. ఈ సమ్మె తేలేసరికి శవాల సంఖ్య యింకా ఏపుగా పెరగవచ్చునీ, కనుక అంతవరకూ నేషనల్ గార్డులచేత నయినా గోతులు త్రవ్వించే ఏర్పాట్లు చేయించమని శవాలకు చెందిన వారు విజ్ఞప్తి చేశారట.

విషాహారం

రాజకోట కాలేజి రాజకోటహో) హాస్టలు విద్యార్థులలో 35 మంది 3 వ తేదీ రాత్రి హాస్టలు భోజనం చేశారట. ఆనక రివాజుగా తాగాల్సిన తేనుపు బదులు భోళ్ళున వాంతులు వచ్చాయటంటరికీ. తత్ఫలితంగా వారందర్నీ ఆసుపత్రిలోచేరుస్తే పదమండుగురి స్థితి మాత్రం కాస్త ప్రమాదంగా వున్నదట. జునఘడ్‌లో వేరుశనగకాయ లనుకుని ఏవో విత్తనాలను తిన్నారట రెండు కుటుంబాలకు చెందిన పదిమంది వ్యక్తులు. దాంతో వాంతులు చేసుకునేసరికి చుట్టుప్రక్కలవారు వారిని ఆసుపత్రిలో చేరుస్తే అక్కడి అధికారులు 'ఇంకా ఏ మాటా చెప్పలేం' అన్నారట.



ఉద్యోగంకోసం స్నేహితుని హత్య

తమిళనాడు అత్తిమూరు గ్రామానికి చెందిన బండారం అనే అతని కొడుకు కుమారస్వామి సెయ్యారు కాలేజీలో డిగ్రీ తీసుకుని ఉద్యోగం వెతుక్కుంటూ పీటర్‌జాన్ అనే స్నేహితునితో మద్రాసు వెళ్ళాడట. పరీక్ష తప్పిన పీటర్‌జాన్ తన స్నేహితుడు కుమారస్వామిని రైల్లోనే చంపేసి, అతని సర్టిఫికెట్లు తీసుకుని పాండిచ్చేరి వెళ్లి ఉద్యోగం సంపాదించాడట. రైల్లో దొరికిన శవం ఆనవాలు దొరకనందువల్ల పోలీసులే అంత్య క్రియలు చేశారట. తన కొడుకు వద్దనుంచి కనీసం ఉత్తరం ముక్కయినా లేదేమో అని కుమారస్వామి తండ్రి బెంగపడిపోయాడట. 'మీ అబ్బాయి ఉద్యోగం కోసం బొంబాయి వెళ్ళాడు. వచ్చేసరికి రెండేళ్లు పడుతుంది. మీరు బెంగారు పడవద్దు' అని రాసిన ఉత్తరం బండారానికి వచ్చిందట. ఆ ఉత్తరం దస్తూరీచూసి, తన కొడుకు స్నేహితుడు పీటర్ జాన్ దస్తూరీలా వున్నదని అనుమానించి, ఆయన పాండిచ్చేరి వెళ్ళి పీటర్ జాన్ పనిచేస్తున్న ఆఫీసులో విచారిస్తే ఆ పేరువారు లేరని, కుమారస్వామి అనే అతను కొత్తగా చేరాడని అక్కడ వాళ్లు అన్నారట. దాంతో ఆ కుమారస్వామినే పిలిపించమంటే ఆ పేరెట్టుకున్న పీటర్‌జాన్ వచ్చి ఆయన్ని చూసి కొయ్యబారిపోయాడట. దాంతో పీటర్‌జాన్‌ని అరెస్టుచేసి, ఈ నిజాన్ని కక్కించారట పోలీసులు.



22 మంది పిల్లల తల్లి!

తూర్పుజావా— మలాంగ్‌లో వో 68 ఏళ్ల హెండ్రికా ఎబెల్స్ అనే ఆమె తనింటికి వచ్చిన జనాభా లెక్కలవారిని హడలు కొట్టిందట. తాను 22 మంది పిల్లల తల్లినని చెప్తూ, తన సంతానంలో నలుగురు చనిపోయారని, మిగిలిన 18 మంది సుఖంగా వున్నారని అన్నదట.

11 సంవత్సరాల క్రితం గోపాలన్ అనేఒకాయన కోజికోడ్‌లోని వో బీద బాలికల శరణాలయంలోంచి మాలతి అనే అమ్మాయిని ఎంచుకుని వివాహం చేసుకున్నాడట. కాని ఆమె పరోకతన్ని ప్రేమించి అతనితోనే ప్రేమ పెంచుకో నారంభించిందట. ఆ విషయం గ్రహించిన గోపాలన్ ఆమెను నేరుగా పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళి తాను ఆ యువకునికి తన భార్యను యివ్వడానికి మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నట్టు రాసియిచ్చి, పెద్ద కూతురును తాను తీసుకువేటువ్వు. చిన్నకూతురు 5 ఏళ్ళ పిల్లను తన భార్యకు వదిలేసు, అభిమానులకు రాసి యిచ్చాడట— అహో! తన భార్యను ఆమె ప్రియునకు బహూకరించిన అతని నిశ్చయం ఎంత గొప్పదో!

రాకెట్—125

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీహరికోట అనే చోట అక్టోబరు 10 వ తేదీన రోహిణి 125 అనే రాకెట్టు గగనంలోకి వదిలారట. అది 10 కిలోమీటర్ల ఎత్తు ఎగురుతుందని చేసిన అంచనా ప్రకారం ఎగిరిందట. ఈ కార్యంలో నాసానుంచి శాస్త్రవేత్తలు పాల్గొన్నారట.

మొను నెలుక్రితం బెంగుళూరు సెయింట్ మార్క్స్ రోడ్డులో శాంత అనే ఒకామె దారే పోయే మగాళ్లను పిలిచి, వ్యాపారం సాగిస్తుందన్న నేరంమీద ఆమెను పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు పంపగా, కోర్టువారు బెయిలుమీద విడుదల చేశారట. మళ్ళీ కోర్టువారామెను కోర్టుకు హాజరు కమ్మంటే ఆమె రాలేదు. మొదటి రోజు హాజరయ్యిందట. ఇదేమిటి ఆ బెయిలు యిచ్చినామెను అడిగితే 'శాంతమ్మ యెవరో నాకు తెలియదు, యెక్కడికో పోయిందో కనబడలేదు. అందుకని నా సొంతమ్మను పంపాను' అన్నదట— ఆ అమ్మాయితనే అని చెప్పగా. అలా పనికిరాదని కోర్టు కేసును వాయిదా వేసిందట.

స్వర్గాన్నిచ్చేవి ఏవి?



బులుసు వెంకటరమణయ్య. ధర్మపథం

పుత్రుడు నరకాన్నుండి ఉద్ధరించి స్వర్గప్రాప్తిని కలిగించేవాడు పుత్రుడని మన ప్రాచీనులు నిర్వచించారు. స్వర్గాన్ని చేకూర్చడంలో ఆ పుత్రునితో సమానమైనవి మరి ఆరున్నాయి. ఈరీతిని పుత్రునితో సమానాలగుటవల్ల అవన్నీ సంతానాలుగానే భావించబడి మొత్తంమీద పుత్రునితోకూడా సప్త సంతానాలని ప్రసిద్ధికెక్కాయి. ఆ ఏడున్నూ ఏవంటే—

'తటాకో ధన నిక్షేపః
బ్రహ్మస్థాపన మేవచ,
వనం శివాలయః కావ్యం.
సుపుత్రః స్వర్గదా నృణామ్.'

అనే శ్లోకంలో చెప్పబడిన తటాకాదులు. తటాకం, నిధి, అగ్రహారం, వనం, దేవాలయం, కావ్యం; పుత్రుడు అనేవి. శ్లోకంలో ఉన్న 'శివాలయం' అనేది సర్వసాధారణంగా దేవాలయాన్ని తెలియజేస్తుంది.

ఈ సప్త సంతానాలు స్థిరమైన కీర్తి ప్రతిష్ఠలను కలిగిస్తాయి.

తటాకాన్ని నిర్మించి నట్లయితే వేలకొలది జనులు స్నానపానాదులకు దానిలోని జలాన్ని ఉపయోగిస్తారు. నూతులలోని నీళ్లు ఉప్పగా ఉండవచ్చును. కాని చెరువులలోని నీరు తియ్యగా ఉంటుంది. చెరువులు శతాబ్దాల తరబడి ఉంటాయి.

ధన నిక్షేపంకూడా ఇట్టిదే! కొందరు శ్రీమంతులు తమ ఆదాయంలోని కొంత భాగం ప్రజోపయోగార్థమై నిధిగా ఏర్పరచి దానిమూలంగా వచ్చే వడ్డీని దానధర్మాదులకోసం ఉపయోగిస్తారు. మూలధనాన్ని కాపాడుతూ, దానిమీద వచ్చే వడ్డీనే ఖర్చు చేయడంవల్ల ఆ నిధి ఎన్నో సంవత్సరాలు కరిగిపోకుండా ఉంటుంది.

అగ్రహారాన్ని ఏర్పరచడంకూడా అటువంటిదే! అగ్రహారం ఎన్నో బ్రాహ్మణ కుటుంబాల నివాసం. చాలా ఇండ్లను కట్టించి, వాటిని శ్రోత్రియులగు విద్వాంసులకు ఉచితంగా ఇచ్చి జీవికను కల్పిస్తే విద్యా పోషణ. బహుకుటుంబ పోషణ జరిపినట్లవుతుంది. స్థిరమైన దీనివల్ల స్థిర కీర్తి కలుగుతుంది.

స్వార్థానికి కాకుండా ప్రజోపయోగం కోసం వనప్రతిష్ఠ చేసినట్లయితే— అందరి ఫలాలను అందరూ అనుభవించి ప్రతిష్ఠాపకుణ్ణి మెచ్చుకుంటారు. దానివల్ల అతనికి శాశ్వతమైన యశస్సు లభిస్తుంది.

దేవాలయ ప్రతిష్ఠకూడా స్వర్గాన్నిచ్చేదే! అది అనేకమంది భక్తులను ఆకర్షించి కీర్తిని కలుగజేస్తుంది. వారుచేసే ప్రార్థనా ఫలం, పూజాఫలం ప్రతిష్ఠాపకునికి సంక్రమిస్తాయి.

కావ్యాన్ని రచించడం, అన్నింటికన్నా మేలైనది. కావ్యం ఉత్తమంగా ఉంటే— తక్కినవి నశించినా అదిమాత్రం క్షీణం కాకుండా శాశ్వతంగా ఉండి, కవికీ, కృతి భర్తకూ స్థిరయశస్సును సంపాదిస్తుంది.

పుత్రునితోపాటు తక్కినవన్నీ సంతానాలుగా భావించబడినవి. వీటి అన్నిటివల్లా ఇహంలో కీర్తి, పరంలో స్వర్గం లభిస్తాయి. ●


ఒకవారం విపరీతం

స్క్వేర్‌గా మారుతున్న లూప్

గర్భనిరోధక సాధనాల్లో స్త్రీలకు వరంగా ఇన్నాళ్లూ వుంటూవచ్చిన 'లూపు' యిక మీదట స్క్వేర్‌గా రూపొందుతోందట. ఇది కేంద్ర ప్రభుత్వ సంబంధం గనుక 'సెంట్రల్ స్క్వేర్' అని పిలవబడుతుందని, గర్భ నిరోధక రసాయనాలతో యీ సాధనం చేయబడుతోందని తత్ సంబంధమైనశాఖవారన్నారట—వాంతర్‌సత్యం.

అక్రమసంబంధం—త్యాగం!

ఎర్నాకులానికి చెందిన యం. క. మీనన్ అనే ఆయన భార్య ఆనందవల్లి తన భర్త పని చేస్తున్న మిల్లులో పనిచేసే పద్మనాభరావు అనే అతనితో అక్రమ సంబంధం పెట్టుకున్నదట. ఈ విషయాన్ని గ్రహించిన మీనన్ తన భార్యకు అనేక విధాల నచ్చచెప్పి, ఫలితం లేక, దగ్గరలోని పోలీసు స్టేషనుకు వెళ్ళి తన భార్యను ఆ పద్మనాభరావుకు లిఖితపూర్వకంగా బహూకరించాడట. తొమ్మిదేళ్ళ కొడుకును,ఎనిమిదేళ్ళకూతుర్ని తానేతీసుకున్నాడట.




అధికావార వార్త!

ఆగస్టు, సెప్టెంబరు నెలలో మొత్తంమీద ఎంతలేదన్నా భాగల్పూరుజిల్లాలో కనీసం 168 మందయినా కలరా వల్ల చనిపోయివుంటారని అధికార వార్తవెల్లడి చేసిందట. అయితే మరిక అనధికారవార్త ఎంతుంటుందో.

*

బెంగుళూరు వారుతిసేవానగర్‌లో 22 ఏళ్ళ కమల అనే ఆమె తన నాలుగు నెలల పసిగుడ్డును తన ఒళ్లో కట్టుకుని నూతిలోదూకి, ఆత్మహత్య చేసుకున్నదట. ఆమెతోపాటు ఆపసిపిల్ల కూడా చనిపోయిందట. ఈ ఘోరచర్యకు కారణం ఏమిటో తెలలేదు. ●


వివా
రెండు విధములుగా ఆరోగ్యమును కలిగించే పానీయము
పగలంతా ఎంతో శక్తి...
రాత్రంతా సుఖమైన విశ్రాంతి
వివా త్రాగండి—వేడిగా లేక చల్లగా, నీళ్ళలో లేక పాలలో.
మాల్ట్, గోధుమ మరియు ప్రోటీనులతో పుష్టివంతముగా
చేయబడినదే వివా. అది స్నాయువులను బలపరుస్తుంది,
నరములకు ఉపశమనమును కలిగిస్తుంది, కండరములకు
సేదదేరుస్తుంది.
ప్రొద్దున్న వివా త్రాగితే రోజంతా ఉత్సాహముగా ఉంటారు!
రాత్రి వివా త్రాగితే గాఢముగా నిద్రపడుతుంది!
వివా సులభముగా జీర్ణమవుతుంది. అది రోగులకు, రోగము
నుండి కోలుకొంటున్న వారికి ప్రత్యేకముగా సిఫార్సు
చేయబడినది.
రుచిగా ఉంటుంది కమ్మగా—
జీర్ణమవుతుంది త్వరగా!
VIVA
The Double-Action Health Drink
FORTIFIES YOU FOR THE DAY
RELAXES YOU FOR THE NIGHT
భారతదేశములో తయారుచేయువారు:
జగత్జిత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
హోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
వాల్టాస్ లిమిటెడ్
Shilpi J.I. 39-71 Tel.

కె. ఎస్. ఆర్, నరసారావుపేట

సాహిత్య ప్రయోజనంలేని మీ రచనలు ఈ తెలుగుదేశానికి వద్దండి.'

మీరే తెలుగుదేశమా! హతోస్మి!! అంత గర్వం పనికిరాదు బ్రదర్. మీకు ప్రయోజనం కనిపించని రచనలు చదవడం మానేయండి. నేను చదవమని బలవంతం పెట్టడంలేదే!

పి. పి, విశాఖపట్నం

[illegible] సమాధానమూ అనకి

ప్రశ్నోత్తరం

....కె. రామలక్ష్మి....

నాయకంగా మనస్సుకి ఒక సంతోషం కూర్చేలాగున ఉన్నార్రు.

కృతజ్ఞురాలిని సార్. కొండంత ధైర్యం యిలాంటి ఒక ప్రోత్సాహపు లేఖ.

రామకృష్ణ, వైజాగ్

సంసారం సంతోషంగా గడపాలంటే ఉద్యోగం చేస్తూ డబ్బు సంపాదించి యిచ్చే అమ్మాయిని పెళ్ళిచేసుకోవాలా? పెద్ద కట్నంతెచ్చి యింటిపనులు చూసుకొనే అమ్మాయిని పెళ్ళిచేసుకొంటే మంచిదా?

కట్నం + ఉద్యోగం ఉన్న అమ్మాయిని మీ తల్లిదండ్రులకు చెప్పి వెతకమనండి. వచ్చినట్టు ఉద్యోగం చేస్తూ, యింటి పనులు చేస్తూ మిమ్మల్ని సంసారంలో సంతోషపెడుతూ పడివుంటుంది. మీ రావిడగారి గురించి ఏం పట్టించుకోనక్కర లేదు. హాయికదా?

ఏ. ఎస్. సిహెచ్, మైసూరు

కవితారంగంలో కూడా ముత్తాతల్లాగా బయలుదేరడం దౌర్భాగ్యం కాదంటారా?

ఈ దౌర్భాగ్యం యిప్పుడు కొత్తగా వచ్చింది కాదండీ, ఎప్పుడూ ఉన్నదే.

పి. యు. ఆర్, శ్రీహరిపురం

చేతులకు గాజులు లేకుండా నుదుట బొట్టులేకుండా బాబ్డ్ హెయిర్ బొమ్మలు అందాల పంపకాల్ గూర్చి నాటి ఔన్నత్యం గూర్చి పత్రికలు రాయడం ఏం బావుంది చెప్పండి?

ఎవరబ్బా ఆ బొమ్మ? నేం చూడలేదే!

శర్మ, నెల్లూరు

అరుంధతిగారి గెడ్డపు వ్రత మేమిటి?

అందము.

ఎస్. ఆర్, మిర్యాలగూడ

దేశంలో నానాటికీ పెరిగిపోతున్న దారిద్ర్యం, నిరుద్యోగం గురించి మీ అభిప్రాయం? ఇందుకు కారకు లెవ్వరు?

క్షమించాలి. నేను మటుకు కాదు. ఎందుకంటారా? నే చేయ కల్గిన పని అయివుండీ, యింకో మనిషికి సహాయం అని పని మనిషిని పెట్టుకున్నాను!

కె. ఎస్, విజయనగరం

ఈ అనేకతవక ప్రశ్నలకే సమాధానాలిచ్చేకంటే పత్రికకి ఏదైనా మంచి సీరియల్ రాయకూడదా ఇక్కయ్యా?

అందరూ అన్నప్పుడెలా, సీరియల్సు రాయలేరు సావిత్రి.

ఎన్. డి. ఆర్, గంట్యాడ

దేవుడు మానవునకు రేపు ఏమి జరుగును అనేది తెలియనీయకపోవుటకు కారణం చెప్పెదరూ?

ఏమీలేదు. రేపటి పని కూడా ఈ రోజే చేసేస్తే, బోరుకొడుతుంది జీవితం అని అయి యుంటుంది.

కె. ఎస్. ఆర్, గుడివాడ

డిగ్రీలు చదివేది చాలామంది తమ పేరు చివర పెట్టుకుందుకే కదా? మీ రెందుకు పెట్టుకోరు?

పోదురూ. బి. ఏ. కూడా ఒక డిగ్రీ అని మురిసిపోయే రోజులా యివి!!

బి. జి. ఎస్, ఖాదరాబాదు


భారతదేశము యింకా యిరవై ఏండ్లకు ఎలా వుండునో చెప్పగలరా?

వర్ణాశ్రమ ధర్మాల్ని తిరిగి ఏర్పడి— [illegible] తిరోగమనం ప్రారంభం అవుతుంది. లేదా— మనం కూడా అటు హిప్పీలలోనో యిటు [illegible]లతోనో కలిసిపోవాలని తాపత్రయ పడుతూ వుంటాం. మన ప్రభుత్వం పూర్తిగా ఎడంవైపు పోవడంచే సర్వతంత్ర స్వతంత్ర రాజ్యం పేరుండదు— యింకా..

కె. సిహెచ్. ఆర్, నరగం

మానవ జీవితంలో ముఖ్యంగా కోరుకొనేదేమిటి?

ప్రశాంతంగా జీవితవాహిని సాగాలని.



ముఖ్యమైన డాక్యుమెంటుకోసం బీరువాలూ, పెట్టెలూ అన్నీ గాలిస్తున్నా. లాజర్నల్‌లోంచి చిన్న ఫోటో క్రిందపడింది.

అది చూడగానే షాక్ తిన్నవాడిలా విశ్చేష్టుడనై పోయాను.

అది కమల ఫోటో.

అయిదు సంవత్సరాల క్రితం ఎవరికీ చెప్పకుండా అకస్మాత్తుగా మాయమైన— అమాయకురాలూ, అపూర్వ సౌందర్యవతీ, అయిన కమల కొద్ది నిముషాలు నాముందు ప్రత్యక్షమైంది.

* * *

సరిగ్గా తొమ్మిదేండ్ల క్రితం — ఒకనాడు ఉదయం నేను ఆఫీసు కాగితాలు రాసుకుంటూ వుంటే — 'టకటకా' సాని స్లిప్పర్సు చప్పుడు చేసుకుంటూ వచ్చిందొక పదునేనిమిదేండ్ల జవ్వని.

అప్రయత్నంగా ఆమెకేసి చూశాను.

'నమస్తే' అని చేతులు జోడించి చిరునవ్వుతో నమస్కరించింది.

నేనూ నవ్వుతూ నమస్కారం అందుకొని, కుర్చీచూపించి కూర్చోమన్నా.

సన్నగా బక్కపల్చగా నాజూగ్గా వుంది. పండిన మొగలిపువ్వు రంగుగల వర్చస్సు— అందమైన కోలమొఖం — ఉంగరాలు తిరిగిన కురులుగల పెద్ద తలకట్టు — సంపెంగ పువ్వులాంటి నాసిక — నవ్వితే సొట్టలుపడే బుగ్గలు — ముత్యాల్లా మెరిసే పలువరుస — ఆమెను ఎన్నిసార్లు చూసినా ఇంకా చూడాలనిపిస్తుంది.

'ఏమమ్మా? మీకు ఏమికావాలి?' అని అడిగా.

ఆమె మీననేత్ర లను ఆడిస్తూ —

అన్నయ్యగారూ! నేను ఇక్కడ గరల్స్ హైస్కూలులో సెకండరీ గ్రేడు టీచరుగా జాయిన్ అయినాను. నాకు ఒక రూము కావాలి అంది.

'రూమెందుకమ్మా! ఒక్కదానవూ వుంటావా! చిల్లపిల్లవు. మీవాళ్ళ నెవరినైనా సాయం తెచ్చుకోరాదూ!

ఆమె ఒక నిట్టూర్పు విడచి — నాకు సాయం వచ్చేవారెవరూ లేరు అన్నగారూ! అమ్మ చిన్నప్పుడే పోయింది. నాన్న రెండోపెళ్లి చేసుకున్నాడు. నా చదువు పూర్తి అయేదాకా ఆమెతో ఎంతో శ్రద్ధవహించేను. కట్నం యిచ్చి పెళ్లి చేయ్యడానికి ఆమె అంగీకరించక పోవటంతో — నా పొట్ట నేను పోసుకోవల్సి వచ్చింది.

'మీ అమ్మతరపు వారు ఎవరూ లేరా?'

మా అమ్మతరుపు వారు ఎవరూ లేరు. మా అమ్మ వాళ్ళనాన్నకు ఒక్కతే కూతురు. ఉన్న ఆస్తంతా మా అమ్మకే వచ్చింది. అది మా నాన్న చేతిలోకి వచ్చింది. చూడండి అన్నగారూ! ఈ కాలంలో చుట్టాల కంటే స్నేహితులే అప్తులు. నాకు ఊరూ వూరు క్రొత్త. మంచిచెడ్డలు తెలియని వయస్సు — ఏదో మీ యింట్లో ఒకచిన్న గదియిస్తే — మీ అమ్మాయిలా వుంటాను.' అంది ఆశగా చూస్తూ.

అప్పుడే కాఫీతెచ్చి టేబిలుమీద పెట్టి

క్రొత్తగా వచ్చిన అమ్మాయికేసి వింతగా చూస్తూ నిలబడి పోయింది మా ఆవిడ.

'విమలా యీ అమ్మాయి క్కూడా ఒక కప్పు కాఫీ తెచ్చిపెట్టు' అన్నా.

'నేను యిప్పుడే త్రాగి వచ్చా'నంది.

కాని మెరుపులా చేతిలో కప్పుతో ప్రత్యక్షమైంది విమల — మొహమాట పడుతూనే కాఫీతాగింది ఆమె.

విమలనుకూడా ఒకకుర్చీలో కూర్చో మన్నా, ఆ అమ్మాయి చరిత్రంతా చెప్పాను.

'మనకున్నవే నాలుగుగదులు—అందులో ఒకటిపోతే — మాకు డుగదులూ సర్దుకోటం కష్టం...చుట్టం పక్కం వస్తే పడుకోటానికి యిబ్బంది అవుతుంది.' అంది సన్నాయి నొక్కులతో విమల.

'చూడండి వదినగారూ!' నాకు పేరుకు గదిగాని నాకు సామాను ఏదీలేదు ఒక్క పెట్టే బెడ్డింగు మాత్రమే! వంట మాత్రం డాబ్రో ఏ చావడిలోనైనా కుంపటి మీద వండుకుంటాను. మీకు నావలన ఏ ఇబ్బందిరాదు. మీ యిద్దరు పార్వతీ పరమేశ్వరులలా వున్నారు. మీ అండనుంటే —నాకేభయమూ లేదని నాహృదయం చెబుతోంది. దయచేసి కాదనకండి' అంది ప్రాధేయ పూర్వకంగా.

'విమలా! ఆ అమ్మాయి చూస్తే చాల అమాయకురాలూ. మంచిదానిలా కనిపిస్తోంది. ఇంట్లో నువ్వూ, నేనూ తప్ప ఎవ్వరూ లేరు. చుట్టాలు ఏ ఏడాదికో, అర్నెల్లకోవచ్చి రెండురోజులు వుండిపోతారు. వారి రాకవల్ల ఏ యిబ్బందీ వుండదు. పాపం ఆమె అంతగా ప్రాధేయపడుతుందీ కాదనకు' అన్నా.

ఆ అమ్మాయి రెప్పలు ఎత్తకుండా ఆత్రుతతో — విమల ఏమంటుందో యని ఆశతో చూసోంది.

మా ఆవిడ ముఖం వికసింపజేస్తూ — 'ఇలాగో యిద్దరం సర్దుకుందాం. ఇవాళ బలమి మంచిరోజు — సాయంత్రంలోగా సామాను తీసుకొని రా! అయితే నీపే రేమిటో చెప్పావు కావు' అంది.

ఆ యమ్మాయి మొహం ఆనందంతో వెలిగిపోయింది. విమల రెండుచేతులూ పట్టుకొని — మీరెంతమంచివారండి వదినెగారూ! రెండు రోజులనుండీ రూములు — ఎక్కేగుమ్మం దిగేగుమ్మం—

వికసించని కమలం

లేవరూ లేదంటారు. ఈ వుద్యోగం వదులుకుందామన్నంత నిరాశ కలిగింది—కాని అన్నగార్ని, మిమ్మల్ని చూడగానే—నా ఆశ చిగురించింది. దానికి తగినట్లు మీరు ఆదరంతో ఆశ్రయమివ్వటం నా పూర్వజన్మ సుకృతం. నా పేరు కమల' అంటూ ఆనందభాష్పాలు రాల్చింది.

కమల ఆ రోజు సాయంత్రమే రిక్షాలో పెట్టే, బెడ్డింగు పెట్టుకొని వచ్చి దిగింది. ఒక గది శుభ్రంచేసి కమల కిచ్చింది మా ఆవిడ.

అక్షరమాల

అల్పుడనైన నేను—ఆరాధింతేను నిన్ను.
ఇంగితముతో నీవు—ఈక్షింపుము నన్ను.
ఉపాసించక నిన్ను— ఊరుకొందునే గాని
ఋత్విజులలో నెల — ౠపులేనివాడనౌదు
ఎందువలన నీవు—ఏమి పలుకకుందువు.
ఐనవారు ఎందరున్న— ఒదులుకోలేను నిన్ను
వోటు నే నెన్నుకొని — ఔనని అనుకున్నా
అందరానివాడ— అః అః నీవె గొప్ప.
కండకావరములేదు నాకు—ఖలుడను కానునేను
గంగాధరుని మించిన— ఘనుడవును నీవె
ఙ తోత్రాయగల — చతురతుడనుగాను
ఛందసుడమాత్రమే
జగమంతయు నీవు— ఝళిపించుచున్నావు
జ్ఞానము కలదా నాకు జగదీశా!
టక్కరివాడవునీవె — ఠక్కురుడవును నీవె
(ఠేలుపు)
డబ్బాలుతోన—ఢంకా విన్నంతనె
ఎదురు బెదురులేక నిలచేను నేను
తనయుడగునేను— థకథిం మని ఆడగ
దక్షుడగునీవు— ధగధగమని మెరవ
నమస్కారములనైతి.
పదములుకూర్చగలేను—ఫలితముఆశించగలేను
బంధవులు తెంచుకొనట్టి—భక్తుడను నేను
మధురానగరవాస— యుందున్నావు ఈశ
రక్షకుడవు నీవె— లక్ష్మీ వల్లభ
వంటరివాడనునేను—శంకింపకు మునన్ను
షష్టిపూర్తి జరిగిపోయె నాకు
సరస్వతి నీస్మైన—హాటము చేయుటలేదు.
ళకారము లేకున్న—క్షమియింపుము నన్ను.

—కృతజ్ఞతలతో
శ్రీమతి సరస్వతీగిరికి
—జటావల్లభుల దుర్గ

కమల మంచి చలాకైన పిల్ల: ఉదయం అయిదు గంటలకే లేచి కాలకృత్యాలు తీర్చుకొని, తల దువ్వుకొని తెల్లని చీరా జాకెట్టూ కట్టుకొని, అప్పుడే విడిచిన కమలంలా వుండేది.

మా ఇంటికి వచ్చిన వారం రోజుల్లోనే —మా విమలతో అన్యోన్యంగా మెలగుతూ —ఆమెకు యింటి పనుల్లో సాయం చేస్తూ —ఆమె అనురాగాన్ని అపారంగా చూరగొంది.

ఆమె కాఫీ వేరే కాచుకోటానికి నతరాం అంగీకరించకుండా మా యింట్లోనే కాఫీ త్రాగేట్లు చేసింది విమల. ఆమె యింతకీ అంగీకరించకపోవటంతో – భోజనం మాత్రం వండుకొని ప్రత్యేకంగా తినేది. అన్నం వండేది. మిగతా ఆదరవులన్నీ మా యింట్లోనే.

కమల తెలివితేటలు గలదీ, సౌమ్యురాలూ బడినుండీ యింటికి రాగానే—ఏదో ఒక పుస్తకం తీసుకొని చదువుకునేది. ఆమె కంఠం చాల శ్రావ్యమైనది.

భారత, భాగవత, రామాయణ గ్రంథాల లోని పద్యాలు వింతో రమ్యంగా, మధురంగా చదివేది. విపరీత పెత్తనాలు చేయకుండా—విమలతోనే కాలక్షేపం చేస్తుండేది. ఇరుగుపొరుగు అమ్మలక్కలకిది విడూరంగానూ, అమాయగనూ ఉండేది.

* * *

ఇలా రెండు సంవత్సరాలు గడచి పోయాయి. నిజంగా కమల నా సొంత చెల్లెలికంటే అభిమానంగా, ఆప్యాయంగా మెలిగేది.

రెండేళ్ళలో మా కొక పాపాయి పుట్టటం—దాని పోషణ భారమంతా కమల వహించటం—ఆ పాపకు ఆమెకు వీడని బంధం ఏర్పడటం జరిగింది.

అనుకోకుండా నా తమ్ముడు కాలేజీ చదువుకని ఊడిపడ్డాడు. అతనికి తప్పనిసరిగా ఒక గది కావాలి. పాపం పుస్తకాలు —దాని ఉయ్యాలలు ఇటు పాటలతో యిల్లు చాలటంలేదు. అందుచేత తప్పనిసరిగా కమలను యింకొక యింటికి మారమని చెప్పాల్సి వచ్చింది. నువ్వంటే నువ్వని ఆమెకా సంగతి చెప్పలేకపోయాము. చివరకు తెగించి—నేనే దిగులుతో బాధపడుతూ ఆమెకా సంగతి చెప్పాను.

పాపం! పిడి నెత్తిమీద చలిపిడుగు పడి నట్లయింది. బొమ్మలా నిలబడిపోయింది కొద్ది నిముషాలు, విమలను కౌగలించుకొని చిన్నపిల్లలా ఏడ్చింది. ఈ యిల్లు వదిలి పెడితే తన జీవితం దుర్భరమౌతుందని తనకు ఏదో కీడు మూడుతుందని హృదయం చెబుతోందని ఏడ్చింది.

ఆమెకు పరిస్థితులన్నీ విశదపర్చాం. ఆమె మానుండి దూరమౌతున్నందుకు మేమెంత బాధపడుతున్నామో వెల్లడించాం. మాకు దగ్గరలోనే ఒక పోర్షను చూచుకుంటే — రోజూ రాకపోకలకు ఆటంకం వుండదని నచ్చచెప్పాం.

చివరకు విమలా కమలా కలిపి రెండు వీధుల అవతలనున్న ప్లీడరుగారింట్లో ఒక గది బాడుగకు కుదిర్చారు. పాపం! వెళ్ళలేక వెళ్ళలేక — బలికివెళ్ళే మేకపోతులా వెళ్ళింది. ఆనాటి దృశ్యం ఇప్పటికీ నా కళ్ళలో మెదలుతోంది.

* * *

కమల కాపురం వేరైనా ఉదయం సాయంత్రం మా యింటికివచ్చి మా పాపను ఆడించిపోతుండేది. పండగలన్నీ మా యింట్లోనే గడిపేది.

ప్లీడరుగారు మంచి ఆస్తిపరులు. ఆయనకు నలభై ఏళ్ళుంటాయి. ధృఢకాయుడు. భార్య కొంచెం స్థూలమైనా అందంగానే

వికసించని కమలం

వుంటుంది. ఇద్దరు మగపిల్లలూ, నలుగురాడపిల్లలు. ప్లీడరుగారి పెళ్ళాం కమలతో చాల జోస్తీగా వుండేదని విమల చెప్పేది.


ఆరు నెలల తరువాత కమల రాకపోకలు కూడా సన్నగిల్లాయి. మునుపు రెండు పూటలా వచ్చేది ఇప్పుడు రోజువిడిచి రోజు ఒకసారి పాపకోసం వచ్చిపోతుండేది.

నెలరోజులనుండి కమలజాడ తెలియటం లేదు. విల్లుండి పాపాయి పుట్టినరోజు పండగని కమలను పిలవటానికి ప్లీడరుగారింటికి వెళ్ళింది విమల. కమల రెండు నెలలు సెలవుపెట్టి—ఆరోగ్యం బాగాలేదని ఏదోవూరు వెళ్ళి వారంరోజులైందని తెలుసుకొని నిరాశతో యింటికి వచ్చింది, విమల.

నెలరోజులైన తరువాత – ఒకనాడు నేను ఏదోకథను తీవ్రంగా వ్రాస్తుండగా పోస్టుబంట్రోతు ఒకకవరు తెచ్చి యిచ్చాడు. ఆత్రంగా కవరు చింపగనే కమల రాసిన లేఖ కనపించింది.

'ప్రియమైన అన్నయ్యా !

ఈ వుత్తరం మీకు వ్రాసి మీ మనస్సు నొప్పించకూడదని యిన్నాళ్ళూ జాప్యం చేశాను. కాని నేను ఇది నీకు తప్పనిసరిగా వ్రాస్తున్నాను. అలా నీకు వ్రాయకపోతే నీకు ద్రోహం చేసినదాననౌతానని నమ్మకం.



విధి లిఖితం తప్పింప నెవరి తరం. జీవితంలో కన్న తల్లిని కోల్పోయి—సవతి తల్లి నిరాదరణలో కృంగి కృశించిన యీ కమలాన్ని మీ దంపతుల అపూర్వానురాగముచే వికశింప జేశారు. మీ యిద్దరి అండలో ఈ అమాయకురాలు ప్రపంచంలోని మంచి చెడులను గుర్తించక —ప్రపంచమంతా మీ లాంటి అనురాగహృదయులే వుంటారని భావించి మోసపోయింది.

ఏనాడైతే మీ అండనుండి నన్ను విడిపించారో ఆనాడే నా జీవితానందం నశించింది. నా జీవితనౌక తుఫానులో చిక్కుకుంది. అందుకే పెద్దలు సత్సంగం కావాలనీ, సహవాసదోషంవలన అనేక ఆపదలొస్తాయనీ యనుట నాపట్ల నిజమైంది.

ఏ దుష్ట ఘడియల్లో మీ యిల్లు విడిచానో అప్పటినుంచి శనిదేవత నా నెత్తికెక్కి తాండవమాడుతోంది. ప్లీడరుగారి భార్య మంచిదే. పిలలం - నన్ను అక్కా అక్కా అంటూ ఎంతో ఆప్యాయంగా వుండేవారు. కాని వారి తరహా వేరు.

ప్లీడరుగారి భార్యకూ నాకూ చనువెక్కువ. నాకు పుస్తకాల పిచ్చి ఎక్కువగా వుండేది. ఆమె చాలా పత్రికలు తెప్పించేది. ఆమె కొనే పత్రికల్లో ఎక్కువభాగం సెక్సును గురించి వ్రాసిన వ్యాసాలూ, కథలూ వుండేవి.

మొట్టమొదట నేను ఆ పుస్తకాలు చూచి ఛీదరించుకొని, సంసార స్త్రీలు అలాంటి పుస్తకాలు చదవకూడదని ఆమెతో వాదించేదాన్ని.

ఆమె చిరునవ్వుతో — 'పిచ్చిపిల్లా, పూర్వం ప్రబంధాల్లో వర్ణించిన శృంగారఘట్టాలే నేడు యీ పత్రికల్లో వ్రాస్తున్నారు. కథలు చదవంగానే మనిషి పాడైపోవాలని లేకుండుంది. పాశ్చాత్య దేశాల్లో సెక్సు గురించి ప్రతివారూ తప్పకుండా తెలుసుకోవాలంటారు. అలా తెలుసుకున్నపుడే స్త్రీ పురుషులు జాగరూకతతో వుండవచ్చు. అయినా ఏదీ చూడకుండా అపోహ పడకూడదంటూ ఒక చిన్నపుస్తకం చదవమని బలవంతం చేశారు.

అది చదివాను. అందు స్త్రీ పురుష అవయవ నిర్మాణము, భేదములు, స్త్రీ పురుషులు అన్యోన్యంగా వుండాలంటే ఏం చేయాలో మొదలగు విషయములు, ఆరోగ్య

సూత్రాలలో నిండివుంది. అది చదివాక అది మంచి పుస్తకమే యనిపించింది.

ప్లీడరుగారింట్లో నాకు బాగా చనువేర్పడింది. రాత్రిభాగంలో ప్లీడరుగారూ, వారి భార్యా, నేనూ కలిసి పేకాట, చదరంగం ఆడుకుంటూ వుండేవాళ్ళం. ఆయన నేనంటే ఎంతో అభిమానంగా వుండేవారు.

ఒకరోజు అప్పుడే స్కూలునుంచి వచ్చాను. టేబిలుమీద అప్పుడే వచ్చిన శృంగార మాస పత్రిక వుంది. ఏమీ తోచకపోవటంతో — ఆ పత్రిక తీసుకొని నా గదిలోనికి వెళ్ళి ఎవరైనా చూస్తారనే భయంతో — తలుపులు బిగించా.

పుస్తకంలోని పేజీలు తిరగేస్తుంటే— అక్కడకూడా స్త్రీ పురుషుల దిగంబర చిత్రాలూ స్త్రీ పురుషులు ఒకరినొకరు కౌగిలించుకొని చుంబించు కొంటున్న దృశ్యాలూ చూడగానే ఒళ్ళు జలదరించింది.

అలాంటి దృశ్యం చూట్టం తప్పని పుస్తకం అవతల పెట్టేనే కాని ఏమీ తోచటంలేదు. మనస్సు నిర్మలంగా దృఢంగా వుంటే అలాంటి దృశ్యాలు చూచినా ప్రమాదం లేదనిపించింది.

అందులో మొదటి కథ చదివా,

అది అంతా శుద్ధ బూతుమయం. స్త్రీ పురుషుల ప్రేమ కలాపాలూ, కామ క్రీడలూ వర్ణించాడు.

సిగ్గుతో మొహం కందిపోయింది.

శరీరం ఉద్రేకంతో వేడెక్కింది.

హృదయం గట్టిగా మందలించగానే ఆ పుస్తకాన్ని ఎవరూ చూడకుండా బల్లమీద పెట్టేశా.

కాని అనాటనుంచి నా మనస్సు నిలకడపోయింది. ఎంతో పట్టుదలగా భారత భాగవతాలు చదువుతున్నాయి. కాని మనస్సు చంచలమయ్యేది. భాగవతంలోని పేజీలలో బూతుబొమ్మలు కనిపించేవి, చివరకు నా దురదృష్టంవలన నేను దుర్బలురాలనై — దొంగతనంగా — అలాంటి పుస్తకాలను ఎవరూ చూడకుండా చదివి—తాత్కాలికోద్రేకానికి బానిస నౌతుండేదాన్ని.

ప్లీడరుగారి కుటుంబమంతా పెండ్లికి వెళ్ళిపోయారు. ఇల్లంతా నా స్వాధీనంలో వుంది. ఇహ స్వేచ్ఛగా పాత, కొత్త శృంగార పుస్తకాలన్నింటినీ దీక్షగా చదువుతుండేదాన్ని.

ఆరోజు ఆదివారం. బడిలేదు. సాయం త్రం సోఫాలో ఏడుకోని — ఎవరూ లేరనే

ధైర్యంతో శృంగార పత్రికను చదువుతున్నాను. అందులోని ఘట్టాలను చదువుతుండగా నా శరీరమంతా వేడెక్కిపోయింది. రక్తమంతా మెదడులో జేరుకొని మోహం జేవురించింది. ఆ సమయంలో ఎవరితోనన్నా కామదాహాన్ని తీర్చుకోవాలని ఆరాటపడుతున్నా.

ఎప్పుడొచ్చారో తెలియదు. ప్లీడరుగారు నా పరిస్థితిని గ్రహించారు. ఆయినా ఉద్రేకానికి లోనైనట్లున్నారు.

'కమలా! పుస్తకాల్లో చదివి సంతోషిస్తే లాభమేముంది. క్రియానుభవంలోనే

వికసించని కమలం

స్వర్గముంది' అంటూ నన్ను బలవంతంగా తన బాహువుల్లో యిరికించుకొని ముందుతూన్న నా పెదవులమీద గట్టిగా ముద్దు పెట్టుకొన్నారు. వాని కబంధ హస్తాల్నోంచి విడివడడానికి ఎంతో ప్రయత్నించా —

పుస్తకం చదవటంలో కలిగిన ఉద్రేకం నాశనానికి దారితీసింది.

ఆ క్షణిక సుఖాన్ని అనుభవించిన తరువాత నిజాన్ని తెలుసుకొని — నిండు జీవితాన్ని నాశనం చేసుకున్నందుకు కుప్పలా కూలిపోయి విలపించా. ప్లీడరుగారు తన తప్పిదాన్ని గ్రహించి విచారపడ్డారు.

ఆ రోజునుంచే — నా ఆశలు, ఆశయాలూ, భావిజీవితం అంతా నాశనమైపోయింది. స్త్రీకి పవిత్రమైన మానాన్ని కోల్పోయినాను. ఆరోజు నుంచి స్కూలు నుంచి రాగానే ఎవరితోనూ మాట్లాడకుండా తలుపులు మూసుకొని వెర్రిదానిలా ఏడ్చేదాన్ని.

* *

ఒక రాత్రి గాఢ నిద్రలోనుండగా ఎవరో నన్ను తన బాహువుల్లో బంధించటం చూచి ఉలిక్కిపడి లేచాను. ప్లీడరుగారు నన్ను ఆక్రమించుకొన్నారు. నేను భయంలో కంపిస్తూ 'బాబుగారూ' ఏదో పొరపాటన జరుగరాని పని జరిగిపోయింది. దానివలన నా జీవితం నాశనమైంది. ఇప్పుడు మరల నన్నా పాపకూపంలోనికి దించకండి. పెండ్లి కాని కన్యకు గర్భం వచ్చిందంటే లోకంలో నేను జీవించలేను. మీ కాళ్ళు పట్టుకుంటానని బ్రతిమాలాను.

'కమలా! నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను, నీవు ఎలాగూ నా వల్ల భంగపడ్డావు. నిన్ను ఆదుకునే భారం నాది. నీవు భయపడనవసరం లేదు. మన కలయిక వలన నీకు పిల్లలు పుట్టరు. నేను ఆరు నెలల క్రిందటే పిల్లలు పుట్టకుండా ఆపరేషను చేయించుకున్నాను. అంటూ బుజ్జగించి — నా అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని నన్ను లొంగదీసుకున్నారు.

* * *

ఎవరికీ తెలియకుండా మేము తరుచు కలుసుకుంటూ వుండేవాళ్ళం. ఇలా ఆరు నెలలు గడిచిపోయాయి. నా వొంట్లో సుస్తీగా ఉన్నదని లేడీడాక్టరు వద్దకు వెడితే మూడోనెల గర్భిణియని తేలింది.

పిడుగు నెత్తిమీద పడినట్లయింది.

అన్నయ్యా! ఏనాడు నువ్వు నీ ఇంటి నుండి నన్ను తరిమివేశావో — ఆనాడే నేను దిక్కులేని అనాధనైనాను. తీరని నా వేదనలో, దుఃఖంలో వచ్చి ఆ సంగతి ప్లీడరుగారితో చెప్పాను. ఆయన ముందు నమ్మలేక పోయారు. తను ఆపరేషను చేయుంచుకున్నానని ... డాక్టర్లు ఏదో పొరపాటు చేశారు. చివరకు ఆయన నన్ను ఓదార్చి, ఒప్పించుకొని — నేను రెండు నెలలు సెలవు పెడితే, దూరంలోని పట్టణంలో ఆపరేషను చేయించి, ఈ రహస్యం మనోడు కంటబ

రసవర్గాలూ - గుణాలూ:

శొంఠి

పురిటాళ్ళకు శొంఠిగుండను పథ్యంగా ఆలతరాల నుంచీ మనవాళ్ళు వాడుతున్నారు. పురిటాళ్ళకే కాక ఎవ్వరికైనా వాడొచ్చు!

శొంఠి కషాయం శరీరానికి బలాన్ని చేకూర్చి వీర్యవృద్ధి గావిస్తుంది. జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. కళ్ళకు తేజస్సునిస్తుంది. జ్ఞాపకశక్తి వృద్ధి పొందిస్తుంది.

అరుచి, వర్ధి, శ్లేష్మం, అగ్నిమాంద్యం, అజీర్ణం, వాతం, కఫవాతం, కడుపునొప్పి, జ్వరం, మలబద్ధం, కడుపుబ్బు, పీనస, ఉదరం, శ్వాస, కాస, మూలవ్యాధి, అన్ని రోగాలు, పాండువు, గ్రహణి, కడుపులోని బల్ల, శ్లీపద మనే ఏనుగుకాలు రోగం, కడుపులోని క్రిములు వీనిని హరిస్తుంది. విరేచనం గావిస్తుంది. ఆమవాతం రాకుండా ఆపుతుంది. చూర్ణపు మోతాదు 1/8 వ వంతు తులం మొదలు ½ తులం వరకు, రసం మోతాదు రెండు, మొదలు నాల్గు తులాల వరకు వయస్సుని బట్టి యివ్వనగును.

తలనొప్పి, పార్శ్వపునొప్పి ఉన్నట్లయితే శొంఠి గంధాన్ని కణతలకు పట్టువెయ్యండి. నయమవుతుంది.

వాత నొప్పులు గాని, మహావాత నొప్పులు గాని ఉన్నట్లయితే శొంఠిని స్పిరిట్‌లో నూరి పట్టు వెయ్యండి. లేదా శొంఠి గంధంలో కొద్దిగా నల్లమందు కలిపి నొప్పిగల చోట దట్టంగా పట్టించి నిప్పు సెగతో కాచండి. పై నొప్పులు తగ్గుతాయి.

దగ్గు, శ్లేష్మం, ఎక్కిళ్ళు, గొంతుక నొప్పి వున్నట్లయితే శొంఠిని ఉన్నద్రావణంలో అరగంట సేపు నానబెట్టి—ఆ శొంఠిని నిప్పుల పైన కొద్దిగా కాల్చి— పైన పై పొరను శుభ్రమైన చాకుతో గీకివేసి మెత్తగా చూర్ణం చేసి— ఆ చూర్ణాన్ని తగు మోతాదులో ఒకటి మొదలు నాల్గు చిన్నచెంచాల ఎత్తు వరకు దినమునకు రెండు మూడు సార్లు పుచ్చుకుంటే పై బాధలు తగ్గుతాయి.

కొంచెం శొంఠిని తీసుకొని, పదిపన్నెండు గంటల సేపు మంచి ఆవు మజ్జిగలో నాన బెట్టి— ఆ మజ్జిగతోనే ఆశొంఠిని మెత్తగా నూరి— సుమారు కుంకుడు గింజంత లేసి చొప్పున ఉదయం సాయంత్రం మూడు నాల్గు దినాలు పుచ్చుకున్నట్లయితే గ్రహణి, రక్తగ్రహణి కడుతుంది. లేదా వేడి అన్నం మీద నాలుగైదు చిన్నాల శొంఠి చూర్ణాన్ని వేసి దాని పైన సుమారు తులమెత్తు బాగా మరగిన నెయ్యివేసి ప్రథమకబళంతో పుచ్చుకుంటే గ్రహణి రక్తగ్రహణి కడతాయి.

శొంఠి, సోపు వేరు వేరుగా చూర్ణించి— సమభాగాలుగా కలిపి—ఆ చూర్ణాన్ని తగు మోతాదులో 1/8 (తులం మొదలు ¼ తులం వరకు) మూడు పూటలా మూడు నాల్గు దినాలు పుచ్చుకున్నట్లయితే నీళ్ళ విరేచనాలు కడతాయి. లేదా చిక్కగా తీసిన సొంటి గంధంలో తగు మాత్రం నల్లమందు కలిపి ఆ గంధాన్ని యినుపగరిటెలో ఉడికించి, సెనగగింజంత లేసి మాత్రలు చేసి— పూటకొక మాత్ర చొప్పున మూడు పూటలా పుచ్చుకుంటే నీళ్ళ విరేచనాలు కడతాయి.

శొంఠిని ఆవు పెరుగుతో నూరి— ఆ గంధాన్ని పెరుగులో కలుపుకొని త్రాగిన తుమ్మెదకాటు బాధ నివృత్తవుతుంది!

శొంఠి అధికంగా తింటే బాగా వేడి చేస్తుంది. గొంతుక బొంగురుపోతుంది.

దీని యొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. చందనము 2. పంచదార 3. పాలు.

సేకరణ: ఆకుండి నారాయణమూర్తి

తాళికట్టించుకొని చెప్పి నన్ను గాక్కడకు తెచ్చారు.

అన్నయ్యా!

చదువుకునే రోజుల్లో ఎన్నో ఊహాలతో గాలిమేడలు కట్టేదాన్ని — రాజకుమారుడి లాంటివాణ్ణి పెళ్ళాడి, దివ్యహర్మ్యంలో వర్ణసుఖాలను అనుభవించాలని ఎన్నో ఆనందాన్ని అనుభవించేదాన్ని. అన్నా! నీ సాన్నిధ్యంలో, నీ అండలో వుంటే ఆ కలలన్నీ నిజమయ్యేవేమో.

కాని క్రూరవిధి నన్ను నీ నీడలోనుంచి తొలగించి — నిర్దాక్షిణ్యంగా, నన్ను క్రూరాతి క్రూరంగా శిక్షించింది.

ప్రపంచంలోని తెల్లవన్నీ పాలని నమ్మిన అమాయకురాలిని దైవం ఎంత క్రూరంగా శిక్షించాడో!

ఆ పాతసాహిత్యం ఎందుకు చదవాలి?

తాత్కాలిక ఉద్రేకంలో ఆ కామానికి ఎందుకు బలి అయ్యాను!

అన్నయ్యా? నా దురదృష్టానికి నేనే కర్తను. మంచిమందలో పెరుగని గొర్రె పులిపాలబడినట్లయింది నా జీవితం.

ప్రతిస్త్రీ అనుభవించే గృహిణి జీవితం, మాతృత్వానికి నేను నోచి పుట్టలేదు.

నా గర్భంలోని పిండాన్ని నేను దాచుకునే హక్కు నాకులేదు.

పాడులోకంకోసం — తల్లి మమతను కూడా చంపుకొని — దానిని బలిపెట్టి హంతకిని కాబోతున్నా.

అన్నా! నేను యీ ఆపరేషనునుంచి బ్రతుకుతాననే నమ్మకంలేదు. డాక్టరుకు కూడా అనుమానంగానే ఉన్నట్లు గ్రహించాను. నా జీవితానికిది తుదిఘట్టం.

అన్నా! మీ ఋణం నేనెన్ని జన్మలకైనా తీర్చుకోలేను. మరుజన్మలో నీ కడుపున పుట్టాలని కోరుకుంటున్నా, నీకు నా విషయం ఏమీ తెలియనీయకుండా నా అడ్రసు కూడా రాయనందుకు క్షమించు. అమృత మణి వదినెకు నా తుది నమస్కారములు. చిన్నారి పాపకు నా ముద్దులు. నీ అమృత హృదయానికివే నా కడసారి జోహారులు.

ఇట్లు,
నీ అభాగ్య సోదరి,

ఉత్తరం చదువుతున్నంత సేపూ నేనే లోకంలో వున్నానో తెలియదు. కన్నులనుండి కారుతున్న భాష్పాలతో ఉత్తరం తడిసింది. శరీరమంతా కంపించిపోయింది.

గూడులోంచి తరిమివేస్తుంటే — అతి దీనంగా విలపిస్తూ, విడువలేక విడువలేక పోతున్న పక్షికూనవలె — ఆరోజు నా చిన్ని కమల పరితపించింది.

విధి క్రూరమైంది.


వికసించీ, వికసించని కమలాన్ని అతి క్రూరంగా తన కఠోరపాదాల క్రింద నలిపి రాచివేసింది.

ఆనాడు అమాయిక కమలను ఇంటి నుండి వెడలగొట్టకపోతే ఈ మహాఘోరం జరగకుండా వుండేది.

ఉత్తరం చదివి విమల నిర్ఘాంతపోయింది. నా దుఃఖాన్ని శిరస్సుపై ధరించి కట్టెపాలు చేశావని విలపించింది.

నేను ఉద్రేకంలో పీడరు గారింటికి వెళ్ళాను. కాని ఆయన ఎక్కడకు వెళ్ళాడో ఎవరికీ తెలియదన్నారు.

ఆ రోజెందన్నా గడిచినా పీడరుగారి జాడ ఎవరికీ తెలియలేదు.



సీరియల్



జ రి గి న క థ

ఆప్పుడే బియ్యే పరీక్షలు రాసిన కృష్ణవేణి తాతయ్య శాస్త్రిగారి ఉత్తరం చూచి బయలు దేరి వస్తుంది. రాజశేఖరంతో పెండ్లి చూపులు, తర్వాత వివాహం జరుగుతుంది. రాజశేఖరం చెల్లెలు సూనాక్షి మహా మూఢాచార పరాయణులు అయిన అత్తమామల ఆరళ్ళు పడలేకపోతుంటుంది. భర్త శంకరం ఆమె కన్నీరు చూడలేక పిరికివాడు. తప్పించుకుని వచ్చిన ఒక స్త్రీకి మధు తన గదిలో ఆశ్రయమిస్తాడు. ఆమె రాణి అనే ఒక వేశ్య. ఆమె ఎడబాటుని సహించలేకపోయాడు మధు. ఆమెని వెతుక్కుంటూ బయల్దేరాడు. తన వృత్తిలోవున్న రాణి కనిపించింది. ఆమెని పెళ్లి చేసుకుంటానన్నాడు మధు. ఆతని నిర్ణయం ఆమెని ఆశ్చర్యపరిచింది.

7

'నీకేదో ఉత్తరం వచ్చినట్లుందిరా.' అన్నాడు రంగనాధం.

రాజశేఖరం టేబుల్ మీదున్న ఉత్తరం తీసుకున్నాడు.

కృష్ణవేణి రాసింది.

రాజశేఖరం చదువుకున్నాడు.

'ఏమిటో విశేషాలు? అన్నాడు రంగనాధం పడక్కుర్చీలో వాలి పడుకుంటూ.

'కృష్ణవేణి వాళ్ళ తాతయ్య వచ్చాడట. ఏవో నోములున్నాయి. తీసుకు పోతాడుట. వెళ్ళమంటారా అని రాసింది. మీనా వాళ్ళకి నెల్లూర్ ట్రాన్స్‌ఫర్ అయింది. వాళ్ళు వచ్చేవారు.'

'పయమేనోయ్? మీ ఆవిడ పుట్టింటికి వెళ్లటానికి నీ పర్మిషన్ తీసుకుంటున్నది. మా ఆవిడ ఒక్కోరోజు పక్కింటివాళ్ళకి తాళం చెవులిచ్చి పుట్టింటికి పోయేది.' అన్నాడు రంగనాధం సిగరెట్ వెలిగించి.

రాజశేఖరం ముఖం అంతలో గంభీరమయింది.

'నేనెందుకో భయపడుతున్నాను కృష్ణా. నాకు తెలీకుండానే నేను మారిపోతున్నాను. ఇక్కడుండడటం నాకిష్టం లేదు. కాని పారిపోదామంటేకూడ వీలు లేకుండా వుంది. ఈ ట్రయినింగ్ ఎప్పుడయిపోతుందా అని రోజులు లెక్కపెడుతున్నాను. నేనిలా వోడిపోతున్నానంటే నా మిధ్యా సంస్కారమేమో? నువ్వు పక్కనుంటే నా సంస్కారాన్ని రక్షించేదానివి. నువ్వు లేవు. నేను బలహీనుడ్నైపోయాను' అనుకున్నాడు.

తరువాత సూట్‌కేసు తెరిచి కవరు తీసుకుని ఉత్తరం రాశాడు.

'నువ్వెళ్ళదలుచుకుంటే వెళ్ళు. అమ్మకి ఒంటరిగా వుండటం అలవాటే. ఇక్కడ పని ఒత్తిడివలన జవాబు వ్రాయలేదు. నాకేం నేను బాగానే వున్నాను. మీనా బాగుందా? అమ్మకి నమస్కారములు.' అంతకన్నా ఎక్కువ రాయలేకపోయాడు; ఈ కాస్త రాయాలంటేనే అతని చెయ్యి వణికింది.

ఉత్తరం పూర్తిచేసి పోస్టుచేసి వచ్చాడు.

'భద్రాచలం మళ్ళీ ఫోనుచేశాడు.' అన్నాడు రంగనాధం.

రాజశేఖరం బట్టలు విప్పుకుంటూ 'ఎందుకు?' అన్నాడు.

'మొన్న మనం వెళదామనుకున్నాంగా. వెళ్ళలేదు. ఎందుకు రాలేదని అడిగాడు. ఇవ్వాళ వస్తున్నామని చెప్పాను.'

'ఇంతకూ ఎవరాయన?'

'నా స్నేహితుడు. వాణిజ్య వ్యాపారంలో ముఖ్య సలహాదారు. ఆ మధ్య మనింటికి వచ్చాడు. విన్ను చూశాడు. అతనికి ఈ వూళ్ళో రెండు ఆయిల్‌మిల్స్ వున్నాయి. మూడు సినిమా హాళ్ళున్నాయి. ఒక పెద్ద బియ్యపుకొట్టు. ఒక సిల్కు ఎంపోరియం వున్నాయి. ఇవన్నీ తీసెయ్యి. అతను మీ మేనేజింగ్ డైరెక్టర్ సీతాకాంతానికి ముఖ్య స్నేహితుడు.'

'ఓ' అన్నాడు రాజశేఖరం.

'స్నానం చేసిరా పోయివద్దాం' పది నిముషాలలో రాజశేఖరం స్నానంచేసి డ్రెస్ చేసుకుని వచ్చాడు.

రంగనాధం టాక్సీ పిలిచి సిద్ధంగా వుంచాడు.

'రా పోదాం.'

రాజశేఖరం మౌనంగా వెళ్ళి టాక్సీలో కూర్చున్నాడు.

'ఏమంటున్నారు మీ వాళ్ళు?'

'మా వాళ్ళెవరు?'

'అదే, నీతోపాటు ట్రెయినింగ్‌కు వచ్చిన వాళ్ళు.'

'ఏముంది అనేందుకు?'

'అసలెంతమంది వచ్చారు.'

'పదహారుమంది.'

'ఇందులో ఎంతమందికి మేనేజరుగా సెలక్షన్ వస్తుంది?'

'బహుశా రెండు మందికి.'

'ఈ విషయం భద్రాచలంతో చెప్పాను. మీ మేనేజింగ్ డైరెక్టర్‌తో తప్పకుండా మాట్లాడుతానన్నాడు. నీకు ప్రమోషన్ తప్పదు.' అన్నాడు రంగనాధం.

అది ఇల్లు కాదు. చిన్న రాజభవనం.

రాజశేఖరం టాక్సీ దిగాడు.

'హలో రండి,రండి.' అంటూ ఎదురు వచ్చాడు భద్రాచలం.

'వీడే నా మేనల్లుడు రాజశేఖరం. బిం. ఏ.'

రాజశేఖరం చేయి అందించి 'వెరీ గ్లాడ్ టు మీట్ యు.' అన్నాడు.

భద్రాచలం నవ్వుతూ ముందుకు వచ్చి 'ఐ. టూ' అన్నాడు.

రాజశేఖరం ఆయన్ని పరీక్షగా చూశాడు.

లాల్చీ, లుంగీ, సిల్కు లాల్చీ; మెడలో చిన్న బంగారపు గొలుసు, కళ్ళకి రిమ్‌లెస్ కళ్ళజోడు, నోట్లో కారాకిళ్ళీ, చేతిలో గోల్డ్ ఫ్లేక్ సిగరెట్, మనిషి కదిలితే సెంటు వాసన గుప్పుమంటుంది.

'లోపలికి రండి.'

రంగనాథం టాక్సీని పంపేసి వచ్చాడు.

'ఎన్ని వస్తారని వెయిట్ చేశాను.'

'ఆ రోజు ఆలస్యంగా ఇంటికి వచ్చాను. అందుకని రాలేకపోయాము.'

భద్రాచలం ఏదో జ్ఞాపకం వచ్చినవాడలే, 'ఆఁ! యస్, నిన్న మీ మేనేజింగ్ డైరెక్టర్ సీతాకాంతం వచ్చాడు. నీ విషయం చెప్పాను. డైరీలో రాసుకున్నాడు. తప్పకుండా నిన్ను మేనేజర్‌గా సెలెక్టు చేస్తానని చెప్పాడు.'

'థాంక్యూ సర్.'

ముగ్గురూ బాల్కనీలో సోఫాల్లో కూర్చున్నారు.

రంగనాథం ఏవో వ్యాపార విషయాలు చెప్తున్నాడు. ఆ సంభాషణలో యెన్నో సంగతులు బయట పడినయ్యి. రంగనాథం కాని, భద్రాచలం కాని ఎలా 'బ్లాక్ మనీ' కూడబెడుతున్నారో, ఎలా ప్రజల్ని 'బ్లాక్ మెయిల్' చేస్తున్నారో అతనికి అర్థమైంది. అతను ఈ సంభాషణలో ఏమీ కల్పించుకోలేదు. అతనికి విసుగు పుట్టింది. మూడు సిగరెట్లు కాల్చాడు. అరగంట గడిచాక భద్రాచలం లేచి 'మీకు బోరింగ్‌గా వున్నట్టుంది. ఐ విల్ ఎంటర్‌టైన్ యూ విత్ సమ్ హాట్ వాటర్.' అన్నాడు.

పది నిముషాల్లో అతనింట్లో పని చేసే కుర్రవాడొకడు వేట 69 విస్కీ సీసా, ఓ డజను సోడా బుడ్లు తీసుకు వచ్చి పెట్టాడు.

రాజశేఖరం గుండె ఒక్క క్షణం ఆగి మళ్ళా కొట్టుకుంది.

అతని కళ్ళకి ఆ బాటిల్ తనని కాటువేయటానికి వచ్చిన సర్పంలా కనిపించింది. అతని కళ్ళముందు చీకటి వ్యాపించింది.

అతని మనస్సు అవమానంతోను, అభిమానంతోను కుమిలిపోయింది. ఆనాడు ప్రొఫెసర్‌గారు ఇందుకు వచ్చాడు?

ఆ రోజు రంగనాథం ముందే వాడిపోయినాడు. ఇప్పుడు భద్రాచలంకూడా వున్నాడు. ఎలా తప్పించుకోటం? కాని భద్రాచలానికిదేమి పట్టలేదు. ఆ బాటిల్‌వంక తృప్తిగా చూస్తూ గ్లాసులో పోస్తున్నాడు.

రాజశేఖరం ముఖం ఆరిపోతున్న క్రొవ్వొత్తిలా వుంది.

రంగనాథం రాజశేఖరంలో జరుగుతున్న యుద్ధాన్ని గ్రహించాడు. కాని అతన్ని సముదాయించటానికి ఏలాంటి ప్రయత్నమూ చేయలేదు.


'కేరీ ఆన్ సర్,' అని 'ఫర్ ది బెటర్ ప్రాస్పెక్ట్స్ ఆఫ్ మిస్టర్ రాజా' అన్నాడు. కాని రాజశేఖరం టోస్టు ప్రపోజ్ చేయలేదు.

ధైర్యం తెచ్చుకుని 'ఐయామ్ సారీ నాకు అలవాటు లేదు' అన్నాడు.

భద్రాచలం చిన్నగా నవ్వాడు.

'అలవాటేమిటి?' అన్నాడు.

'సిగరెట్ అలవాటు కాలా?' అన్నాడు రంగనాథం డ్రాయర్‌లోంచి జీడిపప్పు పొట్లం



అమృతకలశం

ప్రైవ్ పెడుతూ.

రాజశేఖరం వోరగా రంగనాధాన్ని చూశాడు. అతని కళ్ళు నిప్పులు కురుస్తున్నాయి.

'జీవించటం చేతకానివాళ్ళు అనేమాట అది రాజా. ఎందుకంటే నా ఉద్దేశ్యంలో జీవించటం కారు డ్రైవింగ్ చేయటం వంటిది. బజారులో సందడిగా వున్నప్పుడు మెల్లగా పో. అందరూ నిన్ను మెచ్చుకుంటారు. కాని ఎవరూ లేనప్పుడు ఎనభై మైళ్ళ స్పీడులో పో. నిన్ను అడిగేదెవరు? తప్పు పట్టేదెవరు ?' అన్నాడు భద్రాచలం.

రంగనాధం కొద్దిగా సిప్‌చేసి బీడి పప్పు నోట్లో వేసుకున్నాడు.

రాజశేఖరం మనస్సునిండా బ్రాందివాసన నిండిపోతున్నది.

'అంటే ఎవరూ చూడకపోతే తప్పు చేయమనేనా మీ అభిప్రాయం ?' అన్నాడు.

భద్రాచలం నవ్వాడు.

'ఇది ఎందువల్ల తప్పో చెప్పు.'

'అనారోగ్యం కనుక.'

'ఆ విధంగా చూస్తే ప్రతిదీ అనారోగ్యమే.'

రాజశేఖరం మాట్లాడలేదు.

'రాజా, జీవితంలో కొన్ని అద్భుత కళాఖండాల్లాంటి అనుభవాలున్నాయి. నిజానికి నువ్వనుకునే 'నీతిని' ఈ ఆనందం కోసరం త్యాగంచేస్తే నష్టమేం? నీవింకా చిన్నవాడివి. అందుకే భయపడుతున్నావు. కాని ఇది కూడా నీ ట్రైనింగ్‌లో భాగమే. మీ సీతాకాంతం రోజుకు నో బాటిల్ ఖాళీ చేస్తాడు. రేపు ఆయన ఆఫర్ చేస్తే నువ్వు త్రాగకపోతే సభ్యత అనిపించుకోదు. స్నేహితులతో ఎప్పుడో ఒకసారి త్రాగితే తప్పేమీ లేదు. మేమిద్దరము తీసుకుంటూ నువ్వు వూరికే కూర్చుంటే మాకే బాగ లేదు.' అన్నాడు రెండోసారి గ్లాసు నింపుతూ.

'మా వాడు మడికట్టుకు కూర్చుంటాడు.' అని నవ్వాడు రంగనాధం.

రాజశేఖరం మనసునిండా మబ్బులు కమ్మినట్లుంది. అతని తల తిరుగుతున్నది.

రంగనాధం భద్రాచలం తనని దోషిలా చూస్తున్నారు. అక్కడ కూర్చోలేకపోతు

...నా మడిగట్టుకు కూర్చుంటే ఎలా గౌయ్? నిజానికి మంచిగా బ్రతుకుతున్నానుకోటం ఎంత భ్రమో చెడుగా బ్రతుకుతున్నాననుకోవటం అంతే భ్రమ. కొన్ని కొన్ని సమయాలలో నీకు తెలియకుండానే కొన్ని సమస్యలను తనిష్టం వచ్చినట్టు పరిష్కరిస్తుంది జీవితం. నువ్వు ఆ ప్రభావానికి తట్టుకోలేక 'కర్మ' చాటున దాక్కొని తృప్తిపడి, నీ జీవితాన్ని రక్షించుకుంటావు. ఇది తప్పదు. అలా జరగని రోజున నీ జీవితం ధ్వంసమైపోతుంది.'

భద్రాచలం మరోసారి సిప్ చేశాడు.

రాజశేఖరం మనస్సు ఆవిరైపోతున్నది.

'చాలామంది కలలతో బ్రతుకుతారు' దేన్నీ వ్యక్తీకరించలేరు. రోజుకు పదిసార్లు చచ్చి ఎదుటివారిని పదిసార్లు చంపుతారు. నువ్వు చెప్పే నీతి ఆచారాన్ననుసరించింది. ఆ ఆచారం క్షణం క్షణం మారిపోతున్నది. అందుచేత మంచి — చెడులకు సరియైన సరిహద్దు లేదు. కొన్ని విషయాలలో కొందరికి మంచి అయింది మరొకరికి చెడు అవుతున్నది నువ్వు మంచిగా బ్రతుకుతున్నా ననుకుంటే నీ మూలంగా మరొకడు చెడిపోక తప్పదు. మై డియర్ రాజా, ఇది సనాతనం కాదు. అధునాతనం.'

రాజశేఖరం మనస్సు ఘోరున ఏడ్చింది. నీతి — అవినీతుల సరిహద్దు మీద నడుస్తున్నాడు. అతనిలో క్రొత్త కోరికలు మొలకలెత్తాయి.

'నీతిగా వుండటమంటే ఎవరికి? ఇతరుల ముందు నీతిగా ఉండటమా? అసలు మనిషి మంచిని చెడునీ సంపూర్ణంగా అనుభవించాలి. అప్పుడుగాని జీవితంలో పరిపూర్ణతని సాధించలేమని నా అభిప్రాయం. మంచితో కూడుకొన్న అనుభవం ఎప్పుడూ అసమగ్రంగానే వుంటుంది. నిన్ను గురించి జనం మంచే చెప్పుకుంటే నువ్వు భ్రష్టుడవైపోతావు. నిన్ను గురించిన భయం ఎక్కువౌతుంది నీ నీడని చూసి నువ్వే బెదురుతావు. సారీ ఆర్ డియర్' రాజశేఖరం తలెత్తలేదు. ఎత్తే ధైర్యం లేదు.

'కాని ఇది తప్పు' అన్నాడు.

భద్రాచలం నవ్వాడు.

'తప్పు — చాలా పెద్దమాట. కాని దీనివల్ల ఎవరికి హానిజరుగుతున్నది ? అలా జరగనప్పుడు తప్పెలా అవుతుంది. నీ జనం దాన్ని నువ్వు సృష్టించుకుంటున్నావు ? పోనీ, మంచిగా మాత్రం సుఖంగా బ్రతకగలవా? నీకు సాధ్యంకాదు. నువ్వు దేన్ని 'చెడు' అంటున్నావో దానియొక్క ఆకర్షణ నిన్ను లొంగదీయాలని చూస్తుంది. ఎందుకంటే అనుభవించిన దానిలో కన్నా అనుభవించని దానిలో ఆనందం ఎక్కువ వుంటుందని అనుకుంటాం. నీలో మంచి చెడులకి సంఘర్షణ జరుగుతుంది. నీ జీవితం నలిగిపోతుంది. నిన్ను నువ్వే నోదార్చుకోలేవు. నీ జీవిత కురుక్షేత్రంలో నువ్వు చేసింది ధర్మయుద్ధమా? అధర్మయుద్ధమా ? అని ఎవరూ ప్రశ్నించరు. అదీగాక నీపట్ల నువ్వు నెరవేర్చుకోవలసిన ధర్మం వుంది. అది అన్నిటికన్నా ఉన్నతమైంది.'

'కర్తవ్యమేగా?'

'ఎంత మాత్రము లేదు. ఎంత నీరసంగా, కర్తవ్యంలో ఎంత ఆనందం వుంది. నిజానికి కావలిసింది సౌందర్యవంతమైన హృదయం. అప్పుడు కనిపించిన ప్రతి వస్తువు సౌందర్యవంతంగా కనిపిస్తుంది. నీ ప్రతిభ పెరగటానికి ఏదో ఒక వస్తువు కారణమే అవుతుంది. ఆ కర్తవ్యంతో నువ్వు సంపూ

జ్ఞాపకముంచుకోండి!

చాలా కూరల్లోనే నీరుంటుంది కనుక సన్న సెగమీద నీరు పోయకుండానే జాగ్రత్తగా ఉడికించ వచ్చును.

కొత్తిమీర కరివేపాకుల్లాంటివి చేతితో గిల్లి పడవేస్తేనే బాగా వాసనేస్తాయి— కత్తితో కోసిన కంటె.

దోసకాయకి చేదుంటే పైభాగం కొంచెం ముక్కకోసి రెండూ కలిపి బాగా రాస్తే నురగలాగా వస్తుంది. అప్పుడా దోసకాయ కడిగేస్తే చాలు— చేదుండదు.

పప్పులు ఉడికించడానికి ముందర కొంచెం నీళ్లలో నాననిస్తే త్వరగా ఉడుకుతాయి.

పప్పులు కలియపెట్టకుండా ఉడికిస్తే త్వరగా మెత్తపడతాయి.

కొంచెం పసుపు చిన్న యింగువ ముక్కా నూనెచుక్కా వేస్తే త్వరగా పప్పు ఉడుకుతుంది.

బియ్యం కడిగి గో పావుగంట నాననిస్తే అన్నం త్వరగా ఉడుకుతుంది.

కె. రా

ర్తంగా జీవితంలో జీవించలేవు. ఇందులో ఆనందం వుంది. ఆ అభిప్రాయాలపై నీకు విలువ వుండనీ లేకపోనీ, అనుభవించి చూడరాదూ?'

రాజశేఖరం మనస్సులో ఘర్షణ జరుగుతున్నది. ఒకసారి కూడ అలాంటి చోట్లకి రాలేదు. చిన్నో విషయాలలో అతని నీతి అతని కాళ్ళకు అడ్డు పడుతూ వచ్చింది. అందుచేత అతని జీవితం కాళ్ళకి బందాలు వేసుకుని నడిచింది. ఇప్పుడు స్వేచ్ఛ. మొదట్లో కొన్ని కోరికలు చెలరేగినాయి. అతని వివేకం వాటిని సమూలంగా పెరికి

అమృత కలశం

పారేసింది. కాని ఇప్పుడు భద్రాచలం అతని వివేకాన్ని జోకొట్టేశాడు. అతని మేధ మన్నుతిన్న పాములా పడుకుంది. అతను తనలో తనే చచ్చిపోతున్నాడు.

రాజశేఖరానికి మాటలు రావటం లేదు. అతని కళ్ళు మార్చిమార్చి భద్రాచలాన్ని రంగనాధాన్ని చూస్తున్నాయి. భద్రాచలం పెదవుల కదలిక అద్భుతంగా వుంది. తన జీవితపు ద్వారాలకి కొత్త కర్టెన్లు అమరుస్తున్నాడు. అతని జీవితంలో క్రొత్త శక్తులు ప్రవేశించినయి. భద్రాచలానికి హిప్నాటిజం తెలుసేమో? అతని మనస్సు ఉరితీయబడింది. చచ్చిపోయిన అతని మనస్సులోంచి క్రొత్త జీవితం జన్మ విత్తింది.

రంగనాధం చెబుతున్నాడు.

'ఆనందంలో ఆత్మ వుంది. జీవిత పరమార్థం ఆనందం. అసలు జీవితమంటేనే ఆనందాన్ని 'ప్రిజర్వ్' చేసి పెట్టుకోటం. ఆదర్శాలు పెట్టుకుని బ్రతికితే జ్ఞాపకాలు తప్ప ఏమీ మిగలవు. నువ్వు ఒట్టివాడివై పోతావు. అనుభవించు. వెనక్కి నడవకు.'

రాజశేఖరం మనస్సులో కాలచక్రం గిర్రున వెనక్కి తిరిగింది.

అతని కళ్ళలో ఆఖరిసారి భార్య, తల్లి ప్రతిఫలించారు.

అతని ఆత్మ వారి పాదాక్రాంతురాలై పోయింది. అతని జీవితం కష్టానికి అమ్ముడుపోయింది. క్రమంగా తనంత తానుగా జీవిత పుటలను చింపుకున్నాడు. అతనిలోని నీతిని అవినీతి దురాక్రమణ చేసింది.

ఒక్కసారి అటు యిటు చూసి గ్లాసు ఎత్తి సిప్ చేశాడు. ఒళ్ళంతా ఒక్కసారి మండినట్లయింది.

చెరువులో అలలు చెలరేగి క్రమంగా సర్దుకున్నాయి.

అతని కళ్ళు గిర్రున తిరిగాయి.

ఆ ఒక్క గుక్కతో అతని బ్రతుకే మారిపోయింది. ఈ అనుభవం విషమై కాటు వేసింది. పాత రాజశేఖరం పూర్తిగా మరణించాడు. జీవితంలోని క్రొత్త విలువలు అతనికి తెలిసివచ్చినయి. అతను చరిత్ర హీనుడై మిగిలిపోయాడు. మరి కొన్నాళ్ళకి దానికి పూర్తిగా దాసుడైపోయాడు. అతని పతనం ప్రారంభమైంది.

*   *   *

రాజశేఖరం ఇంటికి వచ్చేసరికి కృష్ణవేణి లేదు. శ్రావణ మాసం నోములకని శాస్త్రిగారు వచ్చి తీసికెళ్ళారు. తను వచ్చేటప్పటికి భార్య లేకపోవటం ఒక వెలితిగా తోచినా, ఒక విధంగా తేలిగ్గా గాలి పీల్చగలిగాడు. అతను కన్న తల్లికన్న భార్యకు ముఖం చూపించటమెలాగా అని భయపడ్డాడు. తల్లి ఇవేవీ గమనించలేదు. ఆమె ఉత్సాహంగా రంగనాధాన్ని, అతని భార్యని గురించి కుశల ప్రశ్న లడిగింది. రాజశేఖరాన్ని ఆదరంతో చూసినందుకు ఆమె మనస్సు కృతజ్ఞతతో నిండిపోయింది. తల్లి అమాయకత్వం రాజశేఖరాన్ని మరింత బాధించింది.

'నువ్వు వెధవపని చేశావు' అని తన రెండు చెంపలు వాయిస్తే అతనికి తృప్తి కలిగేది. 'నేను నరకానికిపోయి వచ్చానమ్మా' 'పూర్తిగా పతనమైపోయాను' అని తల్లి పాదాలు పట్టుకుని ఏడవాలనిపించింది. కాని తల్లి అతన్ని శిక్షించలేదు. పైగా అతను విపరీతంగా దగ్గుతుండటం గమనించి

'దగ్గుతున్నావేం నాయనా? బాగా తిరిగి వుంటావు. వేడిచేసింది. మాత్రికలకండన్నా తెచ్చుకో. దగ్గు తగ్గుతుంది. అయినా అలా చిక్కిపోయినావేంరా? ఆ కళ్ళు చూడు ఎర్రగా గాజు బుడ్లలా ఎలావున్నాయో? అపేక్షగా అంది.

అతను భరించలేకపోయాడు. నోట మాటరాక అలాగే తల్లి ముఖంలోకి చూస్తూ నిలుచున్నాడు.

'ఇక చచ్చినా తాగకూడదు' అనుకున్నాడు

'నావంక అలా చూస్తావేంరా? అప్పుడు ఎన్నడన్నా వదిలిపెట్టి వుంటేగా?' అని ప్రేమగా కొడుకుజుట్టు నిమిరింది. రాజశేఖరం వ్యధతో తలవంచుకుని వెళ్ళిపోయాడు.

అయితే మనిషి పతనమైపోవటం ప్రారంభిస్తే ఒకపట్టాన కోలుకోడు. మెట్లు దిగటం మొదలుపెడితే ఆఖరి మెట్టుదాకా దిగి గాని ఆగనట్లు. ఆఫీసులో కూర్చున్న రాజశేఖరం మనస్సు నాలుగున్నర కొట్టేసరికి ఉలికిపడింది. ఒకసారి గడియారం వంక చూసి తల దించుకున్నాడు. అప్రయత్నంగా అతని ముఖం ఎర్రబడింది. బలవంతాన మనస్సు నిగ్రహించుకుని ఫైలు మీదకు మరలించాడు.

కాని మనస్సు కోతి వంటిది. ఏది వద్దనుకుంటామో అదే చేస్తుంది. రాజశేఖరం మనస్సు నెంత నిగ్రహించుకోవాలనుకున్నాడో అది అంత ఎదురు తిరిగింది. అతని కళ్ళలో రంగు రంగుల సీసాల్లో జానీవాకర్...వాట్ సిక్స్టీ నైన్...కవిపించి మాయమైనాయి.

రాజశేఖరం గుటకలు మింగాడు. అతని గొంతులో ఏదో దాహం మొదలైంది. అతని కళ్ళకి ప్రైస్ చేయబడిన అక్షరాలు



చెదిరిపోయినాయి.

అతను కూర్చోలేకపోయాడు. ఫైలుతీసి బీరువాలో పడేసి బయటకు వచ్చాడు. అతని మనస్సులో తీవ్రంగా ఘర్షణ జరుగుతున్నది, అతని శరీరమంతా వేడెక్కింది. మెల్లగా వెళ్ళి స్కూటర్ స్టార్ట్ చేసి బయలుదేరాడు. అతనికి తెలీకుండానే బ్రహ్మానందాన్ని చూడగానే స్కూటర్ ఆగిపోయింది.

'హల్లో, హల్లో, బహుకాలదర్శనం. ఏమంటున్నది ఆఫీసు?' అంటూ ఎదురు వచ్చాడు బ్రహ్మానందం.

రాజశేఖరం నవ్వి 'ఈ మధ్య ఊళ్ళో లేను.' అన్నాడు.

'విన్నాను. ఇరవై రోజుల క్రిందట ఫోన్ చేశాను నీ కోసరం. ట్రైనింగ్‌కి వెళ్ళా వన్నారు.'

'ఊఁ! మూడు నెలలు.'

'ఫామిలీని తీసుకు వెళ్ళావా?'

ఊహూఁ!'

'ఒంటరిగానా? ఈ చలికాలంలో మూడు నెలలు ఒంటరిగా ఎలా వున్నావయ్యా? నామటుకు నేను శుభ్రంగా పత్ని సమేతంగా వెళ్ళేవాడిని. లేదా టెంపరరీగా నైనా చూసుకునే వాడిని. అయినా ఒంటరిగా వుంటే స్వేచ్ఛ వేరనుకో — రా — పోదాం.'

రాజశేఖరం వాచి చూసుకున్నాడు. గడియారం ఆగిపోయింది.

'ఏమిటి ఆగిపోయిందా? కీ ఇవ్వక పోతే ఏదైనా అంతే! జీవితమే డల్‌గా వుంటుంది.'

రాజశేఖరం నవ్వాడు;

పైకి నవ్వాడు గాని మనస్సులో ఆలోచనల రంగులు మారుతున్నాయి. తల్లి జాలిగా 'తాటి కలకండ తెచ్చుకోరా నాయనా' అని ప్రేమగా ఆప్యాయంగా చెబుతున్న దృశ్యం కళ్ళలో మెదిలింది. బ్రహ్మానందంతో వెళితే ఏం జరుగుతుందో తెలుసు. తెలిసే ఒక కోరికతో ఇక్కడికి వచ్చాడు. అంతకు ముందు రెండు మూడు సార్లు జరిగింది. అప్పుడు నిగ్రహంతో వద్దన్నాడు. ఇప్పుడు తప్పించుకోలేడు.

కాదు. తప్పించుకోవాలి.

'నో, సారీ. ఇంటికి పోవాలి.' అన్నాడు.

బ్రహ్మానందం ఆశ్చర్యంగా చూసి 'ఏం?' అన్నాడు.

'ఏమంది.'

'ఆలస్యమైతే శ్రీమతికి సంజాయిషీ ఇచ్చుకోవాలి కాబోలు.'

'శ్రీమతి ఊళ్లో లేదు.'

బ్రహ్మానందం ఉత్సాహంగా ముందుకు

అమృత కలశం

వొంగి 'మరింకేం? అందుకే డల్‌గా వున్నావు. జీవితంలో థ్రిల్ వుంటేగదా అందం.'

రాజశేఖరం నవ్వాడు.

'నేను ఇట్లాగే బాధపడ్డాను ఒకసారి పెళ్ళయిన కొత్తలో. ఆషాఢ మాసం — అని చాదస్తులు నో ఎంట్రీ పెట్టారు. నేనేం చేశానో తెలుసా?'

'ఏం చేశావు?'

'అత్తగారు అల్లుడు ఒక గడప కదా దాటకూడదు. పెరటి వాకిట్లోంచి వచ్చి నిడమీదనుంచి నిచ్చెన వేసుకుని దిక్కి వెళ్ళాను. ఊళ్ళో అంతా ముక్కుమీద వేలేసుకున్నారట! ఏడవనీ...'

ఇద్దరూ ఇల్లు చేరుకున్నారు.

రాజశేఖరం అంతరాత్మలో ఏదో హెచ్చరికల్లా వినిపిస్తున్నాయి. అతను చప్పున వెనకడుగువేసి 'వస్తాను బ్రహ్మానందం. మరోసారి కలుస్తాను.' అన్నాడు.

అతని హృదయం దడదడలాడుతున్నది.

బ్రహ్మానందం పకపకా నవ్వాడు.

'భలేవాడివి ఇంటిదాకా వచ్చి ఇంట్లోకి రాకుండా పోతావా?' అన్నాడు.

'కాదు. వనుంది.'

'నీవని నాకు తెలుసులేవోయ్ ఇప్పటిదాకా లేని పని ఇప్పుడు వచ్చిందట! అబ్బాయ్, నీవింకా నగా రాలి.'

రాజశేఖరం విచిత్రంగా చూశాడు.

'రావయ్య పోదాం.'

రాజశేఖరం మాట్లాడలేక పోయాడు. ఏమిటిది? ఎందుకింత దౌర్బల్యం? మనస్సు వశంలో ఉండటం లేదు. అసలే నిగ్రహించుకోలేకుండా పోతున్నాడు. దాన్ని చూస్తే వదిలిపెట్టగలడా? నరాలు ఏదో తృష్ణతో మండుతున్నాయి. మనస్సు దాహంతో అలమటించి పోతున్నది.

'ఏమిటి అలా నిలబడ్డావు? బొట్టు కాటుక పెట్టి పిలవటానికి నా ఆవిడ లేదు. సినిమాకి వెళ్ళింది. రా'

రాజశేఖరం తలవంచుకొని మెట్లెక్కాడు.

గడియారం ఏడు కొట్టింది.

రాజశేఖరం ఉలికి పడ్డాడు. ఈపాటికి తను ఇంకా ఇంటికి రాలేదని తల్లి వాకిట్లో నిల్చొని ఎదురుచూస్తూ వుంటుంది. అతని మనస్సు బాధతో నలిగిపోయింది.

అతని ఆత్మజ్యోతి మిణుగురు పురుగులా ప్రకాశించసాగింది.

బ్రహ్మానందం బీరువా తీసి రెండు బాటిల్స్ బయట పెట్టాడు.

విశ్వాసపాత్రుడైన నౌకరు సోడాలు, బిస్కెట్లు, వేగించిన జీడి పప్పు తెచ్చి పెట్టాడు.

రాజశేఖరం గుండె దడ దడ కొట్టుకో సాగింది.

ఆ బాటిల్స్‌లో అతనికి తల్లి ముఖం కనిపించింది. తల్లి ఒక దేవత. ఇలా పతనమైనాడంటే గుండె బద్దలు చేసుకొంటుంది. చిన్నప్పట్నించి తల్లి అతని కివ్వవలసిన స్వాతంత్ర్యం ఇచ్చింది. అయితే దాన్ని అతడు సదినియోగం చేస్తున్నాడా లేదా అని మాత్రం చూసేది. ఏమైనా దుర్వినియోగం చేసినట్లు తెలిస్తే కఠినంగా ప్రవర్తించేది. అందువల్ల అతని జీవితం కాలికి బంధాలేసుకొని నడిచింది. ఈ నడక ప్రపంచంలో పెరుగుతున్న మార్పు యొక్క పరుగు నందుకో లేకపోయింది. ఇంకా జీవితమంటే తెలీదు అతనికి. నిలబడి నీళ్ళు త్రాగేకంటే పరుగెత్తి పాలు త్రాగటమే మంచిదన్న అభిప్రాయం బలంగా వుండేది. కనీసం, అవి పాలు కావు. ఎండమావు లని కూడ తెలియని స్థితి. అప్పుడే తల్లి అతనిలో విచక్షణాజ్ఞానాన్ని, వివేకాన్ని పెంపొందించింది. ఆ వివేకమే అతన్ని పతనం కానీకుండా చాలా రోజులు రక్షించింది కాని రంగనాథం ఆ వివేకాన్ని ఉరితీశాడు. అతని జ్ఞానం దహించుకొని పోతుంది. ఇంకెవరు రక్షించగలరు?

'ఏమిటయ్యా బాబు, అంత ఆలోచన?'

'వద్దు బ్రహ్మానందం, నన్నిలా బ్రతకనీ. నాకు లేని అలవాట్లు చేయకు' అన్నాడు తడారిపోతున్న గొంతుతో.

బ్రహ్మానందం సిప్ చేయబోయి ఆగాడు.

'వాట్ ఇస్ దిస్? మరీ ఇంత చిన్నపిల్లాడిలా మాట్లాడుతావేం? చదువుకున్నవాడివి. రేపో మాపో బ్యాంకి మేనేజరు కాబోతున్నవాడివి. సిల్లీగా బిహేవ్ చెయ్యకు. ఆ 'కిక్' వచ్చినప్పుడుండే ఆనందం రంభతో వున్న ఇంద్రుడికి కూడ వుండదు. హావ్ ఇట్ మాన్-- హావ్ ఇట్.'

రాజశేఖరం కళ్ళు మూసుకున్నాడు. ఇక

లాభం లేదు. ఆ ఘాటైన వాసన జీవితంలో తన వ్యక్తిత్వం నిండా అలుముకుంటున్నది. తన వ్యక్తిత్వం, మానవత్వం పొగ జారిపోతున్నాయి. మానసికంగా అతను మరో సారి మరణిస్తున్నాడు.

అతని కళ్ళ వెంబడి నీళ్ళుగారి గ్లాసులో పడినయి. ఇది మరో జన్మ. నల్లటి బాటిల్‌లో బ్రాందీలాగే అతని జీవితంలో చీకటిఖండం లాంటి అనుభవం మిగిలి అతని భవిష్యత్తుని వెక్కిరించింది.

రాజశేఖరం వణుకుతూన్న చేతులతో గ్లాసందుకొని తాగేశాడు.

'అది...అలా వుండాలి. బుద్ధిమంతుల లక్షణం. ఏమో అనుకున్నాను. బావ్‌రే విక్రసర్ వేనా?' అన్నాడు బ్రహ్మానందం మళ్ళీ వొంపుతూ.

క్రమంగా బాటిల్‌లో బ్రాంది తరిగిపోతున్నది. గదంతా సిగరెట్ పీకలతో అదటి తొక్కలతో నిండిపోతున్నది.

గడియారం తన రెండు చేతులతోను కాలచక్రాన్ని తిప్పుతున్నది. మనిషి తనలోని వ్యామోహానికి, అర్థం లేని ఆనందానికి బలైపోవటం చూసి నవ్వుకుంటున్నది రాత్రి రోగిష్టి వాడి శరీరంలాగే ఆ గది భరించలేని దుర్వాసనలతో నిండిపోయింది.

బ్రహ్మానందం పూర్తిగా బాహ్య ప్రపంచాన్నే మరిచిపోయాడు. అతని నోటికి హద్దు లేకుండా పోయింది. అతను చేతిలో వున్న సిగరెట్ పెట్టెను చెవి దగ్గర, అగ్గిపెట్టెను నోటిదగ్గర పెట్టుకుని శేఖరాన్ని చూసి 'కొంచెం డయల్ చెయ్యి బ్రదర్' అని కొంచెం సేపాగి 'హలో...' అని కిలకిలా నవ్వాడు. 'హల్లో...డియర్...చాలా రోజులయింది కనిపించి...నేను...నా పేరేమిటి? బ్రహ్మానందం...అబ్బే! ఏం లేదు నీ [illegible] వేగే పనేముంటుంది? [illegible]టు ఎవరన్నా ఉన్నారా? తీసు[illegible] [illegible] ఫ్రెండు [illegible] ఉన్నా[illegible].' అని రాజశేఖరంవంక తిరిగి 'వింటున్నావా, నగా[illegible]దం హాల్లో వస్తున్నది. అంటే ఎవరో తెలిసా? ఉహూ! నీ కెట్లా తెలుస్తుంది? నువ్వు 'పతివ్రతుడివి' నాకు తెలుసు నీకు తెలియదని బ్రదర్. మేకలాగ కనిపించి పులిలా ప్రవర్తిస్తే [illegible] లోకంలో బ్రతు[illegible]ం! విను. [illegible]దం హాల్లో నే ఇచ్చిన బిరుదు. శృంగార రసాధిదేవత 'ఈ జీవితం [illegible]నాబోయ్ అనుభవించటానికి..'

రాజశేఖరం ముఖం వివ్రబడింది. కడుపులోంచి త్రేపులు వస్తున్నాయి. మధ్య మధ్య ఒంటికి షాక్ కొట్టినట్లు వుతున్నది. మనస్సుకు తిమ్మిరెక్కింది. మనిషి తూలుతున్నాడు...కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి. అతని హృదయం మండుతున్నది.

రాత్రి కడుపులో కల్మషంలాగ చీకటి పేరుకుపోతున్నది. పతనమైపోయిన మనిషి ఆత్మ జ్యోతిలాగ చంద్రుడు రేఖామాత్రంగా వెలుగుతున్నాడు.

పదకొండయింది.

రాజశేఖరం లేవాడు. బ్రహ్మానందం కోటు భుజానవేసుకుని 'థాంక్యూ బ్రహ్మానందం—పోతున్నాను' అన్నాడు. బ్రహ్మానందం కూడ లేచాడు.

'ఎక్కడికి?'

'స్వర్గానికి.'

బ్రహ్మానందం విరగబడి నవ్వాడు.

'బ్రదర్! అది నా సొంతం. దాన్ని వేసుకుని స్వర్గానికి వెళితే దేవతలు నిన్ను చూసి నేననుకుంటారు.'

రాజశేఖరం కోటు తీసిచూసి 'సారీ. నాదనుకున్నాను. మరి నాదేది?' అన్నాడు.

'జేబులో చూస్కో.'

రాజశేఖరం జేబులో చెయ్యిపెట్టి కర్చీఫ్ బయటకుతీసి 'ఉందోయ్' అని బయలుదేరాడు.

(ఇంకా ఉంది)

పెద్దకథ

నువ్వంటే నాకిష్టం

విజయలక్ష్మి



'నువ్వంటే నా కిష్టం!'

'నువ్వంటేనూ నా కిష్టం' నవ్వి అన్నాను.

'గుడ్! అయితే మనిద్దరం...' అంటూ ఆగాడు విజయ్.

'ఊఁ! చెప్పూ!' అతనికేసి తిరిగాను.

'మనిద్దరం పెళ్ళి చేసుకుందాం!' చాలా స్పష్టంగా ఒక్కొక్క అక్షరమే పలుకుతూ అన్నాడు.

నాకు మొదట అతనన్నదేమిటో అర్థం కాక అయోమయంగా చూసాను.

'ఏం! అలా చూస్తావ్! నేను తెలుగే 'య్, మాట్లాడాను' కాస్త ముందుకు వంగి నా ముఖంలోకి చూస్తూ అన్నాడు.

అతనన్నదానిలో అర్థం బుర్రలోకి ఎక్కి, అమితమైన ఆశ్చర్యమూ తర్వాత కొంచెం కోపం వచ్చాయి.

బలవంతాన నవ్వి అన్నాను. 'ఏ జోక్ ఆక్షేపణ లేదు.'

నవ్వకుండానే నా ముఖంలోకి చూస్తూ 'సారీ! ఇది జోక్ కాదు' అన్నాడు విజయ్.

ఈసారి నేను కోపం ఆపుకోలేకపోయాను.

'మనిద్దరం పెళ్ళిచేసుకుందామా! ఆహా! ఎంతమంచి ఐడియా!' వ్యంగ్యంగా అని లేచి నిల్చున్నాను.

'ఔను మరి! వెరీగుడ్ ఐడియా!' అన్నాడతను ఏమీ చలించకుండా!

'నేను నిన్ను పెళ్ళిచేసుకోను' సీరియస్‌గా అన్నాను.

'నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను' అంతకంటే సీరియస్‌గా అన్నాడు.

విసురుగా నేను మెట్లు దిగి వచ్చేసాను. విజయ్ పిన్ని కమలమ్మగారు హాల్లో ఎదురయ్యి 'అప్పుడే వెళ్తున్నావే'మని అడుగుతున్నా వినిపించుకోకుండా వచ్చి ఇంట్లో పడ్డాను.

వచ్చానన్నమాటే గాని కూర్చున్నా, నిలుచున్నా, భోజనం చేస్తున్నా అతని మాటలు పదే పదే చెవుల్లో గింగురుమంటూనే ఉన్నాయి. నిజంగానే అతను నన్ను ఆటలు పట్టించడానికే అలా అని వుంటాడు. అందర్నీ ఇలానే ఏదో రకంగా హేళన చేయడం అతనికి సరదా! అదొక హాబీ! ఛీ! మరీ ఇంత మోటు హాస్యమా! ఇతనికి రాను రానూ పట్టపగ్గాలు లేకుండా పోతూంది. వాళ్ళమ్మా, నాన్నకి ఒక్కడే కొడుకు అవడం

మూలానా బాగా గారాబం చేసి చెడగొట్టారు. లేకపోతే అంతతో వాకు పెళ్ళేమిటి! నాకంటే సంవత్సరం చిన్నవాడు. ఒకవేళ, వాడు ... మించి పోతున్నా ... కాలేదన్న అపహాస్యం కాబోలు! ఛీ! చివరికి ... హేళన చేసే వాడే! కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. చనువుగా ఉన్నందుకు, సరదాగా మాటాడినందుకు మంచి పాఠం నేర్పాడు!

... వాళ్ళ పిన్నిగారి ఇంటికి మద్రాసు నుంచి ... అయిదేళ్ళ నుంచీ వస్తున్నా, అతనితో చనువుగా ఉన్నది, అతను క్రితం సారి వచ్చినప్పటి నుంచే! విజయ్ ఎప్పుడూ చలాకీగా ఉంటూ, సరదాగా మాట్లాడుతూ వీలైన వాళ్ళనల్లా హాస్యాలు పట్టిస్తూ ఉంటాడు. అయినా అందరికీ అతనంటే ఇష్టం. అతనిలో మహత్యం ఏమిటో మరి! చిన్నవాళ్ళ సంగతటుంచి, పెద్దవాళ్ళకు సైతం అతనంటే వెర్రి ఇష్టం! చుట్టుపక్కల వాళ్లు, చివరికి అమ్మా నాన్నగారు కూడా కమలమ్మగారిని 'విజయ్ ఎప్పుడు వస్తాడు?' అని అడుగుతూ ఉంటారు.

విజయ్ అంత కలుపుగోలుగా ఉన్నా, నే నెప్పుడూ అతనితో ఎక్కువ మాట్లాడే దాన్ని కాదు. అతనూ నాతో అట్టే మాట్లాడేవాడు కాదు. ఇంకా చెప్పాలంటే, నేను విజయ్ సెలవులకి వచ్చినప్పటికంటే, అతను లేనప్పుడే వాళ్ళ పిన్నిగారింటికి ఎక్కువ వెళ్తుండేదాన్ని శారద కోసం. ఏటొచ్చీ అతను క్రితంసారి వచ్చినప్పుడే కాస్త సన్నిహితుడయ్యాడు. అందరితో హాస్యాలాడినా, నాతో చాలా ఆప్యాయంగా ఉంటాడు.

శారద విజయ్ పిన్నిగారి అంటే కమలమ్మగారి అమ్మాయి. ప్రక్క ఇల్లు అవటంచేత, ఇద్దరం చదువు మానేసి ఖాళీగా ఇంట్లో కూర్చోవడంచేత మా ఇద్దరికీ స్నేహం బాగా అయింది. కానీ, మావి భిన్నస్వభావాలు! నాకంటే శారద మూడేళ్ళు పెద్దే చిన్నది.

శారద వివాహం ఆరు నెలల క్రితం రఘుతో నిశ్చయం అయింది. రఘూ వాళ్ళ ఇల్లు కూడా మా ఇంటి దగ్గరలోనే. అతను విజయ్‌కి క్లాసుమేట్ మాత్రమే కాని ... వాళ్ళు ఇద్దరూ సెలవులకి ఇక్కడికి వచ్చినప్పుడల్లా శారద, రఘు ఏకాంతం వెతుక్కుంటూ ఉంటారు. అందుకని తరచూ, నేనూ, విజయ్ మిగులుతుంటాం. మా ఇద్దరికీ చనువు పెరగడానికి ఇది కూడా కారణం.

నాది క్రొత్తవాళ్ళతో ఎక్కువ మాట్లాడే స్వభావం కాదు. చాలా మౌనంగా ఉంటానంటారు అందరూ! అలాంటిది విజయ్‌తో బాగా కలిసిపోయాను.

విజయ్ వచ్చి పది రోజులయ్యింది. పది నిముషాలులాగా గడిచిపోయాయి.

ఆశ్చర్యం ఏమిటంటే అందరూ ఉన్నప్పుడు అతను ఒక్కడే వక్త, మిగిలిన అందరూ శ్రోతలే! మే మిద్దరమే ఉంటే నేనే ఎక్కువ మాట్లాడుతూ ఉంటాను. అతను వింటూ ఉంటాడు. అది గమనించిన తరువాత నాకు చాలా ఆశ్చర్యం అనిపించింది. అదే అతనితో అన్నాను. అతను నవ్వి అన్నాడు మొదటిసారిగా,

'నువ్వంటే నా కిష్టం!'

నాకు నవ్వొచ్చింది. నవ్వేసి ఊరుకున్నాను. ఇంకొక మార్పు. ఇదివరకు అతను నన్ను 'మీరు' అనేవాడల్లా, 'నువ్వు' లోకి మార్చేసాడు. నాకేమిటో ఇబ్బెట్టుగా అనిపించినా, నేనేమీ అనలేదు పైకి.

నేను ఇదివరకు 'మీరు' అనేదాన్ని అతన్ని. అలాంటిది ఇప్పుడేమనాలో తెలీక పొడిమాటలు దొర్లించి అవస్థపడటం చూచి, అతనే నవ్వి నన్ను ఏకవచన సంబోధన చెయ్యమన్నాడు. అప్పటినుంచీ మరీ సన్నిహితులం అయ్యాం.

నాకు మంచి ఫ్రెండ్ దొరికాడు అనుకున్నాను. అప్పటినుంచీ చాలాసార్లు మేమిద్దరమే ఉన్నప్పుడు విజయ్ 'నువ్వంటే నాకిష్టం' అనటమూ, నేను నవ్వి ఊరుకోవటమూ పరిపాటి అయింది.

ఇవాళ శ్రుతిమించి రాగాన పడింది. విజయ్ నన్ను కూడా అపహాస్యం చేస్తున్నాడు. ఇది నేను సహించకూడదు.

ఇలా అనుకున్నా, మనసులో ఒకమూల 'ఇది హాస్యంకాదు, నిజమేమో'నన్న అనుమానం ఉంది. కాని దాన్ని పెరగనివ్వలేదు.

ఆ మర్నాడు విజయ్ వాళ్ళింటికి వెళ్ళకూడదనుకున్నాను. పదింటలకు వాళ్ళింటికి పోవాలేదుగాని, ఆపైన మనసు వాళ్ళ ఇంటివైపు పరిగెత్తటం మొదలుపెట్టింది. నాన్నగారు ఆఫీసుకి, తమ్ముడు కాలేజీకి వెళ్ళారు. అమ్మ నిద్రలో ఉంది. నాకేమీ తోచటంలేదు.

ప్రతిరోజూ ఈ టైమ్‌కి నేనూ, శారద కబుర్లు చెప్పుకుంటాం! అయినా సరే, మళ్ళీ విజయ్‌దగ్గరకు వెళ్ళకూడదు అని దృఢనిశ్చయం చేసుకున్నాను. ఏదో నవల తీసుకుని కూర్చున్నాను.

ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. విసుక్కుంటూ వెళ్ళి తలుపు తీస్తే, ఎదురుగా విజయ్! అతను మా ఇంటికి అంతకుక్రితం రెండుసార్లే వచ్చాడు. అదీ నాన్నగారి కోసం.

అలాగే తలుపు పట్టుకుని నిల్చున్నాను ఆశ్చర్యంగా. 'లోపలికి రానివ్వవా?' నవ్వుతూ అడిగాడు విజయ్.

తెప్పరిల్లి అడ్డు తొలిగాను. నాకంటే ముందే డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చి కూర్చున్నాడు. నేను వెనకే వచ్చా అన్నాను 'నాన్నగారు ఆఫీసుకి వెళ్లారు. తమ్ముడు కాలేజీకి వెళ్ళాడు.'

'అలాగా! నేను వాళ్ళకోసం రాలేదు' అన్నాడు నావంకే చూస్తూ.

నేనేం మాట్లాడలేదు. అతనికి ఇంకా నిన్నటి మూడ్ పోయినట్లు లేదు.

'నీకోసమే వచ్చాను' అన్నాడు మళ్ళీ.

నేను మౌనంగా ఊరుకున్నాను.

'ఏం! నాతో మాట్లాడవా?' చిన్న పిల్లని లాలిస్తున్నట్లు అడిగాడు.

'ఏం మాట్లాడను!' శాంతంగానే అన్నాను.

'పోనీ, పోట్లాడు!' తెల్లటి నవ్వు తళుక్కుమనేలా నవ్వి అన్నాడు విజయ్.

నేను కోపంతో ఏదో అనబోయాను. అమ్మ నిద్ర మెలకువ వచ్చిందిలా ఉంది లేచి వచ్చింది. విజయ్‌ని చూసి, ముఖాన ఇంత చేసుకుని పలకరింపుగా నవ్వింది.

విజయ్ కూడా అతివినయంగా మాట్లాడాడు. అమ్మని చూడ్డానికే వచ్చానన్నాడు కాసేపు ఆ మాటా, ఈ మాటా మాట్లాడి, సాయంత్రం అందరూ పబ్లిక్ గార్డెన్స్‌కి వెళ్తున్నారట, వాళ్ళ ఇంట్లో. కమలమ్మగారు నన్నుకూడా తీసుకు రమ్మన్నారట. తను అమ్మని పర్మిషన్ అడుగుదామని వచ్చానన్నాడు. అమ్మ వెంటనే ఒప్పు-

ఉంది. నేను శారదా తరచూ ఎక్కడికైనా వెళ్తూనే ఉంటాం. విజయ్ వచ్చాక, విజయ్‌తో కలిసి చాలా చోట్లకి తిరిగాం. కానీ, ఈసారి వెళటం నాకేమీ ఇష్టం లేదు గానీ, కమలమ్మగారు ప్రత్యేకం కబురు చేసారు కదా అని ఒప్పుకున్నాను.

అంతా చేస్తే, ఆ సాయంత్రం కమలమ్మగారు రానేలేదు మాతో. రఘు, విజయ్, నేను శారదమాత్రం వాళ్ళకారులో బయలుదేరాం. విజయ్ ఇందాక అబద్ధం చెప్పాడా అన్న అనుమానం వచ్చింది నాకు. అక్కడికి వెళ్ళాక 'వాకింగ్' అంటూ శారద రఘు బయలుదేరారు. విజయ్‌కూడా వాళ్ళతో వెళ్తాడనుకుని, నేను బద్ధకంగా ఉంది రాను అంటూ అక్కడే ఒక పాప దగ్గరే కూర్చున్నాను.

వెంటనే విజయ్ కూడా రానన్నాడు. తనకీ అలసటగా ఉందన్నాడు. సరేగా నాకు తోడు అంటూ తనూ అక్కడే కూర్చున్నాడు. నాకు చిరాకేసింది. నేనూ వాళ్ళతో పాటు వెళ్తామా అని ఆలోచించేలోగానే, వాళ్ళిద్దరూ ఏకాంతం దొరికిందిగదా అన్న ఉత్సాహంతో వెళిపోయినట్టున్నారు. నేను, విజయ్ మిగిలాం అక్కడ.

వాళ్ళు కాస్తంతదూరం వెళ్ళాక విజయ్ తాళ్ళవాని వెనక్కువాలి తాపీగా అన్నాడు. 'ఊఁ! ఇప్పుడు చెప్పు.

ఏమిటన్నట్టు చూసాను.

'అదే, నన్ను పెళ్ళి చేసుకోకపోవడానికి గల కారణాలు. అంటే, నన్ను పెళ్ళి చేసుకోవడానికి గల అభ్యంతరాలు.'

నాకీసారి నవ్వాలో, కోపడాలో అర్థం కాలేదు. 'నీకేం పిచ్చా. ఎదవమూ! అవేం మాటలూ!' దీర్ఘంతీస్తూ అన్నాను.

'ఊఁ! నాకు పిచ్చే! నీ పిచ్చి! నువ్వంటే పిచ్చి. మరి నన్నెందుకు చేసుకోవన్నావ్?' సమాధానం అడిగేవరకూ అన్నట్టుంది అతని వాలకం.

'వాళ్ళొస్తారు ఊరుకో!' చిరుకోపంతో అన్నాను.

అతనలా మాట్లాడటం నాకేమీ బాగా లేదు.

'అబ్బ! నేను ఇంత సీరియస్‌గా అడుగుతుంటే, నువ్వు అలా కొట్టిపారేస్తావేం? ఆ అటుగా ఉంది చూపాలి!' అన్నాడు విసుగ్గా. 'సమాధానం చెప్పకపోతే ఏం చేస్తానో తెలుసా?'

నువ్వంటే నాకిష్టం

గడ్డి మునివేళ్ళతో లాగుతూ నిర్లక్ష్యంగా అన్నాను. 'ఏం చేస్తావేం?'

'మంచిగా చెబితే వినకపోతే ముక్కుకి తాడేసి లాక్కెళ్ళి నీమెళ్లో తాళి కట్టేస్తా.'

చటుక్కున అతనివంక చూసాను. చిలిపిగా నవ్వుతున్నాడు. నాకు ఒక్క నిముషం కలవరం మొదలయి, మెల్లిగా అణిగింది.

'సరే! ఇప్పుడు మనా చెప్పు. ఏమిటి నీ అభ్యంతరం?' నా ముఖంలోకి గుచ్చి చూస్తూ అడిగాడు. నేను అతని వంక చూడలేక కళ్ళు దించుకున్నాను.

'ఏం, నేను అందంగాలేనా?' అతని కంఠంలో గూఢంగా గర్వం ధ్వనించింది. నేను అతనికేసి ఓరగాచూసి, అతను నా వంకే చూస్తున్నాడని తెలిసి చటుక్కున చూపు మరల్చుకున్నాను.

'నేను చదువుకోలేదా?' మళ్ళీ అడిగాడు

సమాధానం రాకపోయేసరికి, మళ్ళీ అన్నాడు

'నువ్వు బి. ఏ చదివితే, నేను నీకంటే చాలా ఎక్కువే చదివాను. ఇంకా చదువుతాను' దర్పంగా చెప్పాడు.

నేను మౌనంగా కూర్చున్నాను,

విజయ్ చప్పున ముందుకు వంగి నా ముఖం దగ్గరగా ముఖంపెట్టి అన్నాడు. పై చదువుకి వచ్చేఏడు అమెరికా వెళ్ళాలనుకుంటున్నాను. మనం ఇద్దరం కలిసి వెళ్దాం పద్మా!' చాలా ఆప్యాయంగా చెప్పాడు.

నన్ను కాదన్నట్టు, నేను ఎటో చూస్తూ ఉన్నాను. అతనికి కోపం వచ్చినట్టుంది 'మాట్లాడవేం!' అని రెట్టించాడు.

అప్పటికీ నేను మౌనంగా ఉన్నాను. 'నేను నాభార్య, బిడ్డల్ని పోషించలేనని నీకు అనుమానమా? కాస్తంత ఎగతాళిగా అడిగాడు.

ఇతని దర్పానికి అంతెక్కడ!

అతని మాటలు నన్ను ఇబ్బందిలో పెడుతున్నా పైకిమాత్రం, హాస్యంగా తీసుకున్నట్టు ఉండాలని లేలిగ్గా నవ్వేసాను.

విజయ్ నావైపు రోషంగా చూసాడు. కింది పెదవి పై పంటితో నొక్కుకుంటూ కిలా నవ్వకు' అన్నాడు.

నేను ఇంకా నవ్వి అన్నాను 'పెళ్ళాడాలంటే ఈ క్వాలిఫికేషన్స్ చాలన్న మాట!'

'నేను నిన్ను గాఢంగా, అతిగాఢంగా, గాఢాతిగాఢంగా ప్రేమిస్తున్నాను ప్రేయసీ! నీ ప్రేమే నాకు ఊపిరి. దానికోసం సముద్రాలైనా ఈదేస్తాను. పర్వతాలు దాటేస్తాను. కొండల్ని పిండేస్తాను. నువ్వేం చెయ్యమంటే అది చేసేస్తాను. నువ్వే నా ప్రాణం, నా జీవం. నాదైవం...'

నేను తెల్లబోయి చూస్తున్నాను. విజయ్ వైపు. అతను నవ్వా 'ఇలాంటి డైలాగ్స్ చెబితేగాని నమ్మవా?'

నేను కోపంగా ముఖం తిప్పుకున్నాను. విజయ్ చేతులు దులుపుకుని సరిగ్గా నా ఎదురుగా కూర్చుని చెప్పాడు 'నువ్వన్నట్టు ఈ క్వాలిఫికేషన్స్ చాలవు పద్మా! అంతకంటే ముఖ్యమైన క్వాలిఫికేషన్ నాకుంది.'

క్షణం ఆగి మళ్ళీ అన్నాడు 'నువ్వంటే నాకు చాలా ఇష్టం. నిన్ను పువ్వుల్లో పెట్టి చూసుకుంటాను. నిన్ను ఎప్పుడూ సంతోషంగా ఉంచడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. నిన్నెప్పుడూ నొప్పించను. నేను చాలా మంచి భర్తని, సిన్సియర్ భర్తని అవుతాను. నిజం!'


విజయ్ శీఘ్రంలో అన్నమాటలు నాలో ఏదో కలవరం లేపింది. అటువంటి కలవరం నేనింతకుముందు ఎరగను. ఏదో చెప్పలేని భావం గుండెల్లో పొంగింది. అది నా ముఖంలో కూడా కనిపించి ఉండాలి. ఆ భావం నాకు బాధగా ఉందో, ఆనందంగా ఉందోకూడా చెప్పలేని స్థితి, ఆ భావంతో ఉక్కిరిబిక్కిరి అయి తేరుకునేసరికి కాస్త సమయం పట్టింది.

విజయ్‌కేసి చూసాను. ఇంతకుముందు ఎప్పుడూ అతని ముఖం అలా లేదు. నావైపే చూస్తున్నాడు. నాకు చాలా క్రొత్తగా కనిపించాడు.

నేను తమాయించుకుని అన్నాను 'నువ్వు నాకంటే చిన్నవాడివి.'

విజయ్ వెంటనే అందుకున్నాడు 'నేను నీకంటే చాలా పొడుగున్నాను. నీకంటే లావుగానే ఉన్నాను. మరి నీకంటే నిస్సందేహంగా పెద్దవాడినే'

'అయితేనేం, సంవత్సరం చిన్నవాడివి వయస్సులో!'



టామ్కాన్ క్షణంలోవాడు కోదగిన చింతపండు

- వెంటనే కమ్మదనం కలిగించే టామ్కాన్ వాడండి. మామూలు చింతపండు యొక్క స్వచ్ఛమైన సారం టామ్కాన్
- టామ్కాన్ ఉపయోగించుటకు 5 సెకండ్లు చాలు. మామూలు చింతపండయితే, నాన బెట్టి, పిసికి, పులుసు తీయటానికి 10 నిమిషాలకు పైగా కావాలి
- టామ్కాన్ శుచిగా పరిశుభ్రంగా ఉంటుంది దుమ్ము, పురుగులు, గింజలు, పిప్పి ఉండవు.
- టామ్కాన్ వాడితే, పిసికి చేతులనిండా చేసుకొనవలసిన బాధ తప్పుతుంది.
- కూరలు, పప్పు, సాంబారు, చారు మొదలగు వాటికి టామ్కాన్ అద్భుతమైన కమ్మదనం కలిగిస్తుంది
- టామ్కాన్ ఎంతో ఆదా. ఆరుగురికి సరిపోయే వంటకం చేయటానికి ఒక చెమ్చాడు టామ్కాన్ సరిపోతుంది
- 450 మరియు 225 గ్రాముల సీసాలలో. అన్ని దుకాణాలలోను లభిస్తుంది.



వంట తరగతులను నడుపుతున్న శ్రీమతి. అనుమప్పా పింటో మంగుళూరు నుండి చెప్తున్నారు. "టామ్కాన్ అప్రతిమ రుచిని నా అన్ని ఆహార పదార్థములకు ఇస్తుంది. నేను ప్రతి గృహిణికి తప్పక టామ్కానే వాడ మని సిఫారసు చేస్తున్నాను."

ఉత్పత్తిదారులు

ఫుడ్ కాన్సెన్ట్రేట్స్ (ఇండియా)

బి-49 ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, బెంగుళూరు-10

Interpub FCI 3A TEL

నువ్వంటే నాకిష్టం

'నాన్సెన్స్! ఈ సంవత్సరం కూడా ఏం చేస్తుందంటావ్? మింగేస్తుందా?' విసుగ్గా అన్నాడు.

నేను ఆదేమి పట్టించుకోకుండా తాపీగానే చెప్పాను 'మింగెయ్యగా గాని దావాపు అంతపనీ చేస్తుంది. నీకంటే ఆలోచనల్లో, అభిప్రాయాల్లో, మంచి చెడుల విచక్షణలో సంవత్సరం పెద్దదాన్ని.'

కోపంతో రెచ్చిపోయాడు విజయ్. 'కనిపిస్తూనే ఉంది నీ పెద్దరికం, విచక్షణాజ్ఞానం, ఆలోచనలూ అన్నీ!' ఎగతాళిగా నవ్వాడు.

కాస్త ఆగి అన్నాడు 'ఏం పాపా, భర్తకంటే భార్య వయస్సులో పెద్దదవటానికి వీల్లేదన్న ఏ బి. సి. నాటి బూజు అభిప్రాయంలోనే తెలుస్తోంది నువ్వెంత చిన్నదానివో! నువ్వింకా చాలా పెరగాల్సి ఉంది!'

నేను చిన్నబుచ్చుకున్నాను.

'వరహీనం...' అంటూ చెప్పబోయాను మధ్యలోనే నా మాటలు కొట్టేసాడు విజయ్. 'చూడు పిల్లా! ఇవన్నీ పాత చింతకాయ పచ్చడి ఖబుర్లు. నీకు బాగా వంటబట్టాయి.'

ఇక లాభం లేదు. ఆఖరి అస్త్రం ప్రయోగించాలి మరి నోరెత్తకుండా,

'సరే, దీనికేం సమాధానం చెబుతావ్?' అవునా కాదా అని సందేహిస్తూ చూసాను.

'దేనికి?' అన్నాడు విజయ్.

సిగ్గు, బిడియం ప్రక్కకునెట్టి అన్నాను 'నువ్వు నాకంటే చిన్నవాడివి కదా, నే నెప్పుడూ నిన్ను చిన్న వాడివిగానే చూసాను. మరో అభిప్రాయం నాకు లేదు.'

'ఏ అభిప్రాయం' మొండిగా అడిగాడు.

ఒళ్ళు మండింది నాకు. అ... నా ... ంగా అన్నాను.

'నిన్ను చూస్తే ... కేవ ... డా పాపవిత్రం కలగలేదు. ప్రేమభావం లేదు. నువ్వు కలిగించలేవు. దానికి కారణం నువ్వు నాకంటే చిన్నవాడివి కావడమే!'

విజయ్‌వంక చూసే ధైర్యంలేక దిక్కులు చూసాను. కానీ ఇది నిజంకాదు. కాదని నాకు తెలుసు. ఇదే నిజమయితే ఇంకా నాక అంతటి కలవరానికి లోనయి ఉండేదాన్ని కాదు.

విజయ్ నెమ్మదిగా అన్నాడు: 'నాకేసి చూడు మరి! దానికి సమాధానం చెబుతాను'

తప్పని సరిగా అతనికేసి తిరిగాను. అతని పెదవులమీద, కళ్ళలోను నవ్వు మెరుస్తోంది. అది నన్ను మరింత కంగారు పెట్టింది.

'నువ్వన్నది నిజమేనా?' నవ్వుతూనే అడిగాడు

నేను శక్తినంతా కూడదీసుకుని 'నిజమే' నని గొణిగాను.

అతనేం మాట్లాడలేదుగాని, చటుక్కున వంగి నా పెదవులమీద తన పెదవులు ఆనించాడు. అంతా క్షణంలో జరిగింది. దావాపు రెండు నిమిషాలేమో, నాకు స్పృహ తప్పినట్లయింది. నేను ఏస్థితిలో ఉన్నానో నాకు తెలియలేదు. ఒళ్ళంతా చిరుచెమటలు పోసాయి. కానీ, ఏదో తియ్యనిభావం ఒళ్ళంతా నిండింది. అలా ఎంతసేపు ఉన్నానో నాకే తెలియదు. నా మనసు అధీనంలోకి వచ్చేసరికి విజయ్ మాట్లాడుతున్నాడు.

'ఇప్పుడు చెప్పు. నువ్వన్నది నిజమేనా?' అతని కళ్ళలో విజయగర్వం తొణికిసలాడింది.

అది పబ్లిక్ పార్క్ కదా, ఎవరైనా చూసారేమోనని చుట్టుప్రక్కల చూసాను. మేము పొదచాటుగా ఉండటం మూలానా ఎవరూ పట్టించుకున్నట్లు లేదు.

నాకు ఇంకేం మాట్లాడాలో తెలియలేదు. ఇంక ఏం మాట్లాడినా అనవసరమే! నేనేమిటో విజయ్‌కి తెలిసిపోయింది.

నేను దూరంగా చూస్తూ కూర్చున్నాను.

విజయ్ మళ్ళీ ఏదో చెబుతూనే ఉన్నాడు: 'నిన్ను మొదటిసారి చూసినప్పుడే, అంటే అప్పుడు నాకు పదేళ్ళనుకుంటా నువ్వు ... నవ్వావు. మొదటిసారి నిన్ను ఏప్రిల్ నెలలో చూసాను. ఎంతో నెమ్మదిగా ఎవరితోను ఎక్కువ కలవకుండా ఉండేదానివి. నిన్ను నేను అప్పటినుంచే ప్రేమిస్తున్నా ... నాకీభావం ఫలానా అని తెలీదు. మరీ క్రితంసారి వచ్చినప్పటి నుంచీ నిన్ను చూడకుండా ఉండలేనంత కష్టంగా అనిపించింది తెలుసా? నువ్వంటే నాకెంతో ఇష్టం!'

'అబ్బబ్బ! ఎన్నిసార్లు చెబుతావు సోది!'

విసుక్కున్నాను.

'నువ్వు నన్ను పెళ్ళి చేసుకునేంత వరకూ?

'ఆ తర్వాత చెప్పనన్నమాట!' నవ్వాను. విజయ్ మాత్రం నిశ్చలంగానే అన్నాడు 'ఊహుఁ! మాటల్లో చెప్పను. చేతల్లో చూపుతాను.'

మళ్ళీ అన్నాడు 'అయితే, పెళ్ళికి నువ్వు ఒప్పేసుకున్నట్టే నన్నమాట!'

ఏరే, మళ్ళీ మొదటికి వచ్చింది వ్యవహారం! ఏం మాట్లాడను? వీళ్ళు ఇంకా రారేం?

విజయ్ తలక్రింద చేతులు పెట్టుకుని పడుకుని చెబుతూనే ఉన్నాడు. భవిష్యత్తులో తను వేసుకున్న ప్లాన్సు. మారబోయే బంగారు దాంపత్య జీవితం. ఇంకా ఏమిటేమిటో...... అతని మాటలు ఇంకా కాస్సేపు వింటే నేనేమయిపోతానో నాకే తెలియలేదు. లేచి నిలబడి శారదా వాళ్ళకోసం చూసాను. దూరంగా వస్తూ కనిపించారు.

విజయ్ మాటలకి అడ్డుపడుతు చెప్పాను వాళ్ళు వస్తున్నారని. అతను అయిష్టంగానే లేచి నా చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. నేను వదిలించుకున్నాను విసురుగా 'వాళ్ళు చూస్తారు!'

అతని కళ్ళు కొంటెగా మెరిసాయి. 'ఏం, చూస్తే? నేను నీకంటే చిన్నవాడినేగా!' వెక్కిరింతగా అన్నాడు. నా ముఖం ఎర్రబడింది.

ఇద్దరం వాళ్ళకి ఎదురు వెళ్ళాం...అమ్మయ్య! ఇప్పటికా వచ్చారు! నాకెంత బోర్ కొట్టిందో తెలుసా?' అన్నాను.

విజయ్ ఏమీ మాట్లాడలేదు. అతను మామూలుగానే ఉన్నాడు గానీ, నాకే ఏమిటో క్రొత్తగా, ఇబ్బందిగా ఉంది. వాళ్ళని ఏదో మోసం చేస్తున్నట్టు ఫీలయ్యాను.

నేను ఊరుకోకుండా మళ్ళీ అన్నాను శారదతో 'ఎంత బోర్ కొట్టిందో తెలుసా నాకు?' విజయ్ నావంక కోపంగా చూసాడు. నేను నవ్వుకొన్నాను.

విజయ్ అన్నాడు 'అబ్బ! ఈ పద్మకి ఎలా ఎంటర్‌టైన్ చెయ్యాలో కూడా తెలీదు. చాలా మౌనంగా ఉంటుంది.' విసుగ్గా ముఖం పెట్టాడు. నాకు చాలా కోపం వచ్చింది. అతనివైపు చుర చుర చూసాను. అతను కళ్ళతో నవ్వుతున్నాడు.

'అదేమిటి? పద్మ మంచి కాన్వర్సేషనలిస్ట్ తెలుసా? గంటలు నిముషాల్లా ఉంటాయి తనతో ఉంటే!' అంది శారద.

'అబ్బో!' అంటూ వెక్కిరింతగా కళ్ళెగరేసాడు విజయ్. నేనేమీ పట్టనట్టు కూర్చున్నాను.

ఇంటికి రాగానే నిలువుటద్దం ముందు నన్ను నేను చాలా సేపు పరిశీలించి చూసుకొన్నాను. విజయ్ వంటి వాడిని ఆకర్షించగల ప్రత్యేకత నాకేమీ కనబడలేదు.

ఆ రాత్రి నాకు నిద్ర పట్టలేదు. ఆలోచిస్తూనే ఉన్నాను. క్రితం రాత్రి వరకూ ఎంత ప్రశాంతంగా నిద్రపోయేదాన్ని! మనసులో ఏదో అలజడి! ఏదో భయం! ఏదో బాధ! ఇవన్నీ కాక వీటి వెనకగా ఎక్కడో ఏదో ఆనందం! విజయ్‌ని మర్చిపోలేకుండా ఉన్నాను.


విజయ్ తల్లిదండ్రులు కళ్ళలో మెదిలారు. ఈ సంగతి తెలిస్తే వాళ్ళెంతబాధపడతారు! ఏ తల్లిదండ్రులు ఒప్పుకొంటారు తమ కొడుకు తనకంటే పెద్దదాన్ని చేసుకుంటానంటే! అసలు విజయ్ మాత్రం! ఏదో యువకరక్తం కాబట్టి ఇలాంటి పిచ్చి అభిప్రాయాలు వస్తుంటాయి. అవి నేను నిజమేనని నమ్మితే...! కొన్నాళ్ళయ్యాక, అతనే, నేనెప్పుడైనా ఎదురైతే సిగ్గుపడతాడేమో! సిగ్గుపడడేమో! అతనికి సిగ్గేమిటి? అసహ్యపడతాడేమో బహుశా! 'ఈ అమ్మాయిని ప్రేమించావని నేను అప్పుడు ఎలా అనగలిగానబ్బా!' అని ఆశ్చర్యపడతాడేమో! అమ్మ, నాన్నగారు కూడా ఇలాంటిది జరిగిందంటే బాధపడరూ!

ఇంత ఆలోచించాక నామీద నాకే కోపం వచ్చింది. విజయ్‌కి బుద్ధి లేదనుకుంటే నా కంతకంటే బుద్ధి లేదు. అసలు అతనితో అంత చనువుగా ఎందుకుండాలి? అంత చొరవ ఎందుకివ్వాలి? నాకేదో అన్యాయం జరిగినట్టుగా అనిపించింది. నాకు తెలియకుండానే వెచ్చటి కన్నీరు దిండుమీద పడింది. ఇప్పుడేమనుకొని ఏం లాభం? ఇకనైనా బుద్ధిగా మెలగాలి.

ఒక శారదా వాళ్ళ ఇంటికి వెళ్ళకూడదు. విజయ్‌ని కలవకూడదు. అహఁ! అసలు అవసరం లేదు. వాళ్ళే ఇక్కడికి వస్తారు. అదీకాక శారద ఏమైనా అనుకుంటుంది. విజయ్‌తో ఒంటరిగా కలవకూడదు. అవసరం అయితే తప్ప మాట్లాడకూడదు.

ఇప్పుడు నా మనసు తేలిక పడ్డట్టుంది కానీ, ఏదో పోగొట్టుకున్నాననే బాధగా ఉంది. కాస్సేపయ్యాక నిద్ర పట్టింది.

ఆ మర్నాటినుంచీ నేను తీసుకున్న నిర్ణయాలు అక్షరాలా అమలులో పెట్టాను.



నువ్వంటే నాకిష్టం

కాని దాని కెంతో కష్టపడవలసి వచ్చింది; విజయ్ నన్ను పలకరించడానికీ, ఏకాంతంగా మాట్లాడడానికి ఎంతో ప్రయత్నం చేసాడు. నేను సాగనివ్వలేదు. అతనూ ఇది కనిపెట్టాడు. చాలా ముభావంగా ఉండటం మొదలుపెట్టాడు.

ఒకరోజు నేను, శారద, విజయ్ కూర్చుని మాట్లాడుతూంటే హాల్లో ఫోన్ మ్రోగిందని శారద వెళ్ళింది. నేనూ చటుక్కున లేచి తన వెనకే వెళ్ళబోయాను. విజయ్ 'నువ్వెందుకు—? నువ్వు కూర్చో!' అంటున్నా వినిపించుకోనట్టు వచ్చి హాల్లో శారద ప్రక్కనే నిల్చున్నాను. విజయ్ కూడా బయటికి వచ్చి గది గుమ్మానికి ఆనుకొని నాకేసి చూస్తూ నిలబడ్డాడు. అది కోపమో మరేమిటో నా కర్థం కాలేదు.

విజయ్ రేపు వెళ్ళిపోతాడనగా, ఆవాళ గండిపేటకి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకున్నారు. నన్నూ రమ్మంది శారద. నేను రానన్నాను. కాని తను వదలకుండా వచ్చి అమ్మను అడిగింది. వాళ్ళమ్మచేత కూడా రికమెండ్ చేయించింది. నాకు వెళ్ళటం తప్పనిసరి అయింది. విజయ్ మాత్రం రమ్మనిగాని, వద్దనిగాని అనలేదు. తనకి పట్టనట్టు ఊరుకున్నాడు. అసలు నేనెవరో తనకి తెలియనట్టు ఉండిపోయాడు. అతనికి చాలా కోపం వచ్చిందని గ్రహించాను.

తీరా అక్కడికి వెళ్ళాక శారద అమ్మగారు, నాన్నగారు గెస్ట్‌హౌస్‌లో ఉండిపోయి, బయటికి రామన్నారు. శారద నీళ్ళలో ఆడుకోవాలంది. తనవెంట రఘు బయలుదేరాడు. శారద విజయ్‌ని, నన్నూ రమ్మంది. విజయ్ బయలుదేరాడు. అందుకని నేను రానన్నాను. కాని శారద ఊరుకోలేదు. శారద అమ్మ, నాన్నగారు కూడా 'మాతో ఉంటే నీకు తోచదు. సరదాగా పిల్లలంతా వెళ్ళి ఎంజాయ్ చెయ్యండి' అన్నారు.

నలుగురం నీళ్ళదగ్గరికి వెళ్ళాం. శారద చాలా ఉత్సాహంగా ఉంది. గబగబ నీళ్ళలోకి వెళ్ళి వాళ్ళు ముగ్గురూ ఒకళ్ళమీద ఒకళ్ళు నీళ్ళు చల్లుకుంటూ కేరింతలు కొడుతున్నారు. వాళ్ళని చూస్తూ అక్కడున్న పెద్ద బండలమీదే నిల్చుండిపోయాను. శారద నన్నూ నీళ్ళలోకి రమ్మంది. నేను రానన్నాను. చాలాసేపు బతిమిలాడి విసుక్కుని ఊరుకుంది. విజయ్ నాతో మాట్లాడనే లేదు. కనీసం నావైపు కూడా చూడలేదు. నేనిది గ్రహించాను.

కాసేపు అక్కడే నుంచుని, ఇవతలకి వచ్చి ఒక పెద్ద చెట్టుక్రింద కూర్చున్నాను. వాళ్ళ కేకలు లీలగా వినబడుతున్నాయి, కాని, వాళ్ళు కనబడటం లేదు. అక్కడంతా ప్రశాంతంగా ఉంది. కనుచూపుమేరలో ఎవరూ లేరు. నేను తెచ్చిన మాగజైన్ తిరగేస్తూ, ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాను. మెల్లగా గాలి వీస్తోంది. నాకు మత్తుగా ఉండి చెట్టు మొదలుకి ఆనుకుని కళ్ళు మూసుకున్నాను.

అయిదు నిముషాలకి వెనకగా అడుగుల చప్పుడైతే చటుక్కున కళ్ళు తెరిచి చూసాను. పాంటు పైకి మడచుకుని, చెప్పులు చేత్తో పట్టుకుని విజయ్ గబగబ నా వైపే వస్తున్నాడు. నేను లేచి సరిగ్గా కూర్చునేసరికే నాదగ్గరకు వచ్చేసి నా ప్రక్కనే కూర్చున్నాడు.

నాకేం చెయ్యాలో తెలియలేదు. అతను అలా వచ్చేస్తాడని నేను అనుకోలేదు. ఏం చేస్తామా అని ఆలోచించేలోపే అతను మాట్లాడటం మొదలుపెట్టాడు.

'నీకంత కోపం తెప్పించే పనులు నేనేం చేసాను. నాతో మాట్లాడటం మానేసావ్?'

నవ్వుతూ అన్నాడు మళ్ళీ. 'కోల్డ్‌వార్ ప్రకటించినట్లు లాగుందే.'

నేనేదైనా మాట్లాడతానని ఆగి చూస్తున్నాడు. నేనేం సమాధానం చెప్పకపోయేసరికి, తిరిగి రెట్టించాడు 'నాతో మాట్లాడదల్చుకోలేవా?'

అయినా నేనేం మాట్లాడలేదు.

'పోనీ నేను చేసిన తప్పేమిటో చెప్పి మాట్లాడటం మానెయ్'

నేను మౌనంగనే ఉన్నాను. తిరిగి అతనే అనునయంగా అన్నాడు. 'చూడు పద్మా! నువ్విలా మూగనోము ఎందుకు పట్టావో తెలీటంలేదు. ఈ నాలుగురోజుల్నుంచీ నేనెంత బాధపడుతున్నానో నీకు తెలుసా?' అతను ఎలా బాధపడుతున్నాడని అతని కంఠస్వరమే చెబుతోంది. నా మనసు కరిగిపోతోంది. లాభం లేదు. ఇక్కడ ఉండటం క్షేమం కాదు.

లేచి నిలబడ్డాను వెళ్ళిపోవడానికి. విజయ్ చటుక్కున నా చెయ్యి పట్టుకుని లాగుతూ అన్నాడు 'ప్లీస్! పద్మా! వెళ్ళిపోకు.' చాలా అర్థింపుగా ఉంది కంఠం. 'ప్లీస్! వెళ్ళొద్దు. నీతో మాట్లాడాలి.'

'నాకు తెలుసులే ఏం మాట్లాడాలో! చెయ్యి విడువు నే వెళ్ళాలి.' వీలైనంత విసుగు తెచ్చిపెట్టుకుంటూ అన్నాను.

'దయచేసి వెళ్ళిపోకు' ఒక్కసారిగా లాగాడు నా చేతిని. నేను వెళ్ళి అతని దగ్గరగా కూలబడ్డాను. చాలా కోపంగా అతనివైపు చూసాను గాని, అతని ముఖం చూస్తే నా కోపం ఎగిరిపోయింది. ఇక కూర్చోకపోతే ఊరుకోడు. బలవంతంగా కూర్చోబెడతాడు. దానికోసం అతనేమైనా చెయ్యగలడు.

నేను బుద్ధిగా సర్దుకుని కూర్చున్నాను. విజయ్ తృప్తిపడి తనూ సరిగా కూర్చున్నాడు.

'నేను రేపు వెళ్ళిపోతున్నాను. నీకు తెలుసుకదా. ఇప్పుడా నువ్వు నాతో పంతం కట్టి మాట్లాడకపోవడం! నీతో ఒంటరిగా మాట్లాడాలని ఎంత ప్రయత్నించానో తెలుసా? ఎందుకలా తప్పుకు తిరిగావ్?' చాలా నెమ్మదిగా, నిష్ఠూరంగా అన్నాడు.

నేను అతనివైపు చూస్తున్నదాన్నల్లా ముఖం తిప్పుకున్నాను.

'నువ్వు మహా మొండిదానివి నీ మొండితనానికి విరుగుడు చెప్పనా?' అతని కంఠం మారింది. ఇందాకటి అర్థింపు పోయి, కొంటెదనం తొంగిచూసింది.


'అమాంతం నిన్ను పెళ్ళాడెయ్యాలి. అప్పుడుగాని నువ్వు దారిలోకి రావు.'

అతని వంక చూసాను. నవ్వుతున్నాడు. నవ్వుతున్నప్పుడు విజయ్ ఎంత అందంగా ఉంటాడు!

ఈ ఆలోచన రాగానే నన్ను నేను తిట్టుకున్నాను. నేను చేసుకొన్న నిర్ణయాలు గాలిలో కలుస్తున్నాయి. నా మనసు నేను చెప్పినట్టు వినడం లేదు.

(ముగింపు పై వారం)

కలిసి పయనించటం లాభదాయకం!



మీరు ఒక గుంపుగా ప్రయాణం చేస్తే ఎయిర-ఇండియా వారి ఎఫినిటీ గ్రూప్ స్కీము క్రింద తక్కువ, చాలా తక్కువ చార్జీలు చెల్లించవలసి ఉండును.

ఎటువంటి గుంపులు ఇందుకు అర్హులు ?

మీ గుంపులో కనీసం 15 మంది సభ్యులైనా ఉండాలి. మిరంతా కనీసం 6 మాసాల పాటైనా ఒకే స్కూలు/కాలేజి, ఇన్‌స్టిట్యూట్, ఫర్మ్, క్లబ్, సొసైటీ, కార్పొరేషన్, అసోసియేషన్ లేక సమాఖ్యకు చెందినవారై ఉండాలి.

ఎటువంటి ప్రయోజనానికి ?


ఒక కాన్ఫరెన్స్ లేక కన్వెన్షన్‌కు హాజరవ్వటానికి గాని లేక కులాసా కోసం గాని మీరు ప్రయాణం చెయ్యదలచినట్లైతే మీకా తగ్గింపు సమపాయం లభించగలదు. ఎయిర్-ఇండియా మీ గుంపులో భాగముగా మీ భార్య/భర్త మరియు పిల్లలను గూడా చేర్చటానికి అంగీకరించగలదు. నిజంగా మీరు ఎంతో డబ్బు—కొన్ని సెక్టర్లలో ఒక్కొక్క ఛార్జీ మీద రు. 2000 లకు పైగా—ఆదా చేసుకోగల్గుతారు.

జిఐటిని గురించి మీ ట్రావెల్ ఏజెంటును సంప్రదించండి. గ్రూప్ ఇంక్లూజివ్ టూర్ స్కీము క్రింద కలిసి ప్రయాణం చేసే 10 మంది గల గుంపుకు విమాన ఛార్జీలలో, హోటల్ బుక్కింగులలో, వివిధ ప్రదేశాలను చూడటానికి ఏర్పాటుచేసిన టూర్లలో తక్కువ రేట్ల ప్రయోజనం మీకు లభిస్తుంది మీ ట్రావెల్ ఏజెంటు 21-రోజుల యూరపు పర్యటనను కేవలం రు. 5,600లకు మాత్రమే ఏర్పాటుచేయగలదు.

మీ స్థానిక ఎయిర్-ఇండియా ఆఫీసు లేక మీ ట్రావెల్ ఏజెంటును పూర్తి వివరాలకై సంప్రదించండి. కలిసి ప్రయాణం చేయటం ఎంతో లాభదాయకమని మీరు తెలుసుకోగల్గుతారు.

ఎయిర్-ఇండియా

మిమ్మల్ని ప్రేమించే ఎయిర్ లైన్



■ రమ శకుంతలా వాళ్ళ ఇంటికి స్నేహంగా వెళ్ళి తన పెళ్ళి శుభ లేఖ ఇచ్చింది.

శకుంతల తల్లి పద్మావతమ్మగారు; 'కట్నమెంత రమా?' అని అడిగింది.

'ఎంత గొప్ప సంబంధమైనా, కట్నం ఇవ్వాలన్న వాణ్ణి నేను చేసుకోనని మొదటే చెప్పేశాను మా నాన్నగారితో.' అంది రమ.

'ఐతే కట్నం అడగని సంబంధమే దొరికిందన్నమాట...మీనాన్నగారు అదృష్ట వంతులు.'

కట్నం పుచ్చుకోవడం కన్యను కించ పరచడం' అనే వరులు ఇప్పుడు చాలామంది ఉన్నారమ్మా. అందం, చందం, చదువూ, సంస్కారం ఉన్న రమాదేవికి! కట్నంకోరని పెళ్ళి కొడుకు రావడంలో ఆశ్చర్యం లేదు' అన్నాడు శకుంతల అన్నగారు ఆనందరావు.

రమ, 'వెళ్ళొస్తానండీ మరి...శకుంతలని పంపితే చాలనుకుంటారేమో. మీరంతా రావాలి.' అంటూ మరీ మరీ చెప్పి వెళ్ళింది.

చిత్రమేమిటంటే. అది ఇంతకీ కట్నం లేని పెళ్ళికాదు! పురోహితుడు కన్యా ప్రదాతతో 'రాజశేఖరంగారూ, వరదక్షిణ సమర్పించవలసిన సమయం వచ్చింది' అనే వరకూ కట్నం ఉన్నదన్న సంగతి తెలిసింది కాదు.

ఆనంద్ శకుంతలతో, 'ఏమే చెల్లాయ్, కట్నం లేదందిగా రమాదేవి?...... కోతలు కోసిందన్నమాట!' అన్నాడు.

'అలాంటిది కాదన్నయ్యా రమ; కట్నం ఇవ్వొద్దామంటే వద్దు అనుకోదేమోనని, [illegible] లేదన్నారేమో' అంది శకుంతల.

కట్నమెంతో తెలుసుకోవాలన్న కుతూ హలంతో పెళ్ళి పందిట్లో ఆబాలగోపాలం ఒక్కక్షణం నిశ్శబ్దంగా ఉండిపోయారు.

రాజశేఖరంగారు దిక్కులు చూస్తూ 'మా అబ్బాయి వెళ్ళినవాడు అక్కడే ఉండి పోయాడు!' అని విసిగారు.

'భానుమూర్తి ఇక్కడికి [illegible]

'తెలుసులెండి. ఆలస్యం కాకుండా, ఆ నిర్ణయించుకున్న పదివేలూ చదివించండి' అంటూ రాజశేఖరంగారు వెండి పళ్ళెంలో కొన్ని నోట్ల కట్టలను అందించారు.

'పదివేలే!' అన్నాడొకడు మెల్లిగా. వాడి పక్కవాడు; బోలెడు భూమీ; ఒక్కడూ ఉన్న సంబంధం మరి; 'పదివేలు' అంటే ఆశ్చర్యపడవలసినంత గొప్పరేటు ఏమీకాదు' అన్నాడు.

'ఆనంద్, 'పదివేలంటే టూమచ్చే అనిపిస్తోంది నా మటుకి' అన్నాడు శకుంతలతో. 'టూమచ్ ఏమిటన్నయ్యా? వస్తువును విక్రయించడానికి ఒప్పుకున్న

వాళ్ళు వచ్చినంత దాకా ఆగుతారు!' అంది శకుంతల.

'పెళ్ళికొడుకులు బజార్లో అమ్ముడుపోయే వస్తువులంటావ్?'

' 'వస్తువు' అనే పదం నీకు నచ్చకపోతే 'జంతువులు' అందాం పోనీ!' అని హేళనగా సమాధానమిచ్చింది శకుంతల.

రమ తల్లితో మెల్లిగా 'అమ్మా'అంది.

'ఏమే?'

'కట్నం లేదన్నావ్ నాతో?'

'తరువాత చెబుతాలే...'

వరుని తండ్రి గౌరీపతిగారు కరెన్సీ నోట్లు లెక్క చూసి, 'బావగారూ, 'పది వేలు అని చదివించి, తొమ్మిది వేలే ఇచ్చారేమిటి?' అన్నాడు నిర్మొగమాటంగా.

రాజశేఖరంగారు సగం చచ్చినవాడికిమల్లే ఐపోయి, 'తమతో ఇందాకా మనవి చేసుకున్నాను కదండీ? అప్పిస్తానని నమ్మించిన షావుకారు ఆఖరి క్షణంలో వస్తే ఆ తొందరలో మా మాట మరిచిపోయినట్టున్నారు వెళ్ళిపోయాడు. అప్పుడు వాళ్ళనూ వీళ్ళనూ అడిగి తెచ్చాను కానీ ఇంకా రెండు వేలు తక్కువయాయి. షావుకారు రావడంతోనే ఆ రెండు వేలూ పుచ్చుకొని సర్దుబాటు చేస్తాను అని తమతో మనవి చేశాను.'

'సి. మే. కాసి కదంతా కుదరదని చెప్పేశానుగా. తీరా పీటలమీద కూర్చున్నాక ఇలా దగా చేస్తారా?'

'క్షమించాలి బావగారూ. ఇందులో దగా యేం లేదు. మీరు కుదరదన్నారనే మా భానుమూర్తిని మారువాడీ దగ్గరకు పంపేను మా వాడికోసమే ఎదురు చూస్తున్నాను... సుముహూర్తం ఆసన్నమౌతోందని పది వేలూ చదవమన్నాను. పీటల మీది నుంచి లేవకుండానే మా వాడు వచ్చేస్తాడు.'

'అదేం పనికిరాదు. ఆ రెండు వేలూ వచ్చినప్పుడే సుముహూర్తం! ఆ లోగా వాడు ముళ్ళూ పడనియ్యను!' అన్నారు గౌరీపతిగారు.

ఆనంద్ చటుక్కుని, 'పోనీ రెండు ముళ్ళే వెయ్యించండి' అన్నాడు కొంటెగా.

పందిట్లో వాళ్ళంతా ఫక్కుమని నవ్వేరు గౌరీపతిగారు ఉగ్రుడై ఆనంద్ వైపు తిరిగి "మధ్య నువ్వెవడివోయ్ పానకంలో పుడకలాగ?' అన్నారు.

'నేనాండీ. నన్ను ఆనందరావంటారు. పెళ్ళికుమార్తె అన్న భానుమూర్తి ఉన్నాడు చూడండీ, అతడూ నేనూ క్లాసుమేట్సుము. వచ్చేనెలలో ఫైనలియరు పరీక్షకు కూర్చుంటున్నాం. ఇంకా వివరాలు కావలిస్తే మనవి చేస్తాను' అన్నాడు ఆనంద్.

రాజశేఖరంగారు ఆనంద్‌తో, 'నువ్వూరుకో బాబూ.' అని అనునయిస్తోండగా భానుమూర్తి ప్రవేశించి 'ఆ మార్వాడీ బంగారం మీదగాని అప్పు ఇవ్వనన్నాడు' అని సంగతి చెప్పేడు. రాజశేఖరంగారి తోబుట్టువు శేషమ్మ తన వడ్డాణం తీసి ఇచ్చింది. 'నీనగ ఇవ్వడమేమిటి వదినా?' అంటూ పెళ్ళికుమార్తె తల్లి తన కాసులపేరు తీసింది. 'ఇప్పుడు నగలు వెడితే సుముహూర్తానికి అందుకోలేడు' అన్నాడు కన్యాదాత.

'ఐతే వియ్యంకుడుగారూ, ఆ మార్వాడీకి బదులు మీరే రెండు నగలూ ఉంచుకోండి. మిగతా రెండువేలూ ముట్టాక మాకు ఇచ్చెయ్యవచ్చు.' అంది శేషమ్మ.

గౌరీపతిగారు ఒప్పుకోలేదు. 'అదేం బంగారమో, ఎంత చేస్తుందో?... సుముహూర్తానికే పెళ్ళి ఐపోవాలని ఏముంది? సొమ్ము సర్దుబాటైన తర్వాతే అప్పుడు చెయ్యవచ్చు.'

రాజశేఖరంగారికి కళ్ళనీళ్ళు కమ్మేయి. శకుంతల, 'ఇంతవరకూ వచ్చాక ఈ పెళ్ళికొడుకు మాట్లాడక బెల్లం కొట్టిన రాయిలా కూర్చుండిపోయాడేమిటి?' అంది అన్నగారితో.

రమ పెళ్ళికొడుకుతో మెల్లిగా, 'మీరు కలగజేసుకోవలసిన సమయం వచ్చింది' అంది.

'నేనా? నేనేం కలుగజేసుకోను? పెద్దవాళ్ల విషయం ఇది' అన్నాడా రథాంగపాణి.

'పెద్దవాళ్ల వల్ల పరిష్కారం కాలేదు కనుకనే ఇంక మీరు కలుగజేసుకోవాలి. మీ నాన్నగారిని ఒప్పించండి ... వేళ లోగా మిగతా సొమ్ము ఇచ్చేస్తామంటున్నారుగా మా వాళ్ళు?'

'ఇవ్వకపోతేనో అంటాడు మా నాన్న.' అన్నాడా కుమారుడు.

రమకి ఒళ్ళు మండింది. కాని తమాయించుకుని మెల్లిగానే చెప్పింది.

గౌరీపతిగారు, 'ఏమిటిరా అంటోంది అమ్మాయి. పెళ్ళికూతురూ?' అని అడిగేరు. రథాంగపాణి నీళ్ళు నమిలేశాడు. శకుంతల, 'నేను చెబుతానండి. 'మిగతా రెండువేలూ బాకీ కింద చూసుకోండి. మా నాన్న తీర్చలేకపోతే నేను ఉద్యోగం చేసి ఆ రెండు వేలూ గడించి ఇచ్చేస్తాను. అంతవరకూ నన్ను కాపురానికి తీసుకువెళ్ళద్దు పోనీ' అంటోంది పెళ్ళికూతురు.'

గౌరీపతిగారు, 'గడుసుదే అమ్మాయి! మా వాణ్ణి ఇప్పుడే బుట్టలో పెట్టేసుకుందాం అనుకుంటోందన్నమాట!' అన్నారు.

ఈసారి రమ అందరికీ వినబడేట్టు చెప్పింది. 'నేనెవర్నీ బుట్టలో పెట్టడం లేదు. నన్నే మా వాళ్ళు బుట్టలో పెట్టి సమర్పించారు; తొమ్మిది వేలు తెచ్చిపోశారు. ఆ మిగతా రెండువేలూ వెంటనే ఇవ్వలేకపోవడానికి కారణం కనబడుతూనే ఉన్నా మీరు ఒక్క మెట్టు ఐనా దిగవంటున్నారు. దీనివల్ల నేను మెట్టబోయే యిల్లు ఎలాంటిదో తెలుస్తోంది!'

'మాటలు తిన్నగా రానియ్: నేను ఏవరినను కున్నావ్, నీ మామగార్ని! నాతోనేనా ఇలా అవమానంగా మాట్లాడుతున్నావ్?'

'అయ్యో, అవమానం ఏం జరిగిందా నాకూ జరుగుత! అందం, చందం, చదువూ, సంస్కృతీ అన్నీ ఉన్నా రూపాయల సంచులు దిమ్మరిస్తేనే గాని మీ కుమారుడితో సరితూగునని భీష్మించుక్కూచుని, నన్నూ నలాంటి ఆడపిల్లల్నీ అవమానిస్తున్నారు! మామగారినన్నారు కదూ, ఆ రెండు వేలూ కక్కుతేనేగ్గాని మూడు ముళ్ళూ పడవన్న మహానుభావులు నాకు మామగారెలా అయ్యారు?'

గౌరీపతిగారికి ఏమనాలో తోచక 'అబ్బో, చాలా చదివేవే!' అన్నారు.

'ఔను. చదివాను. కాని యీ చదువు విలువ మీ గాని చదువుకున్న మీకుమారుడికి గాని తెలిసినప్పుడు యేం ప్రయోజనం? ఆడదాని విలువ గుర్తించి కట్నం అక్కర్లేకుండా పెళ్ళి చేసుకున్న మగవాడు వచ్చినప్పుడే ఇంక నేను పెళ్ళి చేసుకుంటాను!'

'చేసుకో. నిక్షేపంలా చేసుకుని ఊరేగు! మేం వద్దనం.. లేరా అబ్బాయ్!' అంటూ లేచారు గౌరీపతిగారు.

'కొంచెం ఆలోచించండి నాన్నా' అన్నాడు అబ్బాయి.

'ఏమిట్రా ఆలోచించేది? ఈ బ్రహ్మరాక్షసిని చేసుకుని వేగగలమనే ఇంకా?'

ఆ మాటలు చెవిని బడడంతోనే భాను [illegible] ఉగ్రుడై, 'ఏమండోయ్ గౌరీపతి గారూ, మాటలు జాగ్రత్తగా రానివ్వండి' అంటూ ముందుకి వెళ్ళేడు. ఆనంద్ అడ్డుకున్నాడు.

రాజశేఖరం గారు పెళ్ళికొడుకుని జబ్బ పట్టుకుని లేవదీసుకు పోతున్న గౌరీపతికి అడ్డు వెళ్ళి, 'బాబా క్షమించండి; వెళ్ళి పోకండి. మీ కాళ్ళమీద పడతాను!' అన్నారు గద్గద స్వరంతో.

రమ లేచి, 'నాన్నా ఆగు; ఆయన కాళ్ళ మీద పడవలసిన అవసరమేమిటి నీకు?' అని గట్టిగా అరచింది.

రాజశేఖరంగారు గద్దిస్తూ, 'లోపలికి వెళ్ళు నువ్వు! నువ్వూ భానూ కలిసే విస్తరిలో నెయ్యి పోసి భస్మం చేస్తున్నారు! ఇద్దరితోనూ నాకు తలవంపులు తెచ్చారు.'

'నువ్వే నాకు తలవంపులు తెచ్చావు నాన్నా! కట్నం కావాలన్నవాణ్ణి చేసుకోనని మొదట్నుంచీ చెబుతూనే ఉన్న నేను రేపు కాలేజీలో తోటిపిల్లల ముందు తల వంచుకోవాలి. కట్నం ఇవ్వడం లేదని నువ్వూ అమ్మాకూడా నాతో అబద్ధం చెప్పేరు.'

రమ తల్లి 'నీ కోసమే అబద్ధమాడేం మరి? మంచి సంబంధాలు కావాలంటే కట్నం లేకుండా వస్తాయా తల్లీ?' అని నచ్చచెప్పబోయింది.

'హుఁ! మంచి సంబంధం!— ఏమిటే ఆ మంచి? నాకేం లోపం ఉందని ఇలా లంచమివ్వడానికి సిద్ధపడ్డారు మీరు?'

ఆనంద్ అనునయంగా, 'అయ్యా గౌరీపతిగారూ, మీరు పెళ్ళి చేసుకుని ఇక్కడ నుంచి వెళ్ళేలోగా ఆ రెండువేలూ నేను తెచ్చి ఇస్తాను. నా బ్యాంక్ అకౌంట్‌లో డబ్బు సిద్ధంగా ఉంది' అన్నాడు.

ఆ మాట విన్న రమ, 'మిస్టర్ ఆనంద్, వినండి; ఊరికే చేసుకుంటానన్నా ఈ సంబంధం నాకు వద్దు!'

ఆనంద్, 'అలా తొందరపడి మాట్లాడకు రమాదేవీ' అని రథాంగపాణితో, 'మిస్టర్ బ్రైడ్‌గ్రూమ్, యూ ఆర్ లూజింగ్ ఎ జెమ్!' అన్నాడు.

'తెలుగులో అఘోరించవోయ్ అదేమిటోనూ' అన్న గౌరీపతితో ఆనంద్ మర్యాదగానే, 'స్వల్పమునకు ఆశించి, ఒక అమూల్య రత్నాన్ని జారవిడుచుకుంటున్నావయ్యా' అన్నానండి మీ అబ్బాయితో.'

గౌరీపతి, 'అమూల్యరత్న' మని తెలిసి పోతున్నావు గనుక నువ్వే కట్టుకోరాదూ?' అన్నాడు తెలివిగా మాట్లాడేం అనుకుంటూ.

ఆనంద్ నిర్ఘాంతపోయాడు. వెంటనే తేరుకుని నవ్వుతూ, 'నన్నే పెళ్ళి చేసుకోమంటున్నారా రమాదేవిని? అంతకంటేనా? కాని నేనామె అందానికి తగను. అందువల్ల కాని లేకపోతే ఆ శుభకార్యమేదో మీ చేతి మీదుగానే జరిపించి వెళ్ళమని కోరుతున్నాను... దానికేంగాని నామాట వినరూ?'

గౌరీపతిగారు కొడుకు భుజం పట్టుకుని లాక్కుపోయాడు. ఆయన తరువాత వచ్చిన వాళ్ళు కొద్దిమందే. వారిలో ఎవరూ 'నువ్వు చేస్తున్నపని సబబుకాదు సుమా.' అని ఆయనకు చెప్పలేకపోయారు. ఆయన భార్య చెప్పేదేమో కాని ఆమె చనిపోయి స్వర్గాన ఉండడంవల్ల, అసలు జరగలేదు. ఆనంద్ పోతున్న వాళ్ళకేసి చూస్తూ, 'అభాగ్యులు;' అనుకున్నాడు.

విడిదిలోకి వెళ్ళడంతోనే గౌరీపతిగారు తన మాటకు తిరుగులేదన్న తీరులో, 'బెడ్డింగులు చుట్టేసుకు బయల్దేరండి' అన్నారు.

'నాన్నా.'

'ఏమిరా, ఆ గయ్యాళి గంగమ్మతో పెళ్ళి తప్పిపోయిందనా మొహం వేలాడేశావ్? దీని తలాటి సంబంధం తెస్తాను! ఆ మాటకొస్తే ఈసారి పదిహేను వేలు వచ్చే సంబంధం తెస్తాను!'

'నాకు మరో సంబంధం వద్దు; కట్నమూ వద్దు... నేను కాలేజీలో ఇంక తలెత్తి నడవలేను.'

'ఎందువల్ల?'

'కట్నాని కాశపడ కూడదంటూ లెక్చర్లిచ్చిన మొనగాళ్ళలో నేనొకణ్ణి... నువ్వు

మెడలు నొక్కి తీసుకొన్నావు...'

'నా కొడుకేనా ఈ మాటలంటూంటా?'

> **దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన ఆరు కథలు**
>
> 1. అమ్మా, ఆకలేస్తోందే!
> 2. ఎదురీత
> 3. పాలు
> 4. మనోవ్యాధికి మందు
> 5. మాయమనసులు
> 6. వాన కురుస్తే!

అమూల్యరత్నం

'నీ బాధ పడలేక ఒప్పుకొని వస్తే, ఆ రెండు వేలూ తరవాత ఇస్తామని వాళ్ళు వింత ప్రాధేయపడ్డా విన్నావు కాదు. ఆ అమ్మాయికున్న ధైర్యం నాకు లేకపోయింది. నిన్ను ఒప్పించటానికి ప్రయత్నమైనా చేసి మాట దక్కించుకోలేకపోయాను. ఆ అబ్బాయెవరో అన్నట్టు ఆ అమ్మాయి నిజంగా అమూల్య రత్నం! నేను వెనక్కి వెళ్ళి, క్షమాపణ చెప్పుకొని, ఆమెని పెళ్ళి చేసుకుంటాను.'

గౌరీపతి నిశ్చేష్టుడయాడు. చర చరా పెళ్ళివారింటివైపు నడిచి పోతున్న కుమారుడితో, 'ఆగు...ఆగవూ? సరే ఐతే. ఇంక అక్కడే ఉండిపో. నా గుమ్మం ఎక్కడానికి వీల్లేదింక నువ్వు!'

పెళ్ళివారింటి గుమ్మం ఎక్కుతూన్న రథాంగపాణికి పెళ్ళికూతురి మేనత్త ఎదురై ప్రశ్నార్థకంగా చూసింది.

'ఒక్క పైసా కూడా కట్నం వద్దు. మీ అమ్మాయిని పెళ్ళి చేసుకుంటాను.'

'చేతులు కాలేక ఆకులు పట్టుకుంటే ఏం లాభం నాయనా? మా రమకి అనుకున్న ముహూర్తానికే ఆ మూడు ముళ్ళూ పడడం జరిగింది. మీ నాన్నే వెళ్తూ ఆనందరావుతో 'ఐతే రమని నువ్వే కట్టుకో!' అని వెటకారంగా అన్నమాటే వేదవాక్యమైంది. ఆనందూ రమా ఒకళ్ళ విలువ ఒకళ్ళు తెలుసుకుని వధూవరులయారు...అదిగో, ఆశీర్వచనం ఔతోంది.' అంటూ ఆమె అక్షింతలు వెయ్యడానికి లోపలికి వెళ్ళిపోయింది.

దీపావళి కథల బ్యాలట్ పత్రం

దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన ఆరు కథలలో నాకు ఉత్తమమని తోచిన వరుసలో ఆరు కథలు :

మొదటి కథ	
రెండవ కథ	
మూడవ కథ	
నాలుగవ కథ	
అయిదవ కథ	
ఆరవ కథ	

పంపినవారి పూర్తి పేరు :...

చిరునామా:...

....

....

ఆంధ్రసచిత్రవారపత్రిక

దీపావళి కథల బాలట్ పోటీ

మొదటి బహుమతి రు. 250
రెండవ బహుమతి రు. 200
మూడవ బహుమతి రు. 150

"నాకు నచ్చిన దీపావళి పోటీ కథలు"

1971 దీపావళికి ఆంధ్రసచిత్ర వారపత్రిక నెలకొల్పిన దీపావళి కథల పోటీ వివరాలు ఇంతకుముందే ప్రచురించాము.

***29–10–71** సంచికతో ఉత్తమ కథలుగా ఎన్నికైన ఆరు కథల ప్రచురణ పూర్తిఅయింది.*

ఈ ఆరు కథలలో వరుసగా ఏవి ఉత్తమమైనవో నిర్ణయించి పాఠకులు ఎన్నుకునేందుకు ఒక బాలట్‌ని నిర్వహిస్తున్నాము.

బాలట్‌తోపాటు వ్యాసరచన పోటీని ఒకదానిని నిర్వహిస్తున్నాము.

పోటీకి వచ్చిన వ్యాసాలలో ఉత్తమమైన మూడింటికి వరుసగా రు. 250 మొదటి బహుమతి, రు. 200 రెండవ బహుమతి, రు. 150 మూడవ బహుమతి ఇవ్వబడతాయి.

ఈ పోటీకి సంబంధించిన [illegible] వివరాలు [illegible] ము.

ముగింపు తేది 15-11-1971

1. ఆంధ్రసచిత్ర [illegible] 10–71), [illegible] (–10–71)లలో ఉత్తమ కథలుగా ఎన్నిక అయి ప్రచురింపబడిన ఆరు కథలలో పాఠకులు తమకి ఉత్తమమని [illegible] వరుసలో మొదటి కథ, రెండవ కథ, మూడవకథ, నాలుగవ కథ, అయిదవ కథ, ఆరవ కథలని ఎన్నుకుని, తమ ఎన్నికకి కారణాలని వివరిస్తూ 'నాకు నచ్చిన దీపావళి పోటీ కథలు' అన్న శీర్షిక క్రింద ఒక వ్యాసం రాసి పంపాలి.

2. పాఠకులు తాము ఉత్తమమని నిర్ణయించిన వరుసలో ఆరుకథలపేర్లని ఈ పేజీలలో యివ్వబడిన బాలట్‌పత్రంలో నింపి వ్యాసంతో పాటు పంపాలి.

3. పోటీకి పంపే వ్యాసం, ఒక అరఠావు (ఎక్సర్‌సైజు పుస్తకం పేజీకి రెండురెట్లు)ని మించి ఉండరాదు. సిరాతో రాసి ఉండాలి. కాగితానికి ఒక వైపే రాసి పంపాలి.

4. ఒక బాలట్ పత్రంతోపాటు ఒక వ్యాసంమాత్రమే పంపాలి. బాలట్‌పత్రాలు జతపరచని వ్యాసాలు పోటీకి స్వీకరింపబడవు.

5. ప్రతివ్యాసం వ్రాతప్రతిమీద, రాసిన వారి పూర్తిపేరు, చిరునామా ఉండాలి

6. బాలట్‌పత్రంలో కూడా బాలట్‌పత్రం, వ్యాసం పంపేవారి పూర్తిపేరు, చిరునామా ఉండాలి.

7. కవరుమీదా, వ్యాసం వ్రాతప్రతిమీదా 'దీపావళి కథల బాలట్ పోటీ'కి అని స్పష్టంగా రాయాలి.

8. బాలట్‌పత్రం, వ్యాసం 'సంపాదకుడు, ఆంధ్రసచిత్రవారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మదరాసు—1'కి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు.

9. పోటీ ముగింపు తేది 15—11—1971.


10. పోటీ సంబంధించి [illegible] ఆంధ్రసచిత్రవారపత్రిక సంపాదకుడిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలూ జరపటానికి వీలుపడదు.

11. ఎటువంటి పరిస్థితిలోనూ పోటీకి పంపిన వ్యాసాలు తిప్పి పంపబడవు.

12. బాలట్ పోటీ ఫలితాలు 24—12—1971 తేదికల ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రచురింపబడతాయి.

13. ఇంతకుముందే ప్రకటించినట్లు బాలట్‌లో మొదటిదిగా ఎన్నికైన కథకి రు. 500, రెండవదిగా ఎన్నికైన కథకి రు. 450, మూడవదిగా ఎన్నికైన కథకి రు. 400, నాలుగవదిగా ఎన్నికైన కథకి రు. 350, అయిదవదిగా ఎన్నికైన కథకి రు. 30 ఆరవదిగా ఎన్నికైన కథకి రు. 250 ప్రత్యేక బహుమతులుగా ఇస్తాము.

పాఠకులందరూ మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.



వారఫలం

5.11.1971 శుక్రవారం మొదలు

11.11.1971 గురువారం వరకు

మేషం వ్యాపారంలో అనుకూల వార్తలు వింటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం: మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

మిథునం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

కర్కాటకం: కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమకలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో వ్యతిరేకత ఏర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో ప్రయాస కలుగుతుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కన్య: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. అధికారుల వలన జరుగ వలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

తుల: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతిలభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

వృశ్చికం: సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. పోటీ వారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీకృషికి ఆటంకాలేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

మకరం వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. వారం మధ్యలో ప్రయత్నించిన ప్రతి పని సులువుగా నెరవేరగలదు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కుంభం వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది.

స్త్రీలకు:— పుణ్య కార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మీనం అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది.


స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

—మహేష్


improved
blue
sway
extra whitening power
washes cleaner ... whitens better!
सुधारा हुआ
1 కి.గ్రా గాలిచొరని
ప్లాస్టిక్ కంటెయినరులో
ఇతర సైజులు:
2 కి.గ్రా & 4 కి.గ్రా
గాలిచొరని
ప్లాస్టిక్ బాల్చీలలో
బ్లూ స్వే ఎంతో శుభ్రముగా ఉతుకుతుంది.... బాగా తెల్లగా చేస్తుంది
స్వస్తిక్ ఆయిల్ మిల్స్, బొంబాయి
shilpi homa 51/71 tel

అంతరాంతరాలు

వి.వి.రమణారావు



రైట్, రైట్, రైట్, క్లీనరు కుర్రాడు గుక్కపట్టి అరుస్తున్నాడు. జనం హడావిడిగా తప్పుకున్నారు. బస్సు నెమ్మదిగా స్టాండులోకి వచ్చి ఆగింది. బస్సులోంచి డ్రైవరు, తలుపు తీసుకుని హుందాగా, మహారాజులా బయటికి దిగాడు. కండక్టరు బస్సుమీద ఉన్న ఏలూరు అన్న బోర్డు తీసి, విజయవాడ అని రాసి ఉన్న బోర్డు తగిలించాడు.

'అదిగో! బస్సెక్కు — అంటాడు జాగ్రత్త. ఒరే నూరీ! అటెక్కడికిరా? ఇటు చిన్నాడేమయ్యాడే? వచ్చేసిండు?' వెంకట్రావు గాబరాపడుతూ బస్సువేపు పరుగు తీశాడు. అలిఫేలు కూడా అతని వెంటే పరుగుపెట్టి సరత వేగంతో వచ్చింది.

'చిన్న మరిక బేదిరా? మరివెంబూ?' వెంకట్రావు గాభరాగా అరిచాడు.

'అబ్బ! వాడి చేతులో కనిపించడం లేదూ? బుట్ట వెనకాల! ఊరికే అరుస్తా రెందుకూ?

వెంకట్రావు ఖస్సుమనబోయి చుట్టూ, ఉన్న జనాన్ని చూసి ఊరుకున్నాడు. అందరూ బస్సెక్కారు. 'ఒరే నూరీ! వెనక్కెక్కడి కిరా? ముందుసీట్లో కూచో!

'ముందుసీటు లేడీసుకిదా న్నా!' వెంకట్రావు బస్సంతా చూశాడు. ఎక్కడా 'స్త్రీలు' అని రాసి కనిపించలేదు. 'కాదురా! వాళ్ళు వెనకని కూచుంటారు. ముందుకిరా!' అని చెప్పి డ్రైవరు వెనకనే ఉన్న ముందు సీట్లో, కిటికీ దగ్గరకు పోబోయాడు వెంకట్రావు. ఇంతలో వేలు పట్టుకుని అంతవరకూ వచ్చిన చిన్నాడు చటుక్కునదూకి కిటికీ దగ్గర చేరిపోయాడు. 'వెధవకి అప్పటికి తొందరే' విసుక్కున్నాడు వెంకట్రావు. కిటికీ ఈ చివర్న కూచుంటే వే

బాగుంటుంది' అనుకుని 'ఒరే నూరీ! నువ్వు తమ్ముడి దగ్గర కెళ్ళు. అమ్మ నా పక్కని కూచుంటుంది. జాగ్రత్త! కిటికీ ల్లోంచి చేతులు బయటికి పెట్టినా, కొను క్కోడానికి ఏమైనా కనిస్తే కొనమని అడి గినా చంపేస్తాను జాగ్రత్త' అన్నాడు. నూరీ, చిన్నాడూ బుద్ధిగా తల లూపారు. చిన్నాడు కిటికీ దగ్గరగా కూచున్నాడు. నూరికూడా వాడి భుజంమీద నించి చెయ్యి వేసి కిటికీ కమ్మి పట్టుకొని కిటికీకి సాధ్యమైనంత దగ్గరగా కూచున్నాడు. నూరి అలా కూచోడం చిన్నాడికి ఇబ్బందిగా వున్నా, మాట్లాడితే, వాడిని అటు వేపు నిక్కడ వస్తాయ్యనుంటాడో అని భయంవేసి మాట్లాడకుండా కూర్చున్నాడు. వాళ్ళలా కూచోడం వల్ల, వెంకట్రావుకి, అలివేలుకూ, సుఖంగా కూచోడానికి జాగా

దొరికింది. కాని, సర్దుకున్నాక వెంకట్రావు సామానంతా ఓసారి లెక్క చూశాడు. రెండు బటలు. నో క్కర పెట్టె. మరచెంబు. పాస్కు. వ్విర తోలుపెట్టె! వ్విర తోలు పెట్టె!! 'ఒరే సూరీ! వ్విర తోలుపెట్టె దిరా?' వెంకట్రావుకి అది కనిపించకపోయే సరికి గుండెలు గుబ గుబ లాడేయి. వాళ్ళకున్న విలువైన వస్తువలన్నీ అందులోనే ఉన్నాయి. 'అదుగో నాన్న!' సూరి చూపించేడు. వెనక్కి రాముందామని సూరి వెళ్ళినప్పుడు అక్కడ తల మిదున్న ఖాళీ స్థలంలో మధ్య సీటు దగ్గిర పెట్టేసాడు. వెంకట్రావు మనసు కుదుటపడింది. 'అక్కడెందుకురా, ఇక్కడికి తెచ్చేస్తానుండు' అని లేవబోయాడు. అలివేలు వారించింది. 'అక్కడే ఉండనివ్వండి. ఇక్కడ స్థలమెక్కడుంది?' వెంకట్రావు చుట్టూ చూశాడు. నిజమే! ఎక్కడా స్థలం లేదు. ఎప్పుడెక్కారో, వాళ్ళెక్కగానే నో ఇరవయి మందెక్కి సామానన్నీ ఎక్కడపడితే అక్కడ పర్దేసారు. విధిలేక కూచున్నాడు వెంకట్రావు. కాని అతని మనసులో ఆ పెట్టె దూరంగా ఉండడం అంత నమ్మకంగా లేదు.

ఒక పావుగంట గడిచింది. డ్రైవరు రాలేదు. "వేసంకాలం ఎండ వేడి బస్సు రేకులలోంచి గుబ గుబ లాడిస్తూంది. గొంతుక తడార్చుకుపోతూంది. ఒళ్ళంతా చెమటలు పట్టేస్తున్నాయి. గాలి ఆడడం లేదు. చంటాడు సన్నగా రాగం మొదలు పెట్టాడు. 'అక్కడ విసినికర్ర అమ్ము తున్నారు, ఒకటి పట్రండి చంటాడికి కాస్త విసరొచ్చు' అంది అలివేలు. అవి రంగు రంగుల విసినికర్రలు. నడిచేస్తే గుప్పిట్లో పెట్టుకోవచ్చు. జనం ఒక్కొక్కళ్ళు ఎక్కి ఖాళీ జాగాల్లో సర్దుకుంటున్నారు. వెంకట్రావుకి ఇప్పుడు దిగడం ఇష్టం లేదు. అందుకు రెండు కారణాలు ... బస్సు కదిలాక విసనకర్రలు శుద్ధ దండుగ. ఎందుకూ పనికిరాకుండా పోతాయి. ఒకటెం! మహా అయితే నో పది నిముషాలు. ఆ విసనకర్రలమ్మే వెధవలు పది పైసలని చెబితే, పాతిక పైసలు తీసాడు. బస్సు ప్రాంతం ధరలన్నీ విపరీతం. అలాగో, ఇప్పుడు దనక తను లేస్తే విన రైగా ఆడకురిసి గనక వస్తే, ఇది అడ

వాళ్ళ సీటు అనుకుని 'కొంచెం జరుగమ్మా' అని చెప్పి అలివేలుని జరిపి తను కూర్చోవచ్చు. అప్పుడు తను వెనక్కిపోయి కూచోవాలి. అక్కడ స్థలం లేకపోతే నిలుచోవాలి. ఈ కారణాలవల్ల వెంకట్రావు అలివేలు మాటలు వినబట్టా కదలలేదు. ఇరికే కూస్తూ కూర్చుండిపోయాడు. అలివేలు ఊరుకోలేదు. బాగా విసవన తోస్తే గాని కదలడని ఆమెకు తెలుసు. మళ్ళీ మళ్ళీ ఆ మాటే అడిగింది. వెంకట్రావుకి కోపమొచ్చింది. విసుక్కున్నాడు. విసుక్కున్నాక రెండో కారణం చెప్పాడు. అలివేలు మరి జవాబు చెప్పలేదు. 'నోరుముయ్యి వెధవా!' అని చంటాడిని ఒకటివేసి, రాగం పెంచితే వాడిని గుండెలకి హత్తుకుని సముదాయించడం మొదలెట్టింది. తాను చెప్పిన కారణం ఆమె నమ్మదని, తను డబ్బులు వృథా అని, విసినికర్రలు తేవడం లేదని ఆమె అనుకుంటూందని వెంకట్రావుకి అనుమానం కలిగింది. అయినా బిగతీసుకుని కూర్చున్నాడు.

డ్రైవరు వచ్చాడు. మహారాజా ఏనుగెక్కినంత ఠీవితో బస్సెక్కి వెనక్కి ఓసారి కలయచూశాడు. వెంకట్రావు సర్దుకుని కూర్చున్నాడు. కండక్టరు బస్సెక్కి డ్రైవరుతో ఏదో మాట్లాడ్డం మొదలెట్టాడు. అతని చేతిలో టికెట్టు పుస్తకాలు ఉన్నాయి. వాటిని చూసి వెంకట్రావు జేబులో ఉన్న పర్సు తీసి, పది రూపాయల నోటు తీసి, చేతులో పట్టుకున్నాడు. 'దాచివ్వండి. కొందరెందుకూ' అంది అలివేలు ఆమె చదువుకున్న రోజుల్లో కొందరు కుర్రాళ్ళు బస్సుల్లో ఎక్కినప్పుడు కండక్టరు టికెట్టు చింపాక తీరిగ్గా జేబులో చేతులు పెట్టి డబ్బులు తీసేవారు. అలాంటి వారిని చూస్తే అలివేలుకి ఆశ్చర్యం కలిగేది. వెంకట్రావు ఎప్పుడూ అరగంట తర్వాత చేసే పనిని గురించి గంటముందే ఆలోచించడం చూస్తే ఆమెకి చిరాకేసేది.

'ఎంతకీ రాడేం కండక్టరు?' అనుకున్నాడు వెంకట్రావు అతని చేతిలో ఉన్న నోటు చెమటకి తడిసిపోయూంది. దాన్ని ఆ చేతిలోంచి ఈ చేతిలోకి, ఈ చేతిలోంచి ఆ చేతిలోకి మారుస్తున్నాడు. చివరికలా అయితేనేం కండక్టరు వెంకట్రావు దగ్గిరకి వచ్చాడు 'ఎక్కడికి సార్' అన్నాడు.

'విజయనగరానికి, మూడు' తక్కువని జవాబు చెప్పాడు వెంకట్రావు. కండక్టరు పది రూపాయల నోటు సంచీలో పడేసుకుని, మూడు రెండూ నలభై టిక్కెట్లు చింపి వెంకట్రావు చేతిలో పెట్టాడు. వెంకట్రావు గబ గబ మనసులో లెక్కేసుకున్నాడు. 'మూడు రెళ్ళు ఆరు, మూడు నలభయిల్లూ కూటు ఇరవయి. ఏడూ ఇరవయి. ఇంకా తనకు రెండు రూపాయల ఎనభయి పైసలు రావాలి.' కండక్టరు సంచీలోంచి నో పాత రెండు రూపాయల నోటు తీసి, దాన్ని సాపుతీసి, వెంకట్రావు చేతిలో పెట్టాడు. తర్వాత నో అర్ధరూపాయి కాసు, ఇరవయి పైసలు బిళ్ళ వెంకట్రావు చేతిలో పెట్టి అదోలా నవ్వి 'ఆడవాళ్ళ సీటులో కూర్చున్నారు. లేంలేదా సార్' అని వెనక సీటుకి వెళ్ళిపోయాడు టిక్కెట్టివ్వడానికి. వెంకట్రావు గుండె గుభేలుమంది. 'ఇది ఆడవాళ్ళ సీటని ఎక్కడ రాసారు?' అడిగాడు. కండక్టరు వెనక్కి తిరిగి 'రాయలేదు సార్! ముందు సీట్లన్నీ ఆడవాళ్ళకే, అయినా ఇప్పుడేం ఫర్వాలేదులెండి! కూర్చోండి' అన్నాడు. మరి మిగతా పది పైసలూ ఇవ్వలేదే?' వెంకట్రావు అడగబోయాడు. అప్పటికి కండక్టరు మూడో వరస దగ్గరకి వెళ్ళిపోయాడు. 'సర్లే మళ్ళీ వచ్చాక అడుగుదాం' అని వెంకట్రావు ముందుకి తిరిగి కూర్చున్నాడు. అయినా అతని మనసులో ఏ మూలో చిన్న అనుమానం బయలుదేరింది. 'కొంప తీసి ఆ పది పైసలూ ఎగ్గొట్టడు కదా! వాలకం చూస్తే ఇంక ఇచ్చేటట్టు లేదు. చిల్లరిచ్చే టప్పుడు తనని చూసి నవ్వాడు. అది ఆ పది పైసలూ తనుంచుకుంటున్నందుకు కాబోలు. వెధవ నీకీ నష్టానికి తనెందుకు డబ్బులివ్వాలి. ఇటువేస్తే పది నయాపైసలు వదిలేసి ఆ పది పైసలూ పుచ్చుకోవాలి. ఏం పది పైసలూ ఊరికే వస్తాయనుకుంటున్నాడా?'

వెంకట్రావు బస్సులో నోసారి కలయచూశాడు అక్కడా, అక్కడా, ఒకటే అరా సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఎవరైనా వస్తే మిగతా బస్సంతా నిండిపోయి ఉంది. తన వెనక సీటులోనూ, ఆ వెనక సీటులోనూ ఆడవాళ్ళు నాలుగు గ్రుచ్చుకుని కూర్చున్నారు. 'అంతా మగాళ్ళే ఇంకెవరైనా ఎక్కి అడిగితే వస్తే. ... లేవాల్సి వుంటుంది. ... వరస వాళ్ళు లేచి ఖాళీ చెయ్యాలి. 'దేవుడి దయవల్ల

లేనే, ఆడవాళ్ళు వస్తే, బాగుండును" అను కున్నాడు వెంకట్రావు. కండక్టరు తాడు లాగి 'టన్, టన్' మని చప్పుడు చేసి బస్సు కదలడానికి సిగ్నలు ఇచ్చాడు. డ్రైవరు ఇంజను స్టార్టు చేశాడు. వెంకట్రావు 'అమ్మయ్య' అనుకున్నాడు.

అంతలో తలుపు తీసుకుని గోల చేసుకుంటూ బిలబిల ఎక్కేశారు. అందులో సగం మంది కాకీ దుస్తుల్లో వున్నారు. మిగతా వాళ్ళు మామూలు దుస్తుల్లో వున్నారు. ఒక బక్కపలచటి అమ్మాయి కూడా వుంది. ఆ అమ్మాయి తనని లేస్తుమని అలివేలు పక్కన కూర్చోవడం దేనికని హడలి పోయాడు వెంకట్రావు. ఆ అమ్మాయి వేపు చూడకుండా తల కిటికీవేపు తిప్పేశాడు. కాని ఆ అమ్మాయి అసలు కూర్చోవాలన్న ధ్యాసలోనే వున్నట్టు లేదు. ఏదో పక్కనున్నతనితో మాట్లాడుతూ నిలుచుంది. ఆమె పక్కనున్న ఒకళ్ళిద్దరు మగాళ్ళు మాత్రం వెంకట్రావు వేపు కొరకొరా చూసి నట్టు అనిపించింది వెంకట్రావుకి. వెంకట్రావు మనసులో భయం ఎక్కువయినా, పైకి లేని ధైర్యం తెచ్చుకొని కూర్చున్నాడు. ఒకవేళ ఆ పక్కనున్న మొగాళ్ళైన రమూలా తనతో దెబ్బలాటకి దిగొచ్చు. 'మిస్టర్! ఆడమనిషి నిలబడి ఉంటే ఇలా కూర్చుని చూస్తావేం? లేచి చోటు ఇవ్వకూడదూ?' అని ఎవడయినా అనొచ్చు. అప్పుడు తనేం చెప్పాలో మనసులో ఆలోచించడం మొదలెట్టాడు. 'హౌ డు యూ థింక్ ఆఫ్ మి? నేనెవర్నో తెలుసా? అయామ్ ఎ అప్పర్ డివిజన్ క్లర్క్ ఇన్ అకౌంటెంట్స్ ఆఫీస్. ఈ బస్సులో ఎక్కడా స్త్రీలు అని రాసి లేదు. అందుకని ఇక్కడ కూర్చున్నాను. నేనూ డబ్బులు చెల్లించే వాడినే. స్త్రీలు అని ఇక్కడ రాసున్నా ఆడవాళ్ళని ఎక్కడపడితే అక్కడే కూర్చో పెట్టొచ్చు. నేనెందుకు లేవాలి? ఇంకొ కర్ని లెమ్మనండి.'

పోనీ ఇంకొకరి దగ్గర సీటే లేదు, కదా అని వాళ్ళంటారు.

'ఎల్లా? నేను విజయవాడవరకూ పోవాలి. ఇలా లేస్తూ కూర్చుంటే నా పని ఖాళీయే.'

జరగబోయే సంభాషణ మనసులో ఊహిస్తున్న వెంకట్రావు వాళ్ళు బస్సు ఒక్కసారి కుదుపుతో కదలగానే తూలిపోయారు.

అంతరాంతరాలు

ఆ బస్సులో నిలబడ్డ ఆ అమ్మాయి వెనక్కి తూలి, మళ్ళీ నిలదొక్కుకొని పైన ఉన్న బార్ పట్టుకొంది.

'వెధవ బస్సు కాకపోతే ముందరే ఆ బార్ని గట్టిగా పట్టుకోకూడదూ? ఇదంతా తను లేచి చోటివ్వనందుకేనని వేషం' అను కున్నాడు వెంకట్రావు.

'ఇదంతా వెధవ చిన్నాడి వల్ల వచ్చింది. నాను గనుక ఆ కిటికీదగ్గర కూర్చో కుండా వుంటే ఇక్కడ కూర్చునే వాడు. అప్పుడు తను దాగా దూరంలో వుండడం వల్ల తనను లేపమనే ధైర్యం తమకు వుండేది' అలా అనుకొని మళ్ళీ తనకే అక్కడ నిలబడ్డ వాళ్ళకీ జరగబోయే సంభాషణ మనోఫలకం మీద నెమరు వేసుకోసాగాడు.

'హౌ డు యూ థింక్ ఆఫ్ మి?'...

వెంకట్రావు మనసులో పొంగి పొంగగానే వుండగానే బస్సు ఆరేడు నిముషాల్లో తిరిగి కార్పొరేషన్ బస్సు స్టాండుకి వచ్చింది. ఎక్కువ జనం అంతా తలుపుతీసుకొని అమ్మాయితో సహా దిగిపోయారు. వెంకట్రావు

ఓం నమః శివాయ

కం. మంగళాంగా మకుట ధారీ
మానవయ్య అంతర్గత శివనామ పూజ
మిత భాషిణి నయ్య
మిరము, మహేశా, అజ్ఞమృత్యుంజయా!

కం. ముక్తీశ్వరా మన్నించు మమ్ము
మూఢులై ప్రవర్తించినా గత దోషములన్
మృత్యు మదనుడవి నైదిన
నాగ, మృగాలినై మురిసెన నకళ్ళ
కన్పితినై!

కం. మెరుగ జాలో స్పందన
మేలనో గ్రహించనైతి తక్కువై ప్రతికూలిన్
మైమరచి నిమగ్న నైతిన్
మొక్కు మిధుల జనించె భక్తజనుని గన్న
మునసే

కం. మోహముతోని నిర్మితా
మౌనముగాని మహోన్నతమూర్తి ప్రముఖ
ల్యలింగా
మందమతిని మునలినై
మహానంద హృదయ పూర్వక వందన
లర్పించెదన్!

రచయిత్రి: శ్రీమతి సరస్వతి

'అమ్మయ్య' అని మరోసారి అనుకున్నాడు. వీళ్ళంతా బస్సు స్టాప్‌లో పనిచేసే స్టాఫ్ అన్నమాట. బస్సు ఆగగానే మళ్ళీ ఉక్కపోత మొదలయింది. 'ఉస్! విసినికర్ర కొనమంటే కొనలేదు' అని విసుక్కొంది అలివేలు. వెంకట్రావు మాట్లాడ లేదు. మళ్ళీ నాలుగు నిమిషాలో బస్సు బయలు దేరింది.

ఆగకుండా ఇరవై నిమిషాలు పరిగెట్టింది బస్సు. పైరుల మీది నుంచి వచ్చిన గాలి తగిలి ప్రయాణీకు లందరికీ సేదతీర్చింది. పూరీ, చిన్నాడూ కిటికీ లోంచి ఎడ్ల బళ్ళని, లారీల్ని చూసి నవ్వుతూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా ఉన్నారు. 'చంటాడికి గాలి ఎక్కువవుతుందేమో, చెవి మద బొంత కట్టు' అన్నాడు వెంకట్రావు. అందులో 'మొదటా విసినికర్ర కొనమన్నాను. గాలి పోయినా రెండు నిముషాలకోసం' అన్న వ్యంగ్యం దాగా ఉంది. 'ఫరవాలేదు లెండి! అంత గాలేం వేసెయ్యడం లేదు' నిష్ఠూరంగా అని అలివేలు చంటాడి చేతుల మీదున్న వెంట్రుకల్ని ఆప్యాయంగా వెనక్కి తోసింది. వెంకట్రావు మాట్లాడలేదు. చటుక్కున మళ్ళీ ఎర్రపెట్టె గుర్తొచ్చింది. ఓ సారి వెనక్కి తిరిగి చూశాడు. ఎర్రపెట్టె యధా స్థానంలోనే ఉంది. 'దాని కొంపెం ముందుకి జరిగినట్టుందే' వెంకట్రావు మరి కొంచెం నిశితంగా పరిశీలించాడు. 'నిజమే కొంచెం ముందుకి జరిగినట్టుంది' కొంపతీసి అక్కడున్నవాడి నెత్తిమీద పడదు కదా! అక్కడున్నవాడి నెత్తి చూశాడు వెంకట్రావు. వాడికి మన్నటి బట్టతల. నిశ్చింతగా ఉన్నాడు. పెట్టె వాడి బుర్రమీద పడితే గాయం పెద్ద దెబ్బే తగులుతుందేమో? పెట్టె అడుగున ఏముందో చెప్పాలంటే నాకే వెండి మరచెంబు ఉంది. అది పడుకోబెట్టి దానిమీద పట్టుచీరలు పంచెలు పెట్టింది అలివేలు. ఆ చెంబు అంచు గట్టిగా ఉంటుంది. పాపం బట్టతలవాడి బుర్ర ఈ దెబ్బతో ఔట్!' అనుకున్నాడు వెంకట్రావు. లేచి వెళ్ళి పెట్టె పక్కకి తోద్దామా' అనుకున్నాడు. కాని 'పెట్టె గురించి ఇంత భయమేమిటి?' అను కుంటారేమో! వెంకట్రావు కదలలేదు. బట్టతలవాడి వేపు ఓ రెండు నిముషాలు చూశాడు. కాని వాడు ఇటువేపు చూడడం

లేదు కిటికీలోంచి బయటికి చూస్తున్నాడు విసుగెత్తి మళ్ళీ ముందుకి చూడ్డం మొదలెట్టాడు వెంకట్రావు. 'అయినా వాడి ఖర్మమీద వాడికి లేని బాధ్యత నాకెందుకు?' అనుకున్నాడు.

...'పల్లె! ష్! ఆగాలి!' అని అరిచాడు కండక్టర్. అది ఏ పల్లో వినపడలేదు వెంకట్రావుకి. 'ఎవరు బాబూ దిగాలి, దిగాలి,' కండక్టర్ అరిచేడు. నలుగురు ముతక ఖద్దరు బట్టలు కట్టుకున్నవాళ్ళు మెల్లిగా బస్సు దిగారు. వెంటనే ఓ గుంపు జోరీగల్లా తలుపు దగ్గర మూగింది. 'ఓ టిక్కెట్లు! ఓ టిక్కెట్లు' అనుకొంటూ. 'బాబూ ఎక్కకండి! ఎవరూ ఎక్కకండి! బస్సులో జాగా లేదు. సీట్లు లేవు. ఎవరు బాబూ! ఆ కమ్మీ పట్టుకుని వేలాడుతున్నారు? దిగండి! దిగండి!' వెంకట్రావు వెనక్కి చూశాడు. ఇప్పుడు దిగిన వాళ్ళని కాక, ఇంకో ఇద్దరివి, మొత్తం ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయి. మరి జాగా లేదంటాడేం? కండక్టర్ మాటల్ని లక్ష్యపెట్టకుండా ఇద్దరు తోసుకొని ఎక్కిపోయారు. 'ఆడవాళ్ళెవరయినా ఉన్నారా?' అని వస్తున్న జనం మధ్యనించి వెంకట్రావు చూడసాగాడు. ఎవరూ ఉన్నట్లు కనిపించలేదు. 'బాబూ! టిక్కెట్లు తీసుకుని లోపలికి వెళ్ళండి! టిక్కెట్లు లేకుండా ఎక్కకూడదు.' ముందెక్కేసిన ఇద్దరితోనూ రాజీపడ్డట్లు కండక్టర్ మాట్లాడేడు. మిగతా వాళ్ళంతా కమ్మీలు పట్టుకుని నిలబడ్డారు. ముందున్నవాడు వెళవలసిన స్థలం పేరుచెప్పి టిక్కెట్లు ఇమ్మని డబ్బు ఇచ్చాడు. కండక్టర్ టిక్కెట్లు, చిల్లర తిరిగిచ్చాడు. అతను లెక్క చూసుకుని 'ఇదేంటయ్యా! పది పైసలు తక్కువిచ్చావ్' అన్నాడు. కండక్టర్ సీరియస్‌గా అతనివేపు చూసి 'అదుగో సీటు లేదంటే ఎక్కిపోతారు. మళ్ళీ బేరాలాడుతారు' అని గొణుక్కున్నాడు. ముందున్నవాడు గొణుక్కుంటూ లోపలికి నడిచాడు.

అందుకా ముందర సీట్లు లేవన్నది! అదన్నమాట కథ! అనుకున్నాడు వెంకట్రావు. 'వచ్చినవాళ్ళందరికీ సీట్లు లేవని, అసలు బస్సు తప్పిపోతుందేమోనన్న భయం కలిగింది. వాళ్ళందరి దగ్గరా, టిక్కెట్లు ఇచ్చినందుకూ, బస్సెక్కించినందుకూ, పది పైసలు గుంజుకుంటున్నాడన్న మాట. మరి ఇప్పుడంతా ఖాళీగా ఉన్నప్పుడు తనదగ్గరెందుకు తీసుకున్నట్లు? వీల్లేదు! ఆ కండక్టరుని ఇలా వదిలెయ్యడానికి వీల్లేదు. తనకివ్వవలసిన పది పైసలూ ముక్కు మీద గుద్ది మరీ పుచ్చుకోవాలి. వెంకట్రావుకి దృఢనిశ్చయం కలిగింది. నిశ్చయమైతే కలిగింది కాని, పది పైసలూ ఎలా అడగాలో అర్థం కాలేదు. 'ఇదిగో కండక్టరూ! నువ్వు పది పైసలు ఇవ్వాలి నాకు' అంటే వాడు 'మీకెక్కడివ్వాలి సార్! చిల్లరంతా అప్పుడే ఇచ్చేశాను కదా?' అంటాడేమో. అప్పుడు వాడితో తగూ పెట్టుకోవాలి. పది పైసలకోసం ఇంత కక్కుర్తి పడుతున్నాడేమిటని బస్సులో వాళ్ళంతా తనని ఎగా దిగా చూస్తే? తన పరువు పోదూ? అలా కాదు. 'కండక్టరూ! విజయవాడకి టిక్కెట్టెంతోయ్?' అని అడగాలి. 'రెండూ నలభై పైసలు సార్' అని వాడు చెపితే, మరి నేను టిక్కెట్టుకి పది రూపాయలు ఇస్తే రెండూ డెభ్భై పైసలు తిరిగిచ్చావేం?' అని అడుగుతే 'మీరు పొరబడి ఉంటారు సార్! నేను రెండూ ఏభై పైసలిచ్చాను' అని వాడు దబాయిస్తే. ఇలా దబాయించే ధైర్యం ఉండబట్టే గాబోలు, ఓ నవ్వొకటి తన మొఖాన పారేసి పది పైసలు లాగేసుకుపోయాడు. వెంకట్రావుకి పళ్ళు పటపట లాడాయి. 'ఇలాంటి వెధవలమీద జాలి తలచకూడదు.' వెంకట్రావుకి ఒళ్ళు మండిపోయింది. బస్సు కదిలింది.

నల్లటి తారు రోడ్డు వెనక్కి జరిగిపోతూంది రోడ్డుమీద ఎండ ఎక్కువవడం మూలాన్నేమో, జనం పల్చగా ఉన్నారు. లారీలు కూడా అప్పుడప్పుడు వస్తున్నాయ్. సూరిగాడికీ, చిన్నాడికీ, ఉత్సాహం చచ్చిపడి నీరసంగా కూర్చున్నారు. ఇప్పుడు కిటికీ దగ్గరచోటు గురించి ఇద్దరికీ శ్రద్ధ ఉన్నట్లు లేదు. ఇద్దరూ ముందుకే చూస్తున్నారు. వెంకట్రావు రోడ్డు చూసి చూసి విసుగెత్తి, డ్రైవరుని చూడ్డం మొదలెట్టేడు. 'డ్రైవరు మరీ అంత సన్నగా ఉన్నాడేం?' అనుకున్నాడు. పాపం డ్రైవరు నిజంగానే సన్నంగా ఉన్నాడు. దానికితోడు పండిపోయిన జుట్టు, అందులో బట్టతల. 'ఈ మధ్య బట్టతలలు మరీ ఎక్కువయిపోతున్నాయి' అనుకున్నాడు వెంకట్రావు. డ్రైవరుది బట్టతల. ఎర్ర పెట్టినంత నున్నాయనది బట్టతల. ఆ మాటకొస్తే తనకి కూడా ఇప్పుడిప్పుడే వస్తూంది. ఓసారి తల తడిమి చూసు

కున్నాడు. తర్వాత అలివేలు వేపు చూశాడు. అలివేలు మాత్రం ఇంకా చిన్న పిల్లలాగే వుంది. సన్నగా ఉండడం మూలాన్న యింకొంచెం చిన్నగా కనుపిస్తుంది. బస్సులో ఇంకా ఎంతమందికి బస్సులు అయ్యాయా అని వెనక్కి తిరిగి చూశాడు వెంకట్రావు. ఇంకెవరికీ ఉన్నట్టు కనిపించలేదు. ఆ వరస లోనే చివరి సీటులో ఉన్నాయనకి ఉన్నట్టుంది. కాని ఆయన తల ముందువాడు భారీ మనిషి అవడంవల్ల అటే కనిపించలేదు. ముందున్న భారీమనిషి అటూ ఇటూ ఊగుతాడేమో చూద్దామని ఒక నిముషం చూశాడు. కాని వాడు కదలలేదు. గుండ్రాయిలా కూచున్నాడు. 'పోన్లే, దిగినప్పుడు చూద్దాం' అనుకున్నాడు. మళ్ళీ డ్రైవరును చూడ్డం మొదలెట్టాడు. డ్రైవరు స్టీరింగ్ వీల్‌మీద ఒక చెయ్యి వుంచి, రెండో చేత్తో జేబులో బీడీ తీసి, నోట్లో పెట్టుకున్నాడు. 'అదెలా వెలిగించుకుంటాడు?' అనుకున్నాడు వెంకట్రావు. డ్రైవరు మళ్ళీ అగ్గిపెట్టె కూడా తీసుకున్నాడు. తర్వాత స్టీరింగ్ వీలు కొన్ని క్షణాలు వదిలేసి, రెండు చేతుల్తో అగ్గిపుల్ల గీసి బీడీ ముట్టించాడు. బస్సు నలభై మైళ్ళ స్పీడులో పోతూనే వుంది. హడలిపోయాడు వెంకట్రావు. 'ఆ స్టీరింగు వీలు గనక ఒక్క డిగ్రీ అటువేపు తిరుగుతే ఇంకేమైనా ఉందా?' బస్సులోవాళ్ళంతా గోవిందా!' అయినా ఈ బస్సువాళ్ళకి బుద్ధి లేదు. బస్సు నడుపుతున్నప్పుడు సిగరెట్లు, బీడీలు డ్రైవరులు కాలిస్తే యావజ్జీవ కారాగారశిక్ష వేసెయ్యాలి లేకపోతే ప్రమాదాలు తప్పవు. కాని వో బీడీ కాల్చినందుకు అంత శిక్ష అనవసరమేమో ననిపించింది. 'ఈ డ్రైవరులకి బీడీలు ముట్టించడానికి వేరే కుర్రాళ్ళని పెడితే మంచిదేమో! ఇప్పటికే ఈ బస్సులు నడపడంవల్ల నష్టంట! ఇంకా కుర్రాళ్ళని ఎక్కడ పెడతారు? ఈ ప్రోబ్లమ్‌కి సొల్యూషన్ ఏదీ ఉన్నట్టు కనిపించలేదు వెంకట్రావుకి. విధిలేక బీడీల ఆలోచన వింటి విరమించుకున్నాడు.

మళ్ళీ పది పైసల మాట జ్ఞాపకం వచ్చింది. కండక్టరు వేపు చూశాడు. కండక్టరు వెనకవేపు ఎవరితోనో దెబ్బలాడుతున్నాడు. 'టికెట్టు నలభయి పైసలయితే ముప్ఫయి అయిదే ఇస్తావేం? అని ఒక ముస

అంతరాంతరాలు

లాయిని అడుగుతున్నాడు ... పైసలు అయిదు లేకపోతే నలభయ్యేటి? నేను మొన్న జాతరప్పుడు వచ్చినాను కదా? అయిదు పైస లెక్కువ అడుగుతావేం?' అని దబాయిస్తూంది ముసిలిది. 'ఫరవాలేదే! ముసిలిది కూడా దబాయిస్తూంది. తనకన్నా ముసిలామె వయం' అనుకున్నాడు వెంకట్రావు. అలా అనుకునేసరికి అతనికి పౌరుషం వచ్చింది. పళ్ళు పట పట లాడాయి. వెంటనే వెళ్ళిపోయాడు కాని తను మాత్రం ఆ పది పైసలు వదిలేవాడా? అయినా ఇప్పుడు మాత్రం వదులుతాడా ఏమిటి? ఈసారి బస్సు ఆగగానే పుచ్చుకోడూ? ఇదిగో కండక్టరూ! విజయవాడకి టిక్కెట్టెంతోయ్?' మళ్ళీ కండక్టరులో పది పైసలు ఇప్పించడానికి చెయ్యవలసిన సంభాషణ బుర్రలో తిరగడం మొదలెట్టింది.

బస్సు ఖణేలుమని ఒక్కసారి ఆగింది 'సీటు లేకుంటే ఆపుతావేమయ్యా స్వామీ?' కండక్టరు డ్రైవరు మీద విసుక్కున్నాడు. డ్రైవరు సన్నటి మెడని వోసారి వెనక్కి తిప్పి మళ్ళా ముందుకి చూడ్డం మొదలెట్టాడు. తలుపు దగ్గర మళ్ళీ జనం గుమిగూడారు. ఈసారి కూడా కండక్టరు ఒక్కొక్కరి దగ్గర దబాయించి డబ్బులు పుచ్చుకుని బస్సెక్కించడం మొదలెట్టేడు. సీట్లు నిండిపోయినా ఎక్కించారు. వెంకట్రావుకి మండిపోతూంది. 'వీడెంత బిజినెస్ నడుపుతున్నాడూ! లాభంలేదు, తనేదో చెయ్యాల్సిందే. 'ఇలాంటి వాళ్ళుంటే దేశం ఎలా బాగుపడుతుంది. అందుకే ఇలా ఏడుస్తూంది. కానియ్యి. వీడి అంతు కనుక్కుంటాను. కాని కండక్టరు అంతు ఎలా కనుక్కోవాలో అర్థం కాలేదు వెంకట్రావుకి. బస్సు బయలుదేరింది.

...బస్సు ఆగింది. జనం బస్సు మీద విగబడ్డారు. కండక్టరు అందిన వాళ్ళకి టిక్కెట్టిచ్చి 'ఇంక ఖాళీ లేదు! రైట్!' అన్నాడు. ఇంతలో వో ముసలమ్మ తోసుకుని బస్సెక్కపోతుంది కండక్టరు ఆమె చేతిని తీసి, ఆమెను వెనక్కి తోసాడు. ముసిలమ్మ రోడ్డు మీద పడిపోయింది. కండక్టరు చూసి 'ఇంకెప్పుడూ ఇలా ఎక్క

కమ్మా' అని 'రైట్' అన్నాడు. బస్సు బయలుదేరింది. వెంకట్రావుకి మండపోయింది. లేచి 'స్టాప్' అని అరిచాడు. డ్రైవరు హడలిపోయి బస్సు ఆపాడు. కండక్టరు దగ్గరకు వచ్చి వెంకట్రావు 'నీకు మతి లేదటయ్యా? ముసిలావిడ బస్సెక్క పోతూంటే తోసేస్తావా? జాగ్రత్త! రిపోర్టు చేస్తాను' అన్నాడు. కండక్టరుకి కళ్ళు ఎర్రగా అయ్యాయి. 'ఏం సార్! నీతులు చెప్తున్నారు? మీరు చెయ్యండి నా ఉద్యోగం చూస్తాను' అన్నాడు. 'ఏం కూశావురా రాస్కెల్! నన్ను కండక్టరు ఉద్యోగం చెయ్యమంటావా?' అని గూబ మీద ఒకటిచ్చాడు వెంకట్రావు. ఆ దెబ్బకి కళ్ళు తిరిగి పడ్డాడు కండక్టరు. డ్రైవరు పరుగెట్టుకుని వచ్చాడు. అసలే సన్నంగా ఉన్నాడు. వణికిపోతున్నాడు. 'నువ్వు వణక్కు! రిపోర్టు చెయ్యనులే' అని హామీ ఇచ్చాడు వెంకట్రావు. డ్రైవరు వణకడం మానేశాడు. బస్సులో వాళ్ళంతా కండక్టరుని రకరకాలుగా తిట్టడం మొదలెట్టేరు. 'అందరి దగ్గరా పదేసి, ఇరవై దేసి పైసలు ఎక్కువ పుచ్చుకుంటాడు సార్!' అన్నాడొకడు. వెంకట్రావుకి పది పైసల సంగతి గుర్తొచ్చింది. కండక్టరు షాక్కా పట్టుకుని 'విజయవాడకి టిక్కెట్టెంత' గదమాయించి అడిగాడు. వాడు వణికిపోతూ 'రెండూ నలభై సార్!' అన్నాడు. 'మరి నా పది పైసలు తిరక్క ఎవ్వావేం?' అని మరొక దెబ్బ వేశాడు కండక్టరుని వెంకట్రావు. ఆ దెబ్బకి కండక్టరు కాళ్ళ మీద పడ్డాడు. 'క్షమించండి సార్! పొరపాటు జరిగిపోయింది.' సంచీలోంచి పది పైసలు తీసి ఇచ్చేసాడు 'ఇంకా ఎవరెవరి దగ్గర తీసుకున్నావో అందరికీ యిచ్చెయ్యి!' కండక్టరు అందరికీ ఇచ్చేసాడు. 'ఊం! బుద్ధి కలిగి వుండు! ఇంకెప్పుడూ అమర్యాదగా ప్రవర్తించకు!' వెంకట్రావు కండక్టరు చొక్కా వో గుంజు గుంజి వెళ్ళి సీటులో కూర్చున్నాడు. అందరూ మాట్లాడకుండా నిశ్శబ్దంగా సీట్లలో సర్దుకున్నారు. అలివేలు ఆశ్చర్యంగా వెంకట్రావు వేపు చూడడం మొదలెట్టింది. బస్సు బయలుదేరింది...

'ఏమండీ! ఏమండీ! ఏమిటలా కూర్చున్నారు? దిగండి! విజయవాడ వచ్చేసింది.'


అలివేలు కుదపగానే ఉలిక్కిపడి వెంకట్రావు లేచాడు. చుట్టూ చూశాడు. విజయవాడ స్టాండులో ఆగి ఉంది బస్సు. అప్పటికే సగం మంది దిగిపోయారు. గాభరాపడి వెంకట్రావు లేచి నిలుచున్నాడు. 'సామాన్లన్నీ ఉన్నాయా? ఎర్రపెట్టేదీ? ఒరే వాడెవడో ఎర్ర పెట్టె పట్టుకుని దిగి పోతున్నాడు చూడు' అన్నాడు.

'అవును బాబ్బా! వాడు కూలీట. ఎర్ర పెట్టె పట్టుకుని దిగి పోతున్నాడు. ఇందాక ఎవడో బుట్ట పట్టుకొని దిగిపోతున్నాడప్పుడే' అన్నాడు పూరిగాడు. 'దిగిపోయాడా? వెధవ! నువ్వేం చేస్తున్నావ్ చూస్తూ. వాడు దిగిపోతూంటే?' కసిరాడు వెంకట్రావు. 'హవ్వంతంతే! సామాను చూడ వచ్చింది వాడా ఏమిటి? బాగానే ఉంది వరస! ముందు మీరు దిగి రాండి! వాళ్ళు సామాన్లు పట్టుకొని ఎక్కడికీ పోరు! అక్కడే ఉంటారు!' గదమాయించింది అలివేలు.

ఆ తర్వాత లెక్కపెట్టు కూలీతో అర్ధ గంట దెబ్బలాడి, వాళ్ళకి అర్ధ రూపాయిచ్చి వదిలించుకునేసరికి, వెంకట్రావు తల ప్రాణం తోకకి వచ్చింది. ఇంక బేరమాడే ఓపిక లేక రిక్షావాడు అడిగిన ధరకి అందరితో పాటు రిక్షా ఎక్కేసాడు. అంతలో కండక్టరు ఇవ్వవలసిన పది పైసలూ మళ్ళీ గుర్తొచ్చింది. 'అరె! అలివేలూ! కండక్టరు పది పైసలివ్వాలి, అడిగొస్తానుండు' అని దిగబోయాడు. అలివేలు ఒక్క క్షణం వెంకట్రావు ముఖంలోకి చూసి, 'మీకీ మధ్య మతిగాని పోవడం లేదు కదా' అంది. వెంకట్రావు చప్పబడిపోయాడు. అలివేలుకేం తెలుసు ఆ పది పైసల వెనకనున్న కథ—

'మాష్టారూ! విజయవాడ వచ్చేసింది దిగరా?' పక్కనున్నాయన భుజం తట్టే వరకీ ఈ లోకంలో పడ్డాను. 'అరె! విజయవాడ అప్పుడే వచ్చేసిందా?' అన్నాను. 'భలే వారే! బస్సు ఆలస్యమైపోయింది. రెండు గంటల్లో రావలసింది మూడు గంటల్లో వచ్చింది. ఇంకా నయం' అన్నాడు ఆయన దిగిపోతూ. 'ముగ్గురి పిల్లలతో, పెళ్ళాంతో నా ముందు కూచుని ప్రయాణం చేసిన బట్టతలాయన ఏడీ? ఆయన తలలో యిలాంటి ఊహలు మెదిలి ఉంటాయని నేననుకున్నందుకు మనసులోనే ఆయనకు క్షమాపణ చెప్పుకున్నాను.

దిగి కండక్టరు కోసం చూసాను. 'అరె! పది పైసలు ఇవ్వకుండానే వెళ్ళిపోయాడే!' ●



చిత్ర పరిశ్రమకు గడ్డు రోజులు

మన ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని యిచ్చే కొద్ది పరిశ్రమల్లో సినిమా ఒకటి. కానీ యీ పరిశ్రమకు ప్రభుత్వం చాలా అన్యాయం చేస్తూవుంది. సంవత్సరానికి రెండుసార్లయినా ముడి ఫిలిం కొరత యేర్పడుతూవుంది. నిర్మాత కొన్ని లక్షల వ్యయంతో సినిమా తీస్తే, సెన్సారు పేరిట కత్తిరించి, మరలా ఆ నిర్మాతకు కొత్త యిబ్బందులను కల్పిస్తూవుంది. సెన్సారింగులో కూడా తన మనలు [illegible] జరుగుతున్నాయి. ఒక చిత్రానికి ఎన్ని అసభ్యమయిన దృశ్యాలున్నా, అశ్లీల సంభాషణలున్నా తనవాడు అనుకుంటే, 'యు' సర్టిఫికేటు యివ్వడం. తనకు ఆ ఇష్టుడు కాకపోతే ఇక్కడ సెన్సారు చెయ్యడం కుదరదు—బొంబాయికి వెళ్ళి చేయించుకోండి అని చెప్పడం సర్వసాధారణంగా జరుగుతూవుంది. ఒక సన్నివేశానికి సరిపడా పాట చాలా అవసరమని కథకుడు, దర్శకుడు చెపితే, నిర్మాత కొన్నివేలు ఖర్చుపెట్టి పాటను రికార్డింగు చేయించి, చిత్రీకరిస్తాడు. తీరా సినిమా పూర్తయిన తర్వాత, నిడివి చాలా వుందంటే, ఆపాట లేకపోయి ఫర్వాలేదు అని సునాయాసంగా తీసేస్తారు దర్శకుడు, ఏవిధంగా చూసినా ఆర్థికంగా దెబ్బతినేవాడు నిర్మాత మాత్రమే.

* * *

'అష్టకష్టాలుపడి సినిమా పూర్తి చేసాడనుకుందాం. పాపం, విడుదలకోసం వెయిట్ చెయ్యడం, వుండివుండి గుంపులో గోవిందా అంటూ రిలీజ్ కావడం, వెళ్ళిన వెంటనే తిరుగుటపాలో డబ్బాలు తిరిగిరావడం'— యిదీ నేటి చిత్రపరిశ్రమ పరిస్థితి. నిర్మాతల నిజమైన స్థితి.

ఐకమత్యం కావాలి

నిర్మాతలో ఐకమత్యం లోపించడం వల్ల, పంపిణీసంస్థలకు సామరస్యం లేకపోవడం వల్ల, చిత్రాల విడుదలప్పుడు [illegible] తీసుకోలేక పోతున్నారు. వారానికి రెండేసి చిత్రాలు విడుదలవుతున్నాయి. ప్రజలను అనేకరకం చిత్రాలతో [illegible] పెడుతున్నారు. ఏ చిత్రం చూడాలో తెలియని స్థితిలో వున్నారు ప్రేక్షకులు. అందుకే విడుదలయిన చిత్రాల్లో 80 శాతం ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. పంపిణీదారుల డబ్బు ఎలాగా వస్తేవుంది గనక దెబ్బతినేది మళ్ళీ నిర్మాతే. తాము నష్టపోతున్నామని తెలిసి కూడా, నిర్మాతలు హడావిడిగా విడుదల చేసేస్తున్నారు తమ చిత్రాలను. ఈ పద్ధతి పరిశ్రమకు ఆరోగ్యకరమైనది కాదు.

నష్టాలే ఎక్కువ

1971 జనవరినుండి యిప్పటివరకు వారానికి సగటున రెండు చిత్రాలచొప్పున విడుదలయ్యాయి. ఈ చిత్రాల్లో నిర్మాతకు లాభాలను తెచ్చిపెట్టిన చిత్రాలు అయిదుమాత్రమే. నిర్మాతకు పెట్టుబడిని సంపాదించినవి ఆరు మాత్రమే. మిగతా వన్నీ దారుణంగా దెబ్బతిన్నాయి. కానీ నిర్మాతల సంఖ్య దిన దిన ప్రవర్ధమానమవుతూ వుంది. పాతవాళ్ళు గాక కొత్తవాళ్ళు [illegible] 50 వేలతో చిత్రాన్ని ప్రారంభించి, రెండు [illegible] గోళ్ళు గిల్లుకునే వాళ్ళు. కొందరైతే, ఎలాగో చిత్రాన్ని పూర్తిచేసి సరైన తేదీలో విడుదల చెయ్యలేక చేతులు కాల్చుకునే నిర్మాతలు కొందరున్నారు.



ఇటీవల [illegible] రవీంద్రభారతిలో నాట్యప్రదర్శనం చేసిన కుమారి మాలతి. ఈమె వయసు 13 సంవత్సరాలు.

"ముందుచూపు అవసరం"

తమిళ సినిమా పరిశ్రమ బాగా దెబ్బ తినడానికి యేది కారణమైందో, అదే పద్ధతి తెలుగు నిర్మాతలు అవలంబించడం వల్ల, ఆ గతి మన పరిశ్రమకు కూడా పట్టడానికి ఎంతోకాలం పట్టదు. ఈ నిజాన్ని నిర్మాతలు గుర్తించి తమలో సంఘీభావాన్ని యేర్పరచుకొని, డిస్ట్రిబ్యూటర్లను సమ్మతింపజేసి, సరైన తేదీలో పక్కాగా రిలీజ్ అయ్యే యేర్పాటును చేసుకుంటే, మన పరిశ్రమ మూడు పువ్వులు ఆరు కాయలుగా వుంటుంది. లేకపోతే శ్రీమత్ రమారమణ గోవిందా కావాల్సిందే.

* * *

ప్రతి నిర్మాత కలర్ చిత్రం తీయాలనుకోవడం కూడా చాలా పెద్ద పొరపాటు. కథయొక్క అవసరాన్నిబట్టి, [illegible]లో వుండే సన్నివేశాలకు కలర్ [illegible] తప్ప యీ ప్రయోగాలు జయవంతం కాదు. ఒక ప్రింటు కలర్‌కు అదనపు ఖర్చు అవుతుంది. పిక్చరుకు [illegible] గ్యారంటీ యెవ్వరూ యివ్వలేరు. అలాంటి పరిస్థితుల్లో నిర్మాతలు అనవసరమయిన పోటీలు పెట్టుకుంటే యిబ్బంది పడతారు.

* * *

ఏదో ఒక చిత్రం బ్రహ్మాండంగా ప్రదర్శింపబడిందనుకుని, అన్ని చిత్రాలు అంతే విజయాన్ని సాధిస్తాయి అనుకుని, కలర్ నిర్మాణానికి పూనుకుంటే, ఫలితం నిరాశ [illegible] బహుమతిగా యిస్తాయి. అందుకని కష్టసమయంలో [illegible] ఐకమత్యంతో [illegible] పాటు పరిశ్రమ [illegible]



'చిన్ననాటి స్నేహితులు'లో వాణిశ్రీ, శోభన్‌బాబు.

చిత్రసమీక్ష :

చిన్ననాటి స్నేహితులు

శ్రీధర్, శ్రీనివాసరావు స్నేహితులు. ఒకరు యజమాని. మరొకరు మేనేజరు. ఆఫీసులో ఎవరిబాధ్యతలు వారు చేస్తున్నా ఇంటి కొచ్చేసరికి ఏరా, ఒరే అనుకుంటారు. వారిద్దరూ చిన్ననాటి స్నేహితులు. శ్రీధర్ సంపన్నుడు. అన్నీ వున్నా—ఇంటి కొచ్చేసరికి ఎదురువచ్చే భార్యలేదు, ఆప్యాయంగా పలుకరించే తల్లి లేదు. అతనికి ఉన్నది ఒకేఒక్క కుమార్తె అరుణ. ఆమెకు తండ్రిదగ్గర చనువు తక్కువ. భయం. శ్రీనివాసరావు అంటే ఆమెకి భక్తి, గౌరవాలు, చనువు. తనకి ఏంకావలసినా అతనితోనే చెప్తుంది. 'అంకుల్, అంకుల్' అంటూ అతని వెంటే ఆపేక్షగా పిలుస్తుంది.

ఒకరోజు స్నేహితురాలి పెళ్ళికి బెంగుళూరు వెళ్తూ ట్రైన్‌లో అనుకోకుండా చిన్ననాటి స్నేహితుడు బాబుని కలుస్తుంది అరుణ. వారిమధ్య ఆ స్నేహం చిగురులు తొడిగి ఇద్దరినీ ఒకటి చేస్తుంది. ఒకరాత్రి బాబు ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. శ్రీధర్‌కి గుండెపోటు వస్తుంది. శ్రీనివాసరావు దగ్గరుండి పరిచర్యలు చేస్తాడు. అరుణ బెంగుళూర్‌నుంచి తిరిగి వస్తుంది. ఆమెకి చక్కని సంబంధం చూసి, పెళ్ళి చెయ్యాలని ఆరాటపడతాడు. ఈ సంగతి శ్రీనివాసరావుతో చెబుతాడు. ఈలోగా అరుణ తాను తల్లి కాబోతున్నట్లు తెలుసుకుంటుంది. బాబుకి ఉత్తరం రాస్తుంది. తాను వస్తున్నానని ఆమెకి జవాబు రాశాడు. ఆ ఉత్తరం కన్నా బాబు మరణవార్త ముందుగా వచ్చింది పేపర్లో. అరుణ క్రుంగిపోయింది.

శ్రీధర్ కుమార్తెకు పెళ్ళి చెయ్యాలని ఒత్తిడి తెస్తాడు. అరుణ శ్రీనివాసరావుతో తన ప్రణయగాథంతా చెప్తుంది. అదివిని తను స్నేహితుడయినా ఈ విషయం తండ్రితో చెప్పనని అరుణచేత ప్రమాణం చేయించుకున్నాడు...కథ ఎలా ... సాగుతుంది. అరుణ సమస్యకు పరిష్కారం ఏమిటి ?...ఆసక్తికరంగా సాగిపోయే ఈ చక్కని కుటుంబకథా చిత్రంలో శ్రీనివాసరావుగా యన్. టి. రామారావు, శ్రీధర్‌గా జగ్గయ్య, బాబుగా శోభన్‌బాబు, అరుణగా వాణిశ్రీ నటించారు. దేవిక, కాంతకుమారి, రాజబాబు, రాజసులోచన, అల్లు రామలింగయ్య, పుష్పకుమారి, రమాప్రభ, ఇతర ముఖ్యపాత్రలు పోషించారు.

సంభాషణలు పద్యాలు జూనియర్ సముద్రాల, సంగీతం టి. వి. రాజు, కెమెరా రామ్. యస్. రాల్ నిర్వహించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : శ్రీ కాశీనాధుని విశ్వనాథ్, నిర్మాత : శ్రీ డి. వి. ఎస్. రాజు.

అక్టోబరు 6వ తేదీన ఆంధ్రలో విజయా పిక్చర్స్ ద్వారా విడుదలయి విజయవంతంగా ప్రదర్శించబడుతున్నది.

— మోహన్ కుమార్ ●



'నేనూ మనిషినే' ... నచిత్రంలో ఒక సన్నివేశంలో సత్యనారాయణ, ఎమ్మెస్, కృష్ణ, ... కాంచన.

సినిమా

పాత్రలకు తగ్గ తారాగణం

ప్రముఖ నవలా రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి వ్రాసిన 'విజేత' ను చదివే వుంటారనుకుంటా. ఆ నవల చదివేటప్పుడు నాయకీ నాయకులుగా వాణిశ్రీ, అక్కినేని అయితే బావుంటారు అనే భావన మెదడుకు తడుతుంది. అందుకే ప్రముఖ ప్రజ్ఞావంతుడైన దుక్కిపాటి మధుసూదనరావు 'విజేత' నాయికగా వాణిశ్రీని, నాయకుడిగా అక్కినేనిని తీసుకున్నారు. ఇలాంటి కథలకు సంభాషణలను వ్రాయగల సామర్థ్యం ఆచార్య ఆత్రేయకు వున్నంతగా మరొకరికి వుండదు గనుక, మధుసూదనరావు ఆత్రేయతో మాటలను వ్రాయిస్తున్నారు. డైరెక్ట్ చేసిన చిత్రాల్లో 90 శాతం విజయవంతమైన ఆదుర్తి సుబ్బారావు 'విజేత' కు సారథ్యం వహిస్తున్నారు.

ఆరోగ్యకరమైన నిర్ణయం తీసుకున్న శోభన్‌బాబు

ప్రస్తుతం శోభన్‌బాబుకు మంచి డిమాండు వుంది. వచ్చిన చిత్రాలు వచ్చినా అంగీకరించే స్థితిలో లేడు శోభన్. మంచి కథ, చక్కటి పాత్ర, సౌమపారీ, ప్రతిభావంతులైన టెక్నికల్ హాండ్స్ వున్న సంస్థలకు మాత్రమే ప్రిఫరెన్సు ఇవ్వడానికి నిశ్చయించారు శోభన్. ఈ నిర్ణయం చాలా ఆరోగ్యకరమైనది అని ప్రముఖ దర్శకులు కొందరు అన్నారు నాతో. 'ఎందుకిలాంటి నిర్ణయం తీసుకున్నారు' అని శోభన్‌ను ప్రశ్నించాను. 'ఎక్కువ చిత్రాలు ఒప్పుకుంటే, ఏ నిర్మాతకూ సరిగా డేట్సు ఇవ్వలేక పోతున్నాను. కాల్‌షీట్ల అడ్జెస్ట్‌మెంట్లతో సతమత మవడంకన్నా ఒప్పుకున్న కొన్ని చిత్రాలకు వలసినన్ని డేట్సు ఇస్తే నిర్మాతకు లాభసాటిగా వుంటుంది. నాకూ పాత్రపట్ల ఎక్కువ కృషి చెయ్యడానికి అవకాశం వుంటుందనే భావంతోనే యీ నిర్ణయానికి (అంటే సాలుకి తొమ్మిది చిత్రాలు) వచ్చాను.' అన్నారు శోభన్. యిప్పుడు నటిస్తున్న చిత్రాలన్నింటిలోనూ అతగాడికి మంచి పేరు తప్పక వచ్చేవిధంగా నటించాడు అని ఆయా చిత్ర దర్శకులు చెప్పారు.



'మొనగాడొస్తున్నాడు జాగ్రత్త'లో జ్యోతిలక్ష్మి.

ఎనిమిది పాటల్లో ఏది గొప్పదో చెప్పడం కష్టం

నిర్మాత సి. ఎస్. రాజు నిర్మిస్తున్న 'పవిత్ర హృదయాలు' చిత్రానికి సంబంధించిన పాటలను వినే అవకాశం కలిగింది. ఎనిమిది పాటలున్నాయి. వీటిలో ఏది గొప్పగావుందో తేల్చడం కష్టమనిపించింది. కవి నారాయణరెడ్డి, సంగీత సారథి టి. చలపతిరావు పోటీపడ్డారా అనిపించింది. కథను వినిపించారు నిర్మాత. కథ బాగా వుంది. ఎన్టీఆర్‌కు డబల్ రోల్, సితార్ విద్వాంసుడుగా రామారావు, ఆయన అన్నగా మూడి రెండు అపూర్వమయిన పాత్రలను పోషిస్తున్నారు. జమున నాయిక, చంద్రకళ రామారావుకు ప్రేయసి. స్వార్థం కోసం ఎంతకైనా తెగించే వ్యక్తిగా సత్యనారాయణ నటిస్తున్నారు, ఇతర పాత్రలను రాజబాబు, అల్లు రామలింగయ్య, జయకృష్ణ, శాంతకుమారి, సంధ్యారాణి పోషిస్తున్నారు. ఈ చిత్రంలో రెండు కలర్ పాటలున్నాయి. ఎన్టీఆర్ చాలా అందంగా కనిపిస్తారీ చిత్రంలో. మాటలను పినిశెట్టి, కళను సూరన్న, ఛాయను కె. ఎస్. ప్రసాద్ నిర్వహిస్తున్నారు. యీ సముజ్వల సాంఘికానికి ఏ. సి. త్రిలోకచందర్ దర్శకుడు. సి. ఎస్. రాజు



'పవిత్ర హృదయాలు' చిత్రంలో హాస్యనటుడు అల్లు రామలింగయ్య, నటి చంద్రకళ.



'వెర్రిబాగులోడు'లో నాయిక పలివగా.

వెంకటేశ్వర భక్తులు. అందుకే తన సంస్థకు శ్రీ విజయ వెంకటేశ్వర అని పేరు పెట్టారు.

అక్కినేనికి శివాజీ ప్రశంస

'ప్రేమనగర్' సినిమాను శివాజీ చూశారట. 'నీ ప్రమాదనాగ నటిచ్చిరికిరాయే' అని అక్కినేనిని ప్రశంసించారట. 'కృష్ణా మాక్స్ తప్ప మిగతా చిత్రమంతా ఒక షోకేస్ లాగుంది; నాకు తమిళంలో నటించే అవకాశం వస్తే చాలా గర్వపడుతున్నాను' అని నాగేశ్వరరావుతో చెప్పారట శివాజీ.

నాగేశ్వరరావుతో విఠలాచార్య అనుభవం

'ఏమిటండీ, విశేషాలు' అని అడిగాను విఠలాచార్యను. ''పేదల బ్రతుకు' చిత్రం చాలా బాగా వస్తూంది. 'హీరో నాగేశ్వరరావు తన సొంత చిత్రంగా యెంచి, చిత్రం అద్భుతంగా వుండడానికి కృషి చేస్తున్నారు. అక్కినేని నాగేశ్వరరావుతో పని చేస్తుంటే నాకు వయస్సు తగ్గుతుందా అనిపిస్తుంది ఆయనది పసిపిల్లవాడి మనస్తత్వం. అందరినీ సమానగౌరవంతో చూసే వ్యక్తిత్వం ఆయనకుంది. తన ఒక్కడికే ప్రాధాన్యత కావాలి అని కోరే రకం కాదు. సినిమా కృషివలనే యే చిత్రమయినా బాగా వస్తుంది అంటారు నాగేశ్వరరావు. నేను ఎందరితోనో పనిచేశాను. కాని అక్కినేనితో వున్న సుఖం, సహకారం నాకు వేరెక్కడా లభించలేదు' అన్నారు ఆచార్య.

జయలలిత ద్విపాత్రాభినయం

'తర్వాత ప్రాజెక్టు ఏమిటి?' అన్నాను. 'జయలలిత నాయికగా, ఈస్ట్‌మన్‌కలర్‌లో ఒక చిత్రాన్ని జనవరిలో ప్రారంభించాలనుకుంటున్నాను. ఈ చిత్రంలో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. నాయకుడి పాత్రకు ఒక కొత్త యువకుడ్ని తీసుకున్నాను' అంటూ తాను పరిచయం చెయ్యబోతున్న వ్యక్తిని నాకు చూపించారు.

కొత్త నటుడు

'నమస్కారమండీ', అన్నాడు ఆ యువకుడు. 'మీ పేరేమిటి? నాటకానుభవం వుందా? మీరేగారు' అని ప్రశ్నించాను. 'నా అసలు పేరు రషీద్. విఠలాచార్య పెట్టిన పేరు సంతోష్‌కుమార్. మాది హైదరాబాదు' అని జవాబిచ్చాడు. 'నేను గుర్రపుస్వారీ, డ్యాన్సింగు, స్విమ్మింగు, కత్తిసాము నేర్చుకుంటున్నాను' అన్నాడు సంతోష్.

సంతోష్‌కుమార్ ఆరడుగుల పొడవు వున్నాడు. పొడవుకు తగ్గ శరీర సౌష్ఠవం వుంది అతనికి. గుండ్రని కళ్ళు, చక్కని ముక్కు, మంచి వర్ఛస్సు వుంది సంతోష్‌కి. విఠలాచార్య పరిచయం చేసిన తారలెందరో యివాళ పాపులర్ అయివున్నారు. సంతోష్ కుమార్‌కి తెలుగు బాగా వచ్చు. అన్ని అర్హతలు వున్న సంతోష్‌కి ఆంధ్ర ప్రేక్షకులు సంతోషంగా స్వాగతం యిస్తారని ఆశించవచ్చు.

అపూర్వమైన పాత్రల్లో జమున

'బంగారుతల్లి' చిత్రంలో అనితర సాధ్యమనిపించే రీతిగా నటించిన జమున వాసూ ఫిలింస్ నిర్మిస్తున్న చిత్రంలో అతి క్లిష్టమైన పాత్రను పోషించడానికి అంగీకరించింది. అలాగే జెమినీ ఆర్ట్ పిక్చర్స్ నిర్మించే చిత్రంలో జిల్లా కలెక్టరు భూమికను నిర్వహిస్తూంది. ఈ రెండు పాత్రలను తమిళంలో షావుకారు జానకి పోషించింది. రెండు పాత్రలకు వున్న వైవిధ్యం అంతా ఇంతా కాదు. జమునకు యీ రెండు పాత్రలు మహోన్నతమైన స్థానాన్ని యిస్తాయి.

అన్యోన్య దాంపత్యానికి ప్రతిరూపాలు!

శారదకు భగవంతుడిమీద విపరీతమైన నమ్మకం. ఆమె ప్రతి రోజూ దేవుడికి



'తల్లీ కూతుళ్ళు'లో శోభన్‌బాబు, కాంచన.

పూజ జరిపి. కర్పూర హారతినిస్తుంది ఆమె భర్త శోభన్ పేరమోసిన డాక్టరు. హాస్పిటల్‌నుండి హఠాత్తుగా శోభన్‌కు మాంచి డిమాండ్ వుంది. శోభన్ శారదల అన్యోన్య దాంపత్యానికి ప్రతీకగా పాట అని చెప్పడం వుచితం.

ఒకరోజు యథావిధిగా శారద హారతి పళ్ళెంతో శోభన్ దగ్గరికి వస్తుంది. అతడు హారతిని కళ్ళకద్దుకుంటాడు. ఆమె కోపంగా శోభన్ తలపై కొడుతుంది. శారద దగ్గరికి లాక్కుంటాడు శోభన్. 'టిఫిన్ తినండి' అని శోభన్‌కు ప్లేటు ఇస్తుంది. 'వుహూం, నేను తినను' అని మారాం చేస్తాడు చిన్న పిల్లాడిలాగ. శారద తనచేత్తో తినిపిస్తుంది టిఫిన్. 'శాంతం అమ్మగారూ, సిగ్గెందుకూ చెప్పండి'

సినిమా

అని స్పాత్‌షాట్ ఇచ్చి సాగనంపింది శారద

శోభన్ శారదలు విశ్వామాతనంగా తమ దాంపత్య జీవితాన్ని సుఖమయం చేసుకుంటూ, తియ్యటి కలలలో వుజ్జ్వల భవిష్యత్తును వెతుకుతూ వెళుతుంటూ. ప్రతి క్షణాన్ని అనురాగపు బంధాలకు అంకితం చేసుకుంటూ వుండడాన్ని కవి నారాయణరెడ్డి తమ కలం ద్వారా ఎంత మధురాతి మధురంగా నిర్వచించారో చూడండి!

'నీ గుండెల సవ్వడిలోన
నా గుండెల గుసగుసలుంటే
నీ కంటి పాపలలోన
నా కలలు రూపొందుతుంటే
మన బ్రతుకే అనురాగానికి

సినిమా వార్తలు

● అన్నపూర్ణా పిక్చర్స్ 'విచిత్ర దాంపత్యం' (?) నవంబరు 12న అన్నపూర్ణా ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది. జి. రామినీడు దర్శకుడు.

● చంద్ర ఆర్ట్ పిక్చర్స్ 'దత్తపుత్రుడు' షూటింగ్ అక్టోబరు 26న ప్రారంభమవుతుంది. టి. ఎల్. బాబు దర్శకుడు.

● పూర్ణా ఆర్ట్ పిక్చర్స్ 'కూతురు కోడలు' అక్టోబరు 29న నవయుగ ద్వారా విడుదలవుతుంది. లక్ష్మీదీపక్ దర్శకుడు.

● విఠలాచార్యగారి 'పేదల బ్రతుకు' అవుట్‌డోర్ షూటింగ్ హైదరాబాదులో అక్టోబరు 19నుండి ప్రారంభం అయింది. 31 వరకు సారథి స్టూడియోలో జరుగుతుంది. విఠలాచార్య దర్శకుడు.

● ప్రసాద్ స్టూడియోలో రికార్డింగ్ థియేటరు విజయదశమినాడు ఘంటసాల శ్లోకంతో ప్రారంభమైంది.

● సత్యచిత్ర 'తాసిల్దారుగారి అమ్మాయి' లక్ష్మీ ఫిలింస్ ద్వారా నవంబరులో విడుదలవుతుంది. ప్రకాశరావు దర్శకుడు.

● కాట్రగడ్డ నరసయ్య సినిమా పరిశ్రమను గురించి క్షుణ్ణంగా పరిశోధించి దాని ఆయువుపట్టులను సమగ్రంగా చిత్రీకరించిన 'చలన చిత్ర పరిశ్రమ సమీక్ష' గ్రంథాన్ని హీరో శ్రీకాంత్ ఆవిష్కరించారు.

● వివాహ శుభకార్యాలకు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన కళ్యాణ మండపాల నిర్మాణంలో కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియజేసే విధంగా కాట్రగడ్డ నరసయ్య రచించిన 'వాస్తు దృష్టిలో కళ్యాణ మండపాలు, చిన్నబడి ఇదే ఉద్యో' గ్రంథాన్ని నటుడు నాగభూషణం ఆవిష్కరించారు.

● 'ప్రేమజీవులు' (?) అనే చిత్రంలో హీరోగా శివాజీ నటిస్తారు. కె. ఎస్. ప్రకాశరావు దర్శకుడు.

● ఉమాశ్రీ వారి 'మానవుడు దానవుడు' చిత్రంలో శోభన్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు.

● శిఖర్ ప్రొడక్షన్ అండ్ కో వారి 'పేదల బ్రతుకు'లో అక్కినేని మనవరాలిగా చంద్రకళ నటిస్తున్నది.

● చలనచిత్ర దర్శకుడు ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు అయిన శ్రీ వేదాంతం రాఘవయ్య అక్టోబరు 19వ తేదీన మదరాసులోని జనరల్ హాస్పిటల్‌లో మరణించారు. శ్రీ రాఘవయ్యగారి వయస్సు 52 సంవత్సరాలు.



'అమ్మమాట'లో శోభన్‌బాబు, శారద

శారద శోభన్‌బాబుల అద్భుత దాంపత్యం ఉమాశ్రీ వారి 'మానవుడు దానవుడు' చిత్రంలో కనిపిస్తుంది. పి. చిన్నపరెడ్డి నిర్మిస్తున్న యీ సంచలనాత్మక చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు; సుకదేవ్ ఛాయాగ్రాహకుడు.

లైట్ బాయ్

క్లాప్ కొట్టిన చిత్రం!

క్యారెక్టరు నటుడు జగ్గయ్య ద్విపాత్రాభినయం చేస్తున్న సౌభాగ్య కళాచిత్ర యొక్క మొదటి చిత్రానికి మహూర్తం అదే లైట్ బాయ్ క్లాప్ కొట్టడం ఒక విశేషం— కొత్త సాంప్రదాయంకూడా. ప్రముఖ దర్శకుడు పి. పుల్లయ్య స్విచ్ ఆన్ చేశారు.

సౌభాగ్య కళాచిత్రవారి 'ప్రొడక్షన్ నెం 1'లో సావిత్రి ఒక అసాధారణ పాత్రను నిర్వహిస్తుంది. యువకథానాయిక విజయనిర్మల నటిస్తున్న యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను రాజబాబు, అల్లు రామలింగయ్య, నాగయ్య, కె. వి. చలం, జగ్గారావు, శ్రీధర్ పోషిస్తున్నారు. షహీద్ లాల్ దర్శకత్వం వహిస్తున్న యీ కలర్



చిత్రానికి ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రహణం, ఆత్రేయ రచన, కోదండపాణి సంగీతాన్ని, మా రవ్వ శిల్పాన్ని, నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి రామారావు నిర్మాత.

ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్ కలర్ చిత్రం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్ ప్రస్తుతం ఒక సమస్యాత్మకమైన సాంఘిక చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్నారు. షూటింగు ఈ నెలతో పూర్తవుతుంది. నట సామ్రాట్‌తో గ్లామర్ క్వీన్ (జయలలిత) నాయికగా నటిస్తూంది. ఆచార్య ఆత్రేయ (కలం), మహదేవన్ (సంగీతం), వెంకటరత్నం (ఛాయాగ్రహణం). జి. వి. సుబ్బారావు (శిల్పం), తాతినేని రామారావు (దర్శకత్వం) ఈ చిత్రం యొక్క సాంకేతిక శాఖలకు అధినేతలు. ఎ. వి. సుబ్బారావు భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రంలోని పాత్రలను కృష్ణకుమారి, సూర్యకాంతం, సురు. గుమ్మడి, పద్మనాభం, రాజబాబు పోషిస్తున్నారు. జగ్గయ్య ఒక విశిష్టమైన భూమికను నిర్వహించారు. ఈ చిత్రం నవయుగ ద్వారా జనవరిలో విడుదలవుతుంది. ప్రేక్షకులు పెద్ద ఆశలు పెట్టుకున్న చిత్రాలలో ఇదొకటి.

సినిమా డి. వి. ఎస్. రాజు పత్రికా గోష్ఠి

'చిన్ననాటి స్నేహితులు' చిత్రం అక్టోబరు 6న విడుదలైంది. కొత్తదనం వున్న కథకు ఆదరణ లభిస్తుంది అని ఈ చిత్రానికి వచ్చిన కలెక్షన్లు ఋజువు చేసాయి. ఇటీవల డి. వి. ఎస్. రాజుగారు తమ ఇంట్లో పత్రికా గోష్ఠి ఏర్పాటు చేసారు.

'గృహ ప్రవేశం చేసినప్పుడు మిమ్మల్ని పిలవలేకపోయాను. 'చిన్ననాటి స్నేహితులు' చిత్రంపై మీ అభిప్రాయాలను తెలుసుకుందామని, మా ఇల్లు చూపిద్దామని ఈ పార్టీని యేర్పాటు చేశాను. పాత్రికేయులందరు వచ్చినందుకు సంతోషంగా ఉంది. మీరందరూ నాకు స్నేహితులు. ఇలాగే మీరు కూడా నన్ను కేవలం నిర్మాతగానే గాక మిత్రుడిగా యెంచుతూ వుంటారనుకుంటాను.' అన్నారు డి. వి. యస్. రాజు.

'ఇటీవల నిర్మాతలు చాలామంది చిత్రం రిలీజు అప్పుడు విజయవాడలో ప్రెస్ మీట్ అవుతున్నారు. నేను ఇక్కడ ఉన్న మిమ్మల్ని కలుసుకున్న తర్వాతనే నరెవ్వరినైనా మీట్ అవుదామని ఈ మీటింగును యేర్పాటు చేశాను. ప్రస్తుతం చిత్ర నిర్మాణానికి దాదాపు 10 లక్షలు అవుతూ ఉంది. చాలామందికి కలర్ మోజు యేర్పడింది. విడుదల రేటు ఎక్కువైంది. ఈ పరిస్థితి కొనసాగడం పరిశ్రమకు చాలా చెడ్డది. మీరు సమచితమైన సలహాలనిచ్చి పరిశ్రమ మూడు పువ్వులు ఆరు కాయలుగా వుండడానికి ప్రయత్నించండి' అన్నారు రాజుగారు.

మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ సినిమాలను నిర్మించే మొదటి దేశం జపాన్. రెండవ స్థానం ఇండియాది.

ఇండియాలో సుమారు 60 స్టూడియోలు, 40 లాబొరెటరీలు, 1000 మంది నిర్మాతలు, 1200 పంపిణీ సంస్థలు వున్నాయట.

మన చిత్రాలను దాదాపు 100 విదేశాలు దిగుమతి చేసుకుంటున్నాయట. తద్వారా మనకు 40 మిలియన్ల విదేశీ మారకద్రవ్యం లభిస్తుందట. 1969—'70 లో మన దేశం రు. 43.5 లు. మిలియన్ల విలువగల చిత్రాలను దిగుమతి చేసిందట.

హైదరాబాదు శ్రీకృష్ణనగర్ సాంస్కృతిక సంఘంవారు ప్రముఖ నటుడు (రంగస్థల సినిమా) సి. నాగభూషణానికి 28-9-71 న సన్మానం చేసి, కాశ్మీరు శాలువతో సత్కరించారు. రాజా రామచంద్రా రెడ్డి, ఎం. ఎల్. ఏ. అధ్యక్షత వహించారు. శ్రీ గౌతమ్ (కన్వీనర్, ప్రెజరర్) స్వాగతం పలికారు.



'జాతకరత్న మిడతంభొట్లు'లో రమాప్రభ, పద్మనాభం.

సినిమా డైరీ ఆవిష్కరణ

పత్రికా రచయిత, మమత ప్రొడక్షన్స్ అధినేత నాగిరాజా ప్రకాశం ప్రాసిన 'తెలుగు సినిమా డైరీ' 1971 పుస్తకాన్ని హీరో నాగేశ్వరరావు అక్టోబరు 9 న హోటల్ ఉడ్‌లాండ్స్‌లో ఆవిష్కరించారు. ఈ పుస్తక ఆవిష్కరణ సభకు సుందరలాల్ నహతా అధ్యక్షత వహించారు. పాత్రికేయులందరూ పాల్గొన్నారు. 'సినిమా డైరీ'

చాలా బాగున్నదని; తక్కినేని; సుందరలాల్ గారు అన్నారు.

రామాలయం

'జరిగినకథ', 'తల్లితండ్రులు' చిత్రాలను అందించిన కె. ఏ. ప్రభాకర్ యిప్పుడు 'రామాలయం' నిర్మించారు; పటిష్ఠమయిన కథ, బలమయిన సెంటిమెంటు వున్న యీ కథను దర్శకుడు కె. బాబూరావు తన మేధాశక్తిని క్రోడీకరించి అందరూ మెచ్చే చక్కటి కుటుంబ చిత్రంగా రూపొందించారు.

స్క్రీన్‌ప్లే తయారు చెయ్యడంలో బాబూరావు సిద్ధహస్తుడు. క్రియేటివ్ జీనియస్‌గల యువకుడు. తను చెప్పదలచిన దాన్ని గజిబిజి చెయ్యకుండా సూటిగా చెప్పగల ప్రతిభాశాలి. వయస్సుకు మేధస్సుకు సంబంధంలేదని నిరూపించిన గట్టివాడు బాబూరావు.

అన్నదమ్ముల కథ

ఒక గ్రామంలో యిద్దరన్నదమ్ముల మధ్య చెలరేగిన మానసిక సంఘర్షణ ఫలితంగా ఆ సంసారంలో యే గృహచ్ఛిద్రాలు ఎన్ని అవాంతరాలకు దారితీసిందో యీ చిత్రం చెప్తుంది. అన్నదమ్ములు అకారణంగా విడిపోతుంటే అయ్యో, ఏమిటీ అన్యాయం, ఎందుకీ విపరీతం అని వాపోయిన యిద్దరి తోడికోడళ్ళ విచిత్ర మనస్తత్వం యీ చిత్రకథకు బలమయిన ఆకర్షణగావుండి ప్రేక్షకుల సానుభూతిని పొందే విధంగా బాబూరావు ఆ పాత్రలను సృష్టించాడు.

ముఖ్యపాత్రలను జగ్గయ్య, జమున, విజయనిర్మల, ప్రభాకరరెడ్డి, రాజబాబు, అల్లు రామలింగయ్య, కళ్యాణి, [illegible] పోషించారు, క్షణికోద్రేకంతో శ్రీరామచంద్రుడిలాంటి అన్నయ్యను దూరం చేసుకున్న తమ్ముడిగా శోభన్ నటన హైలైటుగా వుందని రషస్ చూసినవాళ్ళు అభిప్రాయ పడ్డారు. మరి మీరు?

రాజబాబు
అమ్మగా రమాప్రభ

అనేక చిత్రాల్లో హాస్యజంటగా కనిపించే రమాప్రభ, రాజబాబు అన్నపూర్ణా కంబైన్స్ 'తల్లీకూతుళ్ళు' చిత్రంలో తల్లీ తనయులుగా నటించారు. రమాప్రభను 'నువ్వు రాజబాబుకు అమ్మగా నటించాలి' అని నిర్మాత క్రాంతికుమార్ అడిగినప్పుడు ఆమె 'దానికేం నాకు కావలసింది మంచిపాత్రేగాని ఫలానా అని వేసేప్పుడు కోరను. రాజబాబుకు అమ్మగా నటిస్తాను' అని ఆ పాత్రను అంగీకరించింది; ఇలాంటి మనస్తత్వం తారలందరికీ వుండడం పరిశ్రమకు చాలా మంచిది.

సినిమా

సావిత్రి నటన

'తల్లీ—కూతుళ్ళు' చిత్రంలో సావిత్రి అపూర్వంగా నటించింది. చాలాకాలం తర్వాత ఆమెకు మంచిపాత్ర లభించింది. సావిత్రి ఆపాత్రను అద్భుతంగా పోషించింది. మనస్సుకు, మమతకు మధ్య నలిగిపోయిన మగువగా సావిత్రి ప్రదర్శించిన హావభావాలు మరపురాని విధంగా వున్నాయి. అలాగే శోభన్, జగ్గయ్య నిర్వహించిన పాత్రలు.

'తల్లీ—కూతుళ్ళు' చిత్రంలో సంగీతం చాలా బాగుంది. అన్నిపాటలు కర్ణపేయంగా వుండేట్టు చక్రవర్తి వెరైటీ బాణీలు సమకూర్చారు. పాటలకు తగ్గ సన్నివేశాలు చిత్రంలో కనిపిస్తాయి. చిత్రం ఆద్యంతం హుషారుగా, చక్కగా, జనరంజకంగా వుండే విధంగా దర్శకుడు గుత్తా రామినీడు ప్రతిభ కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.

నిర్మాత క్రాంతికుమార్ మంచి అభిరుచి, చక్కటి భావాలు వున్న యువకుడని యీ చిత్రం నిరూపిస్తుంది. బిగువయిన కథకు, బరువయిన సన్నివేశాలకు బోలెడుంత కలర్ ప్రాణం పోసిందని చెప్పాలి. ప్రతిప్రేక్షకుడు 'చిత్రం చాలా బాగుంది' అంటూ వస్తాడు (సినిమా చూసిన తర్వాత)

మొనగాడొస్తున్నాడు జాగ్రత్త!


రవిచిత్ర కలర్‌లో నిర్మించే 'మొనగాడొస్తున్నాడు, జాగ్రత్త' చిత్రం ఇంగ్లీషు చిత్రాలను తలదన్నే రీతిలో తయారవుతూ వుంది. ... క్రయిమ్ చిత్రాల ... భిన్నంగా వుంటదట యీ కథ. మూడు విజయవంతమైన చిత్రాలను నిర్మించిన వై. వి. రావు తన వాల్యూమ్ ... స్పెషల్ ... పెక్టర్‌గా ... పొందిస్తున్నారు. ఇటీవల ... ప్రసాద్ ను డియోలో వేసిన ఒక సెట్టును చూసి కళ్ళు జిగేలుమన్నాయి. సెట్ ఖర్చు 50 వేలు అయిందట.

... వారం రవిచిత్ర యూనిట్ హొగినక్కల్‌కు వెళ్ళి, అక్కడ రెండుపాటలను, భయంకరమైన ... దృశ్యాలను చిత్రీకరించారు. ... చిత్రంలో జ్యోతిలక్ష్మి ... విరవిహారం చేసింది ... మొనగాడు ... అద్భుతం ... ఎంతేనటు?

మొనగాళ్ళకు మొనగాడు అని నిరూపించిన హీరో కృష్ణయే.

రెండవ విజయం

'జగ సాధిస్తా' ఫేమ్ కె. వి. ఎస్. కుటుంబరావుకు 'మొనగాడొస్తున్నాడు, జాగ్రత్త' మరొక విజయాన్ని చేకూర్చుతుందనడంలో సందేహంలేదు. భారీ ఎత్తున నిర్మింపబడే యీ క్రయిమ్ థిల్లర్ ప్రజలో థ్రిల్ ఏర్పరచడం ఖాయం. ఈ చిత్రానికి సత్యం సంగీతాన్ని, ... కళను ...,



'మాపూరి మొనగాళ్ళు' చిత్రంలో విజయలలిత, కృష్ణ.

సీటూరి రతన్ నిర్వహిస్తున్నారు. ముఖ్య పాత్రలను కృష్ణ, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, త్యాగరాజు, నాగభూషణం, వల్లం నరసింహారావు, జ్యోతిలక్ష్మి, రాజసులోచన పోషిస్తున్నారు. ఈ చిత్రానికి 'పూర్ణా' వంపిణీదారులు

హీరో భమిడిపాటి

'ఆడజన్మ' నిర్మాత జి. వి. ఎస్. రాజు తన రెండవ కానుకగా 'అమ్మమాట' అనెడి వుత్తమ సాంఘికాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి భమిడిపాటి నాయకుడు. నాయకుడివేషం వెయ్యలేదు భమిడిపాటి; కాని చిత్రంలో ఆయన కలం నాయకత్వం వహించింది. మరపురాని మరపురాని మాటలను సమకూర్చిన భమిడిపాటిని 'అమ్మమాట' నాయకుడంటే తప్పు.

మంచి చిత్రంకోసం ఖర్చుకు వెనకాడని నిర్మాత జి. వి. ఎస్. రాజుకు 'అమ్మమాట' కాసులు, యశస్సును తెచ్చిపెడుతుంది. 'మరపురానికథ' తర్వాత వి. రామచంద్రరావుకు పేరు తెచ్చిపెట్టే చిత్రం కూడా యిదే. 'కథానాయకుడిగా శోభన్‌బాబు నటించారు అనడం కన్నా ఆ పాత్ర తానే అయ్యారు' అనడం సముచితం.

ఎవరికివారే

'అమ్మమాట'లో కనిపించే నాలుగు ముఖ్యపాత్రలను శోభన్, సావిత్రి, వాణిశ్రీ, నాగభూషణం పోషించారు, ఆ పాత్రల్లో ఎవరికివారే సమర్థులు అనిపించుకుంటారు. నలుగురిలో ఎవరు గొప్పగా చేశారని నిర్ణయించడం కష్టం. సహాయపాత్రలను సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, అల్లు రామలింగయ్య, లీలారాణి, సూర్యకాంతం, సుజాత పోషించారు.

రమేష్ నాయుడు

'అమ్మమాట'కు రమేష్ నాయుడు మరొక నాయకుడు. ఒకచిత్ర విజయానికి సంగీతం 25 శాతం సహాయపడుతుంది అని మనకు బాగా తెలుసు. రమేష్‌నాయుడు ఆ పనిని పూర్తి చేశారు. ... సమష్టితంగా తయారయిన 'అమ్మమాట'ను ... పించే బాధ్యతను అనిల్ ప్రభాస్ ఫింటర్ ప్రసెస్ తీసుకున్నారు.

—శ్రీనివాస్

5—11—71

అవీ...ఇవీః

చిత్తూరుజిల్లా రచయితల తృతీయ మహాసభలు

సమకాలీన సాహిత్యాన్ని సింహావలోకనం చేస్తూ సాహిత్యాభిరుచిని పెంపొందిస్తూ చిత్తూరుజిల్లా రచయితల తృతీయ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. సెప్టెంబరు 24, 25, 26 తేదీలలో జరిగిన ఈ సభల్లో ఎక్కువమంది రచయితలు సాహిత్యాభిలాషులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి శ్రీ ఆర్. టి. రామకృష్ణ రాజు అధ్యక్షత వహించారు. రచయిత్రి నటీమణి అయిన శ్రీమతి భానుమతీ రామకృష్ణ సభల ఆవశ్యకతని వివరించారు.

శ్రీమతి భానుమతి రామకృష్ణ గారికి సన్మానం చెయ్యడం ఆరోజు కార్యక్రమాల్లో ఒక విశేషం.

పేరుకు చిత్తూరుజిల్లా రచయితల సమావేశమైనప్పటికీ అనేకమంది రాష్ట్రేతరాంధ్రులు జిల్లాయేతరులు కూడా సభల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ పాటూరి రామలింగారెడ్డి అధ్యక్షతన గ్రంధావిష్కరణోత్సవం జరిగింది. శ్రీ కె.సి. రాజగోపాల నాయుడు రచించిన పాటలలో 'చందన్న' శ్రీ వేణు కథ సంపుటి 'నవ్విన ధాన్యరాశి' శ్రీ కె. లింగన్నగారి రాయకన్యా 'సిల్కు' ఆవిష్కరింపబడ్డాయి. డా. తిమ్మావఝుల కోదండరామయ్యగారు సమీక్షోపన్యాసం చేశారు.

సాహిత్య సదస్సుకు శ్రీ కొడవటిగంటి కుటుంబరావు అధ్యక్షత వహించారు. శ్రీ తిరుమల రామచంద్ర ప్రసంగించారు.

శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ భారతీయ సంస్కృతి గురించి సంక్షిప్తోపన్యాసం ఇచ్చారు. కుమారి లలిత, శ్రీ బాదూరు రామాంజులురెడ్డి ప్రసంగించారు. ధార సోదరులు నాట్యావధానం చేశారు. శ్రీ వి. వి. యల్. నరసింహారావు ప్రయోక్తగా వ్యవహరించారు.

శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం గారి అధ్యక్షతన కథకులసమ్మేళనంజరిగింది. శ్రీయుతులుమునిముంగర శంకరరాజు, మధురాంతకంరాజారాం, నూతలపాటి గంగాధరం, కాశీనాథ విశ్వం, కె. జయరాం, పులికంటి కృష్ణారెడ్డి, కలువకొలను సదానందకథలు చదివారు.

వైయాకరణ కేసరి శ్రీవేదంబోలు సుబ్రహ్మణ్య శర్మ అధ్యక్షతన శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి మధురంగా ఉపన్యసించారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడుగారి అధ్యక్షతలో శ్రీయుతులు ఊటుకూరి అంజనేయశర్మ, డా. తిమ్మావఝుల కోదండరామయ్య, కనమలూరి శివరామయ్య, ముంగర శంకర రాజుగార్లకు సన్మానాలు జరిగాయి. స్థానిక పద్మశ్రీ అండ్‌కోవారు ప్రతినిధులకు విందు ఇవ్వడంతో సభలు సమాప్తమైనాయి. (ఓ. వి.)

ఎక్స్‌ప్రెషన్ రానిది ఎవరికి? హీరోయిన్లకా...విలన్లకా? నటీనటులకన్న నిర్మాతలే బాగా నటించగలరు!

హేమమాలిని చెయ్యి నొప్పిగా వుందని— ఆ చేతి దండను మరో చేత్తో పట్టుకుని బాధపడుతున్నది. ఇంతలో అక్కడికి ఒక పత్రికా విలేఖరి వెళ్లి — ఆ చేతికి అంత నొప్పి కలగటానికి కారణం ఏమిటి? అని అడిగాడు. 'విలన్ ప్రేమ్ చోప్రాతో ఒక పెద్ద డ్రమెటిక్ సీను చెయ్యటంవల్ల' నని ఆమె వివరించింది.

'మన విలన్లు' హేమమాలిని చెప్పింది, 'మొహంలో విలనీని సరిగా వ్యక్తపరచలేరు. కనుక, అబలలమైన మమ్మల్ని గట్టిగా బిగించి పట్టుకోవడం, లాగటం వంటి చర్యల ద్వారా యిలాంటి బాధ ఏర్పడతాయి' అని.

ఇది ఒక సమ్మోదిరాలో సెట్ బయట! ఆమె చెప్పిందంతా విని, షూటింగ్ లోపలున్న ప్రేమ్ చోప్రా దగ్గరికి వెళ్లి ఆ విలేఖరి 'హేమమాలినిని, ఆమె చేతి దండనొప్పిపుట్టేంత గట్టిగా ఎందుకుపట్టుకున్నారు?' అని అడిగాడు.

'మన హీరోయిన్లు' ప్రేమ్ చోప్రా అన్నాడు: 'సరియైన ఎక్స్‌ప్రెషన్ని ప్రదర్శించలేరు. కనుక, నేను వాళ్ల మొహంలో కావలసిన భావం పలికేంతవరకూ వాళ్లను గట్టిగా పట్టుకుని షేక్ చేస్తూంటాను.'

— ఇంతకూ ఎక్స్‌ప్రెషన్ లేనిది ఎవరికి?... హీరోయిన్లకా, విలన్లకా?...

• • •

నటీనటులకన్న దర్శకులు, నిర్మాతలే బాగా నటించగలరనేందుకు, యిటీవల అశావరేక్ వెల్లడించిన ఉదంతం ఒకటి చాల అద్భుతంగా వుంటుంది.

'నా జీవితంలో ఎంతోమంది దర్శకుల్ని, నిర్మాతల్ని చూశాను గాని, దర్శక నిర్మాత నజీర్ హుసేన్ అంత బాగా నటించగలిగిన వార్ని నేను యింతకు ముందు చూడలేదు' అన్నది ఆశాపరేక్.

కారవాన్ చిత్రం అవుట్‌డోర్ షూటింగ్ పంచగనిలో జరుగుతోంది. పిడర్యాలు చివరి రోజుకి ముందురోజు నజీర్ నా దగ్గరికి వచ్చి, 'ఆ పర్సనటికి యీ చిత్రం పర్తి పూర్తి చెయ్యలేమనీ, నా కాల్షీట్ మరో రెండురోజులు కావాలనీ' అడిగారు. 'నేను ఎలాగోలా మేనేజ్ చేస్తాను. మరి, జితేంద్ర (హీరో), మిగిలిన వాళ్ల మాట ఏమిటి? వాళ్లు అంగీకరిస్తారా?' అని అడిగాను. 'వాళ్లు తప్పకుండా ఒప్పుకుంటారు!' అన్నారు నజీర్ ఎంతో నమ్మకంగా. వాళ్లు ఉండరని నాకు ఖచ్చితంగా తెలుసు. ఈ విషయం ఆయనతో చెప్పాను కూడా. జితేంద్ర ఆ మర్నాడు సాయంకాలం బొంబాయికి వెళ్లిపోతాడు.

ఆ మర్నాడు షూటింగ్ మామూలుగా జరిగిపోయింది. నజీర్ అంతకు ముందురోజు మా మధ్య జరిగిన సంభాషణల తాలూకు ప్రస్తావనం ఏమీ చెప్పలేదు. జితేంద్ర మరో రెండు రోజులు ఆగటానికి నిరాకరించి వుంటాడని అనుకున్నాను.

కనుక, ఇక షూటింగ్ వుండదని— రేపటి ఉదయమే బొంబాయికి వెళ్లిపోవటానికి ఆ సాయంత్రం నా సామానంతా సర్దుకుంటున్నాను; రూమ్‌లో. అప్పట్నుంచి నజీర్ గదిలోంచి పెద్ద ధ్వని ఏదో వినిపించింది. అంతా అక్కడికి పరుగెత్తుకు వెళ్లాం. ఆ గదిలోకి వెళ్లేసరికి నజీర్ ఉన్న స్థితిని చూసి మేము భయపడ్డాం. అంతకు ముందే ఆయన ఒక సీసాను బద్దలు కొట్టేసి, చేతిలో డ్రింక్‌సీసాతో ఉన్నారు.

'మీ రెందుకిలా అప్‌సెట్ అయ్యారు?' అని జితేంద్ర అడిగినప్పుడు నజీర్ మా ముందుకి ఒక టెలిగ్రామ్ తోశారు. అది బొంబాయి నుంచి వచ్చింది. లాబొరేటరీలో ప్రోసెస్ చేస్తున్నప్పుడు కరెంట్ పోయిన కారణంగా, ఈ అవుట్‌డోర్‌లో తీసి పంపించిన మొత్తం రెండువేల అడుగుల ఫిల్మూ పాడయి పోయిందని— ఆ టెలిగ్రామ్‌లో వుంది. 'ఆ రోల్స్‌లో ఏ షాట్సు ఉంది?' అని అడిగాను. నజీర్ చాలా దీనంగా చూస్తూ, 'ఇంపార్టెంట్ షాట్స్ అన్నీ అందులోనే వున్నాయి. లాంగ్ షాట్స్, మిడ్ షాట్స్... అన్నీ!' అన్నారు.

నేను సానుభూతి తెలిపేలోగానే ఆయన డ్రింక్‌గ్లాస్ తీసుకుని బయటకు వెళ్లిపోయారు. బయటికు వచ్చి చూసేసరికి కారు తీసుకుని వేగంగా వెళ్లిపోయారు. జితేంద్ర వెంటనే తన కారులోకి దూకి, ఆయన్ని అనుసరించాడు. నజీర్ ఆ అప్‌సెట్‌మూడ్‌లో ఎక్కడికి వెళ్లిపోతారో తెలీదు.

(64వ పేజీ చూడండి)

పుస్తకాలు

1. మంటలూ — మానవుడూ

డాక్టర్ సి. నారాయణరెడ్డి. 70 పేజీలు, వెల: రు. 2—50, ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్.

2. మృగయా వినోదం

(వేటపై వ్యాసాలు) రచయిత: డాక్టర్ సి. సీతారామారావు, 140 పేజీలు, వెల: రూ. 2—00, ప్రతులకు: రచయిత 'రత్నాలయ' బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరుజిల్లా.

*   *   *

1970లో డా. సి. నారాయణరెడ్డి వ్రాసిన కవితలనుండి ముప్పై [illegible] కవితల నేరికూర్చిన సంపుటి యిది. ఈ సంవత్సరంలో దేశంలోని రాజకీయ పరిస్థితులకూ, సమకాలీన సమాజపు తీరు తెన్నులకూ దర్పణం యీ సంపుటి. [illegible] కవితలలో తొంగిచూసిన [illegible] ప్రత్యేకించి [illegible] మానవుడా — యీ రెండూ యిందులో వున్నాయి.

'నేనూ—నా తమ్ముడూ'లో 'లోకంగుట్టు వాడికి తెలిసినట్టు నాకు తెలియదు నమ్మండి బాబు' అన్నారు కవి. అలాంటప్పుడు తమ్ముడిలో [illegible] అవసరం యెంతైనా వున్నది కదా. 'రాజకీయ అవసరం యిద్దరికీ లేదు, లక్ష్యాలు నెరవేర్చే మార్గం చాటు తున్నాను' అన్నారు చివరకు. ప్రపంచపు గుట్టు తెలిసిన వ్యక్తి నటించే రకానికి, అది తెలియని వ్యక్తి అనుసరించే రకానికంటే వేర్పాటేమిటో చెప్ప సమయం రకపోదు. కవి యీ విషయంలో కనబర్చిన అభిప్రాయం నెరవేర్చకుండ సామ్యవాదం సంకేతాల సందిగ్ధంలో పడ్డటు తోచిన యిక్కడ మరో విషయం ఆలోచించాలి. ప్రజా సంక్షేమ రాజకీయ వ్యవస్థలో తీరిక కార్యాన్ని, అందులోని లాభాలకు అందుబాటులో వుంటూ, అందినంతవరకూ అందుకుంటూ, దానిపైనే గురి కల్గిన యింటిలో మందికన్నా 'గిరులు పిలిచాయని' వెళ్ళిన తమ్ముడు వున్నతుడే. సామ్యవాదాన్ని చూపించవలసిన అవసరం యెంతైనా వుంది. ఈ విషయంలో కవి నిర్దుష్టమైన వైఖరి కనపర్చలేదని చెప్పవచ్చు. 'చీకటి చదువుల' గురించి ప్రస్తావించారు. ఈ విషయంలో తమ అభిప్రాయాలలో రాజీపడవలసినది లేదని, కచ్చితమైన అభిప్రాయాలున్నాయని 'చీకటి చదువు'లో తెలియజేశారనుకోవచ్చు. కానీ 'చీకటి చదువు'ను ప్రస్తుత విద్యార్థిలోకానికి మాత్రమే అన్వయించుకుంటే (పీటికలో డా. కొత్తపల్లి వీరభద్రరావుగారు యిలాగే అన్వయించారు) 'తమ్ముడి' విషయంలో కవి వుద్దేశ్యాలు గ్రహించటం కష్టమే.

నిస్పృత్వం ఆవరించి, నిర్లిప్తత [illegible] [illegible] జారుకునే మానవులను [illegible] తెలుసు [illegible] 'నరమాంసభక్షకులారా!' [illegible] [illegible] మానవునికి [illegible] [illegible] అనుబంధం వుంటూనే వుంది. మాన[illegible] [illegible] గద్దావస్థలోకి తెచ్చేప[illegible] [illegible] [illegible] కాలుమునుపే [illegible] తెలిపించాల్సిన అవస[illegible] [illegible] మారాన్ని కూడ గుర్తించని మాన[illegible]పుల పట్ల, వర్తమాన భవిష్యత్కాలజ్ఞానం వున్న కవి కర్తవ్యం యిదే.

సమకాలీన సమాజానికి సజీవ రూపకల్పన 'మంటలూ — మానవుడూ.'

*   *   *

భారతీయ భాషల్లో 'వేట' గురించి సమగ్రమైన రచన యింతవరకూ రాలేదు. డాక్టర్ సీతారామారావుగారు స్వానుభవంలోని ఘట్టాలను వుదహరిస్తూ వ్రాసిన యీ పుస్తకం తెలుగులో మొదటి ప్రయత్నం అని వ్రాశారు. ఫోటోలతోసహా ప్రచురించబడిన యీ పుస్తకంలో 'వేట' గురించి కథలుగాక, అందులో నిలొన్న రచయిత ప్రత్యక్షానుభవాలను చిత్రీకరించారు, అందుకే పుస్తకం చదవటానికి వుల్లాసంగానూ వుత్తేజకరంగానూ వుంది. వేటలో వెళ్ళేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వేటాడ దల్చుకున్న జంతువుల లక్షణాలు 'థియరిటికల్'గా కాకుండ తమ అనుభవాల విపులీకరణతోనే ముడివేసూ వచ్చిన సీతారామారావుగారి శైలి పుస్తకంపట్ల ఆసక్తిని యినుమడింప చేస్తుంది. ఈ పుస్తకాన్ని వ్రాసిన రచయిత అభినందనీయులు.

పరిచయ వాక్యాల్లో పురాణం సుబ్రహ్మణ్య శర్మగారిచ్చిన 'తుపాకీబదులు కెమెరా' అన్న సలహా 'వేట'లో వుత్సుకత వున్న వారందరూ సహృదయంతో స్వీకరించాల్సిన విషయం, జాగ్రత్తగా పరిశీలించాల్సిన విషయం కూడాను.

-చక్రధారి

తల్లి మనసు

రచయిత్రి: పి. రామలక్ష్మి. ప్రకాశకులు: యం. శేషాచలం అండ్ కంపెనీ.వెల: రూ: 2—00

చిన్నవిగా వుండడం వల్ల కొన్ని నవలలు పెద్దవవడం వల్ల కొన్ని నవలలు వాటివాటి గొప్పదనాన్ని సరిగా చదువరికి చెప్పలేకపోతుంటాయి. ఈ తరహాలో మొదటి తరహాకు చెందినది 'తల్లి మనసు' నవల. తులశమ్మగారికి యిద్దురు కొడుకులు— పెద్దవాడు దేశనాయకుడు— ముగ్గురు కూతుళ్ళు— వారందరికీ పెళ్ళిళ్ళు—వాళ్ళ పిల్లలకూ పెళ్ళిళ్ళు... నిజానికి యీ నవలలో దాదాపు నలుగురికాల వారుండాలి. అన్ని పాత్రలు వున్నాయి. 158 పేజీలున్న యీ చిన్న నవలలో అన్నిపాత్రలను వాటి మనస్తత్వాలను అర్థం చేసుకోడానికి చదువరి కాస్త అవస్థపడక తప్పదు. తులశమ్మ పాత్ర అన్ని పాత్రల చుట్టూ తిరుగుతుంది. మనుమలతో, మనుమరాళ్లతో, అహంకారాలతో బాధపడుతుంది. తల్లిగా రోదిస్తుంది. [illegible] [illegible]రుస్తూంటుంది. రఘుపాత్ర అభిప్రాయమేమిటో చదువరికి అంతు పట్టదు. అసలు అతను పెళ్ళంటే యెందుకు భయపడతాడు. వివరిస్తేనా [illegible] ప్రేమించాడేమో లేదా...కోరుకున్నదో. చివరికి అతని పాత్ర అలా వుండిపోతుంది.

ఏది ఏమైనా నవలలోని చక్కని శైలి, సునిశితత్వమూ, వాక్యాలపొందుపూ, చదువరిని ఆకట్టుకుంటాయి. కావలసిన చోట యీ నవల చదువరిని చక్కిలిగింతలు పెడుతుంది. కన్నీరూ రాబడుతుంది.

తల్లిచావు వార్త విన్నప్పుడు విడివిడిగా [illegible] ఒక్కొక్క చింతానమూ నివరేం చేస్తున్నారో, యిలా బాధపడ్డారో అంతగా వివరించకుండా వుంటే తల్లిచావు ఘట్టానికి మరింత బలం వచ్చుండేది.

ఇంత చక్కని నవల రాసిన రచయిత్రి ప్రచురించిన ప్రకాశకులూ చదువరులమెప్పు పొంది తీరుతారు.

—ఫాలాక్షుడు

తెలుగు సినిమా డైరీ *1971*

ప్రచురణకర్త, సంపాదకుడు శ్రీ నాశిరాజా ప్రకాశం. 100 పేజీలు, వెల: 150 పైసలు. ప్రతుల పంపిణీదారులు: కవితా బుక్‌డిస్ట్రిబ్యూటర్స్, 16, గోవిందుస్ట్రీట్ మదరాసు—17.

కొత్త పంథాలో వెలువరించిన ఈ తెలుగు సినిమా డైరీలో తారల చిరునామాలు, వారి ఫోటోలే కాకుండ వారి అభిప్రాయాలని వెల్లడి చేసే ప్రశ్నలూ సమాధానాలూ కూడా ఉన్నాయి. చలనచిత్ర పరిశ్రమ (భారతదేశం లోని మైత్రీ) రాళ్ళు అనదగ్గ అంశాలు యిందులో పొందుపరిచారు. దేశంలోని చిత్రపరిశ్రమకి సంబంధించిన పెట్టుబళ్ళూ, వార్షికాదాయం, ఎగుమతులు, దిగుమతులు, ఉద్యోగులు, ఉద్యోగాలూ, థియేటర్లు, ఆసక్తి కల్గించే అవీ—ఇవీ, దేశదేశాలలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవ విశేషాలు, బొంబాయితారల చిరునామాలు ఉన్నాయి. అందంగా ముద్రించిన ఈ డైరీలో తెలుగు చిత్ర పరిశ్రమకి చెందిన సాంకేతిక నిపుణుల చిరునామాలు లేకపోవటం కొత్తదనం అయినా కొంత ఆశ్చర్యాన్ని కల్గిస్తుందనవచ్చు.

(ఒ. నా.)

పిచ్చాపాటీ

(63వ పేజీ తరువాయి)

రెండు గంటలు నిరీక్షించిన అనంతరం నజీర్—జితేంద్రలతో తిరిగి రావటంచూశాము, నేను తిన్నగా జితేంద్ర గదిలోకి వెళ్ళాను. అతను నా దగ్గరికి వచ్చి, 'చూడు, ఆయన బాగానే ఉన్నారు. ఏదో కొంత అప్‌సెట్ జరిగింది. 'మేమంత మరో రెండు రోజులుండి ఈ వర్కు పూర్తిచేసి వెళతాం' అని నేనాయనకు మనందరి తరఫునా చెప్పాను. పాడయిన యీ షాట్స్‌కోసం మనం మళ్ళా యిక్కడికి రావాలి! కనుక, నిన్ను మరో రెండు రోజులు యిక్కడ ఆగమని అడుగుతున్నాను' అన్నాడు.

అప్పటికిగాని నాకు అర్థం కాలేదు కథ! నజీర్ ఎంత నాటకమాడేరో? తన షూటింగ్ పూర్తి చేసుకోవటం కోసం ఎంత చక్కగా నటించారు! అని ఆ సంఘటనంతా వివరించింది ఆశాపరేఖ్!

—మోహన్‌కుమార్

Printed and Published by [illegible] aneeswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3



"చిన్ననాటి స్నేహితులు"లో దేవిక, ఎన్. టి. రామారావు.

తప్పక చూడండి!

హాస్య, శృంగార వీరోచిత
జానపద చిత్రం!

పద్మనాభం సమర్పించు
రేఖా & మురళీ ప్రొడక్షన్స్

జాతకరత్న

మిడతంభొట్లు

నిర్మాత: బి. పురుషోత్తం సంగీతం: కోదండపాణి
రచన: అప్పలాచార్య కెమెరా. జె. సత్యనారాయణ, ఆర్టు. అనంతరామ్



దర్శకత్వం:

పద్మనాభం

ఆంధ్ర. సీడెడ్: లక్ష్మీ ఫిలింస్, నైజాం: శ్రీ పద్మా పిక్చర్స్